31 బుధ నవమి ఉ॥షాఢ వివాహ, ఉపనయన, గృహారంభ, గృహప్రవేశ, ప్రతిష్ఠ వ్యాపారంభశ్య మేషో వసు: ఉ.7-54, వివాహ, ఉపనయన, గృహారంభ, గృహప్రవేశ, ప్రతిష్ఠ వ్యాపారంభశ్య వృషభో ర ఉ.9-22 (8.చం), వివాహ, గృహప్రవేశశ్య తులా ర రా.8-46, నవమి ఉ॥షాఢ వివాహ, గృహప్రవేశశ్య వృశ్చికో ర రా.9-43

ఏప్రియల్

1 గురు శ్రవణం వివాహ, గృహప్రవేశశ్య తులా వసు: రా.8-42 వివాహ, గృహప్రవేశం వృశ్చికో ర రా.9-39, ఏకాదశి శ్రవణం వివాహ, గృహారంభ, గృహప్రవేశం కుంభో ర రా.తె.4-35

2 శుక్ర ఏకాదశి శ్రవణం వివాహ, ఉపనయన, గృహారంభ, గృహప్రవేశ, ప్రతిష్ఠ వ్యాపారంభశ్య మేషో రాజ ఉ.7-16 ఏకాదశి ధనిష్ఠ వివాహ, గృహప్రవేశశ్య వృశ్చికో ర రా.9-35 ఏకాదశి తత్కాల ద్వాదశి కుంభో వసు: రా.తె.4-32

హరి:ఓం తత్సత్ శ్రీదత్త, పరబ్రహ్మార్పణమస్తు

హనుమత్, సీతారామచంద్రార్పణమస్తు

కాశీ విశ్వనాధార్పణమస్తు, శ్రీ శారదా శరన్నవరాత్ర దేవీ అర్పణమస్తు

స్వస్తి శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

మతాంతరం

లగ్నమును, లగ్న సమయమునుకు వున్న తిథికి, వెనుక తిథిని కూడి తొమ్మిదిచే భాగించిన ఎడల వచ్చు శేషములకు పై ఫలితములే వచ్చును. అయితే మామూలుగా పంచకరహితం చేయగా మృత్యు పంచకము, అగ్ని పంచకము వచ్చిన యెడల వాటికి మతాంతరము చేయరాదు. కాని ఈ పంచకము దేశాచార వ్యవస్థను అనుసరించి ఉన్నది. ఇది కేవలం దక్షిణ దేశస్థులు వాడతారు.రాజసేవకు, వ్యవహారమునకు రాజ పంచకమును, వాస్తు విషయంలో రాజు, అగ్ని పంచకములు, ప్రయాణమునకు చోరపంచకమును, ఉపనయన వివాహాదుల విషయంలో రోగ, మృత్యు పంచకములు సర్వదా నిషేధము. వీటి విషయంలో మతాంతరం కూడదు. రాత్రిపూట చోర, రోగపంచకములను, పగలు రాజు, అగ్ని పంచకములను అర్ధరాత్రి యందు మృత్యు పంచకమును, మంగళవారము అగ్ని పంచకము, గురు, సోమ వారముల యందు రాజపంచకమును, బుధ, శుక్ర వార ములయందు చోరపంచకమును గ్రహించి మతాంతరం చేయ కూడదు.

లగ్న ధ్రువాంకాలు

మేషాది మీన పర్యంతము క్రమముగా 4,5,6, 5,4,3,2,1, 1,2,3 సంఖ్యలు ధ్రువకములగును. ప్రయాణము, వ్యవసాయము వంటి కృషి కర్మలయందు, వాణిజ్యము నందు, తటాకాదుల త్రవ్వకమునకు, శివలింగ ప్రతిష్ఠకు ధ్రువకరహితమును చూడవలెను.

పంచక రహితము

కావలసిన సమయానికి ఆదివారాది వారసంఖ్య, పాడ్యమాది తిథి సంఖ్య, అశ్వన్యాది నక్షత్ర సంఖ్య,మేషాది లగ్న సంఖ్యలను లనుకూడి 9చేభాగించగా వచ్చు శేషమును బట్టి ఫలితమును గ్రహించవలెను. 1మృత్యుపంచకము. 2అగ్నిపంచకం 4రాజపంచకం, 6చోరపంచకం, 8రోగ(వసు)పంచకములుగా గుర్తించవలెను. అట్లే శేషము3,5,7,0 వచ్చినచో లగ్నముపంచకరహితమని గుర్తించవలయును.పగలు రాజ పంచకమును,రాత్రి చోర,రోగపంచకమును, అగ్ని,మృత్యు పంచకము ను ఎల్లప్పుడును విడువవలెను.

శుద్ధి విశేషములు

ప్రవేశే ద్వాదశేశుద్ధి యుద్వే చైకాదశే తథా। ప్రాశనే దశమే శుద్ధిర్నవమే చౌలకర్మణి॥ ఉపనయేష్ఠమే శుద్ధిర్వివాహే సప్తమేతథా। నవమేస్రైచ షట్శుద్ధి ప్రయాణేతు పంచమేతథా॥ విద్యారంభే చతుశ్శుద్ధి ఔషధేచ తృతీయకం। ద్విశు ద్ధిర్నామకరణే లగ్నశుద్ధిస్తు సంగమే॥ పంచమంతు ప్రయాణేచ, ద్వితీయం ధనసంగ్రహే॥

పశు, మత్స్య, వ్యవసాయ ముహూర్తములు

విత్తనములు చల్లుటకు : అశ్విని, హస్త, పుష్యమి, చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, రోహిణి, ఉత్తరాత్రయము, స్వాతి, మూల, శ్రవణ, ధనిష్ట, శతభిష నక్షత్రముల యందును మంగళ, బుధ, గురు, శుక్రవారములు మరియు ఏ విత్తనములు జల్లునో తత్సంబంధ గ్రహ వారాధిపతి వారములు శుభప్రదములు

శనగ, గోధుమ, కంది, విత్తనములు చల్లుటకు : మూల, ఉత్తరాత్రయము, శ్రవణం, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి, నక్షత్రములయందును. కర్కాటక, ధనుస్సు, తుల, వృషభం, సింహం, వృశ్చిక, కుంభ లగ్నముల యందును బుధ, గురు, శుక్రవారములు శుభప్రదములు.

అరటి, మామిడి, చెట్లు వేయుటకు : పుష్యమి, ఉత్తరాభాద్ర, మఘ, అశ్విని, రేవతి, అనూరాధ, ఉత్తర నక్షత్రములయందును మేషం, వృశ్చికం, వృషభం, కన్య లగ్నముల యందును 3, 5, 8, 10, 13, 15తిథుల యందును, బుధ, గురు, శుక్రవారములు శుభప్రదములు.

కొబ్బరి మొ॥లగు తోటలు వేయుటకు : పుష్యమి, అశ్విని, హస్త, మృగశిర, అనూరాధ, మూల నక్షత్రముల యందు ఖర్జూర, పోక, పుశిరిక, నారికేళాది వృక్షములు తోటలు వేయుటకు శుభము.

ఉల్లినారు పాతుటకు : రేవతి, అశ్విని, అనూరాధ, స్వాతి, శతభిష, పునర్వసు, జ్యేష్ఠ, శ్రవణం, పుష్యమి, మూల, హస్త, ఉత్తరఫల్గుణి, మృగశిర నక్షత్రములయందును ఆది, సోమ, గురువారముల యందును, 5, 10, 15 తిథులయందును, మకర, మీన, వృశ్చిక, ధను, కుంభ, సింహలగ్నముల యందును ఉల్లినారు పాతుటకు శుభప్రదము.

పొగాకు తోట వేయుటకు : మృగశిర, పుష్యమి, ఆర్ద్ర, అశ్విని, భరణి, స్వాతి నక్షత్రముల యందును, ఆది, మంగళ, గురు వారముల యందును పొగాకు తోట వేయుట శుభ ప్రదము.

సకల ఫల వృక్షములకు : రేవతి, ఉత్తరాత్రయము, రోహిణి, పుష్యమి, హస్త, పునర్వసు, మూల, స్వాతి, శతభిష, అశ్విని నక్షత్రముల యందును బుధ, గురు, సోమ వారముల యందును కన్య, కర్కాటక, మిథునం, వృషభం, మీనం, మకర రాశుల యందును, దుక్కి దున్నుటకు, విత్తనములు నాటుటకు, సమస్త ఫలవృక్షములను వేయుటకు శుభ ప్రదము.

కొత్త ధాన్యము తెచ్చుటకు : చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, అశ్విని, పుష్యమి, హస్త నక్షత్రముల యందును. సోమ, గురు, శుక్రవారముల యందును చంద్రతారా బలయుక్తమగు దినమున కొత్త ధాన్యము పొలము నుండి గృహమునకు తెచ్చుట శుభ ప్రదము.

చెరకు తోట వేయుటకు : రోహిణి, మృగశిర, ఉత్తరాత్రయము, చిత్త, అనూరాధ, శ్రవణం, ధనుస్సు, రేవతి, శతభిష, నక్షత్రములయందును, సోమ, బుధ, గురు, శుక్ర వారములయందును, శుక్లపక్షమునందు 5,7,10 తేదీలలో మంచిది.

కొత్త భూమిలో కృషికి ప్రవేశించుట : అనూరాధ, హస్తా, చిత్త, స్వాతి, రోహిణి, ధనిష్ఠ, మకర, అశ్విని, ఉత్తరాత్రయము, రేవతి, మూల నక్షత్రములయందును, ఆది, మంగళ, బుధ, శుక్రవారముల యందును కృషి భూమి యందు ప్రవేశించుట శుభ ప్రదము.

ఏరువాక : విశాఖ, హస్త, మృగశిర, మఘు, పునర్వసు, రోహిణి, అశ్విని, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాత్రయము, రేవతి, స్వాతి, అనూరాధ, పుష్యమి నక్షత్రముల యందును ఆది, మంగళ, గురువారముల యందును, వృషభం, మీనం, మిథునం, కన్య, ధనుస్సు, వృశ్చిక, లగ్నములయందును దుక్కి దున్నుటకు శుభప్రదము.

పొలములో చేపల చెరువు త్రవ్వుటకు : రోహిణి, పుష్యమి, మఖ, హస్త, ఉత్తరాత్రయము, అనూరాధ, పూర్వాషాఢ, ధనిష్ఠ, రేవతి, శతభిషం, మౌఢ్యమి పనికిరాదు.

పశువులను కొనుటకు : బుధ, గురు, శుక్ర, అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ధనిష్ఠ, పూర్వాభాద్ర, రేవతి మంచివి.

పడవను నీటిలో దింపుటకు : 2,5,7,10,11,13 తేదీలు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు, అశ్విని, మృగశిర, హస్త, స్వాతి, మూల, ఆశ్రేష, మఖ, పూర్వాత్రయం, రేవతి, విశాఖ మంచివి.

పశుశాల వేయుటకు : 2, 3, 5, 7, 10, 11 తేదీలు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు, అశ్విని, పుష్యమి, హస్త, మూల, పూర్వాభాద్ర మంచివి.

నీటిలో వలను వేయుటకు : 2, 5, 7, 10, 11, 15 సోమ, బుధ వారములు, అశ్విని, రోహిణి, స్వాతి, శ్రవణం, పుష్యమి, అనూరాధ, జ్యేష్ఠ, హస్త, పునర్వసు, ఉత్తర, శతభిష నక్షత్రములు శుభప్రదము.

రాశులు - 12 : 1. మేషము, 2. వృషభము, 3. మిథునము, 4.కర్కాటకము5. సింహము, 6. కన్య, 7. తుల, 8. వృశ్చికము, 9. ధనస్సు, 10. మకరము 11. కుంభము, 12. మీనము

నక్షత్రములు - 27 : ప్రతీ నక్షత్రమునకు 4 పాదములు, 27 × 4 = 108. ప్రతీ రాశికి పాదములు 9 × 12 = 108

1. అశ్వని, 2. భరణి, 3. కృత్తిక, 4. రోహిణి, 5. మృగశిర, 6. ఆర్ద్ర, 7. పునర్వసు, 8. పుష్యమి, 9. ఆశ్లేష, 10. మఖ, 11. పుబ్బ, 12. ఉత్తర, 13. హస్త, 14. చిత్త, 15. స్వాతి, 16. విశాఖ, 17. అనూరాధ, 18. జ్యేష్ఠ, 19.

మూల,20.పూర్వాషాఢ,21.ఉత్తరాషాఢ,22.శ్రవణము,23.ధనిష్ఠ,24.శతభిషము,25.పూర్వాభాద్ర,26.ఉత్తరాభాద్ర, 27. రేవతి. ప్రతీరోజు తిరిగి ఇవే నక్షత్రములు నడుచును. నక్షత్ర ప్రయాణము సుమారు 24 గంటలు (హెచ్చు తగ్గులుండగలవు)

యోగము - 27 : 1.విష్కంభము,2.ప్రీతి,3.ఆయుష్మాన్, 4.సౌభాగ్యము, 5.శోభనము,6.అతిగండము,7.సుకర్మము,8.ధృతి,9.శూలము,10. గండము, 11.వృద్ధి,12.ధ్రువము,13.వ్యాఘాతము,14.హర్షణము,15.వ్రజము,16.సిద్ధి,17. వ్యతిపాతము,18.వరియాన్,19.పరిఘము,20.శివము,21.సిద్ధము,22. సాధ్యము,23.శుభము,24.శుక్లము,25.బ్రహ్మము,26.ఐంద్రము,27 వైధృతి (యోగ ప్రమాణము సుమారు 24 గంటలు - హెచ్చుతగ్గులుండగలవు)

కరణములు -11 : 1.బవ,2.బాలువ,3.కౌలవ,4.తైతుల,5.గరజి,6.వణిజ, 7.భద్ర,8.శకుని,9.చతుష్పాత్,10.నాగవ,11.కింస్తుఘ్నం కరణము ప్రమాణము సుమారు 12 గంటలు ఇవి వరుసక్రమములో రావు. తిథిని బట్టి వచ్చును. రోజుకు రెండు కరణములు వచ్చును. 1.తిథి 2.వార 3. నక్షత్ర 4.యోగ 5.కరణముతో కూడినదే పంచాంగము.

తెలుగు సంవత్సరములు - 60

1. ప్రభవ	16. చిత్రభాను	31. హేవిళంబి	46. పరీధావి
2. విభవ	17. స్వభాను	32. విళంబి	47. ప్రమాదీచ
3. శుక్ల	18. తారణ	33. వికారి	48. ఆనంద
4. ప్రమోదూత	19. పార్థివ	34. శార్వరి	49. రాక్షస
5. ప్రజోత్పత్తి	20. వ్యయ	35. ప్లవ	50. నల
6. అంగీరస	21. సర్వజిత్తు	36. శుభకృతు	51. పింగళ
7. శ్రీముఖ	22. సర్వధారి	37. శోభకృతు	52. కాళయుక్తి
8. భావ	23. విరోధి	38. క్రోధి	53. సిద్ధార్థి
9. యువ	24. వికృతి	39. విశ్వావసు	54. రౌద్రి
10 ధాత	25. ఖర	40. పరాభవ	55. దుర్మతి
11. ఈశ్వర	26. నందన	41. ప్లవంగ	56. దుంధుభి
12. బహుధాన్య	27. విజయ	42. కీలక	57. రుధిరోద్గారి
13 ప్రమాది	28. జయ	43. సౌమ్య	58. రక్తాక్షి
14. విక్రమ	29. మన్మధ	44. సాధారణ	59. క్రోధన
15. వృష	30. దుర్ముఖి	45. విరోధికృత్	60. అక్షయ

ఆయనములు రెండు 1. ఉత్తరాయణము, 2. దక్షిణాయనము ఆయనముండును.

ఋతువులు-6 : రెండు మాసములకొక ఋతువు

1. వసంత ఋతువు - చైత్ర, వైశాఖ మాసములు
2. గ్రీష్మఋతువు - జ్యేష్ఠ, ఆషాఢ మాసములు
3. వర్షఋతువు - శ్రావణ, భాద్రపద మాసములు
4. శరదృతువు - ఆశ్వీయుజ, కార్తీకమాసములు
5. హేమంత ఋతువు - మార్గశిర, పుష్యములు
6. శిశిర ఋతువు - మాఘు, ఫాల్గుణ మాసములు

నెలలు 12 :1.చైత్రము,2.వైశాఖము,3.జ్యేష్ఠ,4.ఆషాఢము,5.శ్రావణము, 6.భాద్రపదము,7.ఆశ్వీయుజము,8.కార్తీకము,9.మార్గశిరము,10.పుష్యము, 11.మాఘము,12.ఫాల్గుణము

పక్షములు - 2 : 1.శుక్లపక్షము(శుద్ధము,బహుళము15రోజులు) 1.శుద్ధ పాడ్యమి నుండి పౌర్ణమి వరకు 2. బహుళ పాడ్యమి నుండి అమావాస్య వరకు

తిథులు :	**శుక్లపక్షము (శుద్ధ)**	**కృష్ణపక్షము (బహుళము)**
	1. పాడ్యమి	1. పాడ్యమి
	2. విదియ	2. విదియ
	3. తదియ	3. తదియ
	4. చవితి	4. చవితి
	5. పంచమి	5. పంచమి
	6. షష్ఠి	6. షష్ఠి
	7. సప్తమి	7. సప్తమి
	8. అష్టమి	8. అష్టమి
	9. నవమి	9. నవమి
	10. దశమి	10. దశమి
	11. ఏకాదశి	11. ఏకాదశి
	12. ద్వాదశి	12. ద్వాదశి
	13. త్రయోదశి	13. త్రయోదశి
	14. చతుర్ధశి	14. చతుర్ధశి
	15. పౌర్ణమి	15. అమావాస్య

వారములు - 7 : 1.ఆదివారము-రవి, 2.సోమవారము-చంద్రుడు 3.మంగళవారము -కుజుడు(అంగారకుడు),4.బుధవారము -బుధుడు 5.గురువారము -గురుడు(బృహస్పతి),6.శుక్రవారము -శుక్రుడు 7.శనివారము -శని,8.రాహు,9.కేతువులు ఛాయా గ్రహములు

శ్రీ పరాభవ నామ సం॥ర రాశి ఫలితములు



మేషరాశి ఫలితములు

అశ్వని1,2,3,4 పా, భరణి 1.2.3.4 పా, కృత్తిక1పా.
ఆదాయం-11 వ్యయము-5
రాజపూజ్యం-2 అవమానం-4

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు చతుర్థస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ పంచమస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ చతుర్థ స్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతము ద్వాదశ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి దశమస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి పంచమస్థానమందు సంచరించును.

ప్రైగ్రహస్థితి రీత్యా వీర్కి గురుబలము కలదు, ఆర్థిక ఇబ్బందులు తోలగును, అక్టోబరు తరువాత వివాహము కానివార్కి కళ్యాణము, పుత్రసంతతి కల్గును, ఖర్చులు అధికమగును భూగృహయోగము, వాహనయోగము కలదు, శనిస్థితి వలన ఏలినాటిశని నడుస్తోంది, ఏలినాటి శనిఅని కంగారు పడక్కర్లేదు, శనివలన కష్టములు కల్గిననూ ఫలితలము మాత్రము మంచిగా ఉండును, అంటే ఇల్లు కట్టుకోవటం, పొలము కొనటము వగైరావాటికోసం అప్పులు చేయవలసి వచ్చును, చివరి వరకూ డబ్బు అందుతుందోలేదో అనే కంగారు అధికమగును, కానీ సమయమునకు డబ్బు చేతికంది పనులు సఫలీకృతమగును, అనుకోని విపత్తులు ఆరోగ్యసమశ్యలు తలెత్తును, ఇంట్లో పెద్దవారి ఆరోగ్య విషయములో జాగ్రత్తలు వహించాలి, అనుకున్న పనులు ఆలశ్యమగుట వలన వత్తిడి పెరుగును, భాగస్వామి సలహాలు వలన కొన్ని సమశ్యలు గట్టెక్కును, మీకన్నా తక్కువస్థాయి వారి సహాయము కోరవలసి వచ్చును, బద్ధకము నిద్ర కల్గును, దశమస్థానమందు రాహువు వలన మోసముకు గురుఅగును, ఎవ్వరిమాటలను గుడ్డిగా నమ్మవద్దు, అతినమ్మకము పనికిరాదు, ఏదిమాట్లాడినా తప్పుగానే పరిగణిస్తారు అధిక పపెట్టుబడులు, భాగస్వామిగా చేయువ్యాపారాలు వద్దు, కోత్తపనులకు సమయము కాదు, చతుర్థస్థానమందు కేతువలన మనసు మనిషి ఒకచోట ఉండరు, ఆరోచనలు ఎక్కువగును, మంచికిపోతే చెడుఎదురగును, నిల్వవ్యాపారాలు చేయువారు అధికనిల్వలను ఉంచుట మంచిదికాదు, వ్యావసాయ దారులకు కలసివచ్చును, డాక్టర్లుయాక్టర్లకు శ్రమకుతగ్గ ఫలితము లభించును, లాయర్లకు సామాన్యముగా ఉండును, అన్నిరకముల వ్యాపారాలు మందముగా సాగును, మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రమల వార్కి అనుకున్న లాభాలు కల్గును, అనుకోని ఖర్చులు అధికమగును, వ్యవసాయ దారులు మనుషులకన్నా యంత్రాలమీద ఆధారపడుట ఎక్కువగును, సంగీతరంగము వార్కి మంచి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి, కొత్తశతృవులు పుట్టుకొస్తారు, మిమ్ములను అపార్థము చేసుకొనువారు ఎక్కువగును, కాలము మనది కలప్పుడు మౌనమువహించుట మంచిది, కాలమే సమాధానముచెప్పును, ఈసంవత్సరము ఈరాశివాళ్ళు ప్రతీరోజు నువ్వులనూనెతో దీపారాధన మరియూ శనివార నియమాలు, హనుమాన్ చాలీసా పఠనము మేలుచేయును, మనప్రమేయము లేకుండానే మిమ్ములను గోడవలలోనికి లాగేవారు ఎక్కువగును, ఈరాశి స్త్రీలకు మనోవాంఛ నెరవును, వారిపేరున భూ, గృహయోగము మెండుగా కలదు, అన్నివిధాలా కోపము, వాదప్రతి వాదనలు తగ్గించుకోవాలి, అనుకోని దూరప్రయాణాలు, తీర్థయాత్రలు కలసివచ్చును, **అశ్వినివారు వైధార్యము భరణివారు వజ్రము, కృత్తికవారు కెంపు**నూ ధరించుటమంచిది, **అదృష్టసంఖ్య-9**

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

మార్చి-ప్రియల్- ద్వాదశ రవివలన పట్టుదల ఎక్కువగును, ఏప్రియల్ 14 నుంచి కళ్ళ మంటలు, ఆవేశము ఎక్కువగును, అయినా రవికి మేషరాశి ఉచ్చెస్థానము కనుక మీమాటకు ఎదురు ఉండదు, కుజుడు వలన అనుకోని తగువులు మీదకొచ్చును, భూ సరిహద్దు వివాదాలు ఎక్కువగును, ఏప్రిల్10లోపు పెట్టుబడులకు అనుకూల సమయము అనిచెప్పవచ్చు, శుక్రస్థానం బాగుండటం వలన అన్యోన్య దాంపత్యము, అలంకార ప్రాప్తి కల్గును, శనివలన పనులు ఆలశ్యమైననూ శనివార నియమాలు పాటించుట వలన సమస్యలను అధికమించవచ్చు, తూర్పుదిశ ప్రయాణము వలన అనుకోని లాభములు కలసివచ్చును.

మే- మొదట 15రోజులు ఆరోగ్యము మందగించును, ఉష్ణము, శిరోభారము కల్గును 15వతేదీ తరువాత చక్కబడును, ఆవేశము తగించుకొనుట మంచిది, ఎవరికీ మాట ఇవ్వవద్దు తరువాత నిలబెట్టుకోవటం కష్టతరమగును, అధిక ధనవ్యయము కలదు, అనుకోని పనులు వలన ఖర్చులు మీఅంచనాలు దాటును, తృతీయ శుక్రుని వలన స్త్రీలతో విరోధాలు ఎక్కువగును, వారితో వాదించినా గెలవలేరు, ఆది, శుక్రవార నియమాలు చేయుట, ప్రతిరోజూ సూర్యనమస్కారము మేలుచేయును, శుక్రవారము బొబ్బర్లు, ఆదివారము గోధుమలు దానము చేయుట వలన పైదోషములు హరించును.

జూన్- లోగడకల్గిన సమస్యలుఅన్నీ పరిష్కారముకల్గి మీమీద పడ్డనిందలు తొలగిపోవును, మిమ్ములను అపార్థము చేసుకున్నందుకు ఇతరులు మీకు సా నుభూతి పరులగుదురు, ప్రభుత్వము నుంచి ఆలశ్యమౌతున్న ప్రతిఫలం అందును, ఆరోగ్య విషయములో ముందు జాగ్రత్తలు ఆవసరము, చిన్నపాముపైనా పెద్దకర్రతో కొట్టాలి అశ్రద్దవద్దు, దక్షిణదిశ ప్రయాణాలు అధికమగును, శనివలన కొన్నిసమస్యలు ఏదురైనా మిగిలిన గ్రహాల అనుకూలత వలన సమశ్యలన్నీ తామరాకుమీద నీరువలె తొలగిపోవును, కుంటుంబము మీకుఅండగా ఉంటుంది, మీమాటకు ఎవరూ ఎదురుచెప్పరు

జూలై- సంపూర్ణ ఆరోగ్యము కల్గును అధికారుల అండదండలూ కల్గును, పుత్రోత్సాహం కల్గును, ఇంట్లో పండగ వాతావరణం నెలకొందును, అందరూ మిమ్ములను పొగడ్తలతో ముంచెత్తగలరు ఉబ్బితబిబ్బులు కాగలరు, అధికారము చేతికందును దానిని సద్వినియోగము చేసుకొనుట మంచిది, మీ పైఅధికారు లు కూడా మీసలహాలు కోరుదురు, అన్నింటా మీకు ఎదురులేదు, అనుమానాలు వీడండి కార్యసాధకులు కండి, ఆలస్యం-అంమృతం-విషం కావునా కాలయాపన చేసినచో వచ్చిన అవకాశములు పోవును, దైవారాధన మరువద్దు

ఆగష్టు- షష్ఠమ శుక్రుడు మంచిదికాదు స్త్రీలతో విరోధాలు వచ్చును, మనోవేదన కల్గును, తృతీయ కుజుడు మంచిది భూసమశ్యలు తొలగిపోవును, కోర్టులయందు మీకు అనుకూలముగా తీర్పువచ్చును, మీపై బురదజల్లుటకు కొంతమంది వేచిఉన్నారు వారిని ముందుగానే గ్రహించి వారి పన్నాగమును బయటపెట్టుట వలన వార్కి భంగపాటు కల్గును, ఖర్చులు అదుపుచేయలేరు , అప్పుచేయవలసి వచ్చును, అయినా మంచిపనేకాబట్టి కంగారు పడక ధైర్యముగా ఉండాలి, ప్రతీపనిలోను దైవం మీకుతోడు ఉన్నాడని, కొన్ని కష్టమైన పనులు అప్రయత్నముగా పూర్తిఅగుట వలన మీకు అవగతమగును.

సెప్టెంబరు- రవిస్థితి అనుకూలముగా ఉన్నందున ఆరోగ్యముకు ఢోకాలేదు 17వతేదీ తరువాత కొంచెం శరీర ఉష్ణం కల్గును, ఔషదసేవ ద్వారా నిమ్మదించును, సప్తమశుక్రుని వలన స్త్రీలతో లోగడ తలెత్తిన సమశ్యలు సమసిపోవును, శనివలన శతృసమానుల సహాయము కోరవలసి వచ్చును, అలాచేయుట వల్ల మీశతృత్వం సమసిపోవును, అవసరము మనదైనప్పుడు కొద్దిగా తగ్గుటలో తప్పులేదు, కార్యన్ముకులు కండి, ఆలోచించినా అవకాశము చేజారును, మీపై చెడుగా ప్రచారము చేయువారి సంఖ్య అధికమగును

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

అక్టోబరు- మాసంతములో అనుకోని సమశ్యలు ఎదురగును, అధికారుల వత్తిడి ఎక్కువగును, అయిననూ ధైర్యమువీడక ముందుకు సాగండి ధనమునకు లోటురాదు, కానీ ఖర్చుకు సరిపడా ధనము లభించును, శత్రువులు చాపకింద నీరువలె వ్యవహరించెదరు, వారి ఎత్తులను ముందుగానే పశిగట్టి వారి ఆలోచనలను చిత్తుచేయుదురు, ఆదివార నియమములు గోధుమలు దానముచేయుట వలన అనుకున్న విజయాలు అందుకుంటారు, శుక్రబలము బాగుంది కావునా భాగస్వామి సహాయసహకారాలు లభించును, కానీ ప్రతీ పనీని అనుకున్న సమయమునకు కొంత ఆలశ్యమగును, కంగారుపడకండి.

నవంబరు- 17వ తారీకు వరువాత అష్టమ రవి మంచిది కాదు ఆరోగ్యము జాగ్రత్త కొద్దిపాటి శరీర ఉష్ణము కళ్ళుమంటలు, కల్గును, ఔషదసేవ వలన నిమ్మదించును, ఎవరినీ నమ్మి డబ్బుచేతికివ్వరాదు అలాచేస్తే డబ్బురాదు కదా వారితో పేచీలు దెబ్బలాటలు మిగులుతామి, బంధుమిత్రులతో కలహములు ఏర్పడును, మనశ్శాంతి లేకుండును, షష్ఠమ శుక్రునిస్థితి కూడా మంచిదికాదు స్త్రీలతో విరోధములు మాటపట్టింపులు కల్గును, కాలము మనదికాదు అనుకుని మౌనముపహించుట అన్నింటికీ పరిష్కార మార్గమగును, లేదా మనముఏది మాట్లాడినా అవతలవాళ్ళు తప్పుగా అర్థముతీసుకుని మిమ్ములను దుయ్యబడతారు, ఆది, శుక్రవారనియమాలు వలన పైదోషములు హరించి మనశ్శాంతి కల్గుతుంది.

డిశంబరు- ఈనెల 16వ తారీకు నుంచి రవి భాగ్యస్థానమునకు మారుట వలన కొన్ని సమశ్యలకు పరిష్కార మార్గము దొరుకును, మిమ్ములను అపార్థము చేసుకున్నవారు మదనపడి భాదపడెదరు, కానీ తప్పుఅయిందని మీముందు ఒప్పుకోవటానికి వారిఅహం అడ్డువచ్చును, అధికారము చేతికందును, మిమ్ములను అనుసరించువారు వీసలహాలు కోరేవారు ఎక్కువగును, తద్వారా మీకు కొద్దిపాటి గర్వము కల్గును, శుక్రుడు సప్తమస్థితిలోనికి రావటం మంచి శుభపరిణామం, ఇంట్లో పండగ వాతావరణం నెలకొందును, కానీ ఖర్చులను మాత్రము అదుపు చేయ్యలేరు, గృహోపకరణ వస్తువులు కొనవలసి వచ్చును.

జనవరి- 14వతారీకున రవి మకరంలోనికి ప్రవేశించుట వలన రాజ్యస్థానమునకు రవి మారటం అధికారము, గౌరవ మర్యాదలు దక్కును, కానీ శత్రుస్థానమగుట వలన మిమ్ములను వ్యతిరేకించువారు మీకు ఎదురుపడి మాట్లాడలేరు కానీ మీపరువుకు నష్టము కల్గించు పనులకు శ్రీకారము చుట్టెదరు, చిన్నపామునైనా పెద్దకర్రతో కొట్టాలి అన్నట్లు పోనీలే అనేధోరణి మంచిదికాదు, మొదట్లోనే వారిని అదుపులో ఉంచినచో వారి పన్నాగాలు సాగవు, అయినవాళ్ళే వ్యతిరేకించెదరు, పరాయివాళ్ళు సహకరించెదరు, అష్టమ శుక్రుడు మంచిది కాదు, బయటమీమాటకు ఎదురులేదు ఇంట్లో మీమాటకు విలువలేదు అన్నట్లుండును.

ఫిబ్రవరి-ఏకాదశము లోకి రవి మారుటం మంచిశుభ పరిణామము అని చెప్పవచ్చు, కానీ కుంభరాశి రవికి శత్రుస్థానము అగుట వలన, మనకు ఎదురుచెప్పలేక వెనుక నుంచీ గోతులు తీయువారు ఎక్కువగును, మీ ఆత్మబంధువులు మీవైరి పక్షాన చేరుట వలన కొంత కలత కల్గును, శత్రువులు కూడా మీసహాయము కోరెదరు వారికి చేయదగిన సహాయ సహకారాలు అందించండి ముందుముందు వారి అవసరము మీకువచ్చును అని గుర్తుంచుకోండి, శుక్రస్థితి బాగుంది ఎన్ని సమశ్యలు వచ్చిననూ మీధైర్యము వీడక వెనకడుగు వేయ్యక ముందుకుసాగును, తద్వారా అందరూ మీకు దాసోహమగును.

మార్చి- 15వతేదీ తరువాత రవి ద్వాదశస్థానమందు మారుటవలన కొద్దిపాటి పేచీలు కల్గును కానీ మీనరాశి మిత్రస్థానమగుట వలన మీకు అనుకూలముగా తీర్పులు వచ్చును, భూసంబంధిత పేచీలు ఎక్కువగును, శుక్రుడు కూడా ద్వాదశమందు ఉండుట వలన పుట్టింటి నుంచి వచ్చె ఆర్థికాదాలు ఎక్కువయి, పరిష్కార మార్గమునకు వచ్చును, శనివార నియమాలు చేయుట నువ్వులు దానము చేయుట మంచిది, దత్తాత్రేయ ఆరాధన విశేషమైన శుభ ఫలితాలను ఇచ్చును, కొద్దిపాటి బద్దకము, అలసత్వము కల్గును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663



వృషభ రాశి ఫలితములు

కృత్తిక 2,3,4 పా, రోహిణి 1,2,3,4 పా, మృగశిర 1,2 పా

ఆదాయం-5 వ్యయము-14

రాజపూజ్యం-5 అవమానం-4

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు తృతీయస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ చతుర్థస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ తృతీయస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ ఏకాదశ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి భాగ్యస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి చతుర్థస్థానమైన సింహమందు సంచరించును.

పై గ్రహస్థితిరీత్యా వీరికి గురునివలన అధిక ఖర్చులు గోచరిస్తోంది, అప్పుకోసం వెతుకులాట తప్పదు, డబ్బుచేతికందే వరకూ కంగారుకల్గును, సమయమునకు డబ్బుచేతికందును, దైవము, గురుభక్తి తగ్గును, పెద్దలమాట చద్దిమూట అనిమరువవద్దు ఇంట్లో పెద్దవారిని ఎదిరించవద్దు వారు మీశ్రేయస్సు కోరి ఇచ్చు సలహాలను పాటించుట వలన ముందుముందు పెద్ద సమశ్యలనుండీ గట్టెక్కగలరు, ఏకాదశమందు శని శుభకారుడు ఎన్ని అవాంతరములు వచ్చినా తామరాకుమీద నీరువలె పోవును, దేనికీలోటురాదు, అనుకున్న పనులు సమయమునకు పూర్తి చేయ్యగలరు, కానీ ముందు కంగారు తప్పదు, రాహువు దిశంబరుతరువాత రాహుకేతుల స్థానచలనము కల్గును భాగ్యస్థానమందు రాహువు మంచిది కాదు కొద్దిపాటి అంతుచిక్కని అనారోగ్యము కల్గినా వెంటనే సమసిపోవును, కేతువు వలన పూర్వార్ధమందు దూరప్రయాణాలు తీర్థయాత్రలు కలసివచ్చును, అనుకోని తూర్పు ప్రయాణముల వలన లాభం కల్గును, మిమ్ములను మీఎదుగుదలను చూసి ఓర్వలనివాళ్ళు ఎక్కువగును, వ్యవసాయదారులకు మొదటి పంటకన్నా రెండోపంట అధికలాభములు సమకూర్చును, కర్షక కార్మికులకు మంచికాలము శ్రమకుతగ్గా ప్రతిఫలము దక్కును, వివాహము కాని స్త్రీ పురుషులకు నవంబరు నుంచీ ఫిబ్రవరిలోపు అగును, నిరుద్యోగులకు ద్వితీయార్ధములో ఉద్యోగము దక్కును, రైస్‌మిల్లు వగైరా యంత్ర పరిశ్రమలవార్కి లాభదాయకముగా ఉండును, యాక్టర్లు లాయర్లకు మంచికాలమని చెప్పవచ్చును, మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రమల వారు గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి పొందును, ఉద్యోగస్తులకు ద్వితీయార్ధంలో అనుకున్న చోటుకు బదిలీలు, ప్రమోషన్లు కల్గును, మొత్తంమీద ఈరాశివార్కి ప్రధమార్ధము కంటే ద్వితీయార్ధములోనే అధిక శుభఫలితములు కల్గు సూచనలు కలవు, శని బలముగా ఉన్నందున భయపడవలసిన అవసరంలేదు, కాంట్రాక్టర్లకు ఎప్పటినుంచో రావలసి ప్రభుత్వము తాలూకా డబ్బు చేతికందును, గురువార నియమాలు పాటించి, శనగలు దానముచేయుట వలన, దత్తాత్రేయ ఆరాధన శ్రీగురు చరిత్ర పఠనము వలన మనశ్శాంతి కల్గును, పైన పేర్కొన్న దోషములు హరించును, ఈరాశి స్త్రీలకు ధన, కనక, వస్తప్రాప్తి కల్గును, మనోవాంభ నెరవేరును, కొత్తపనులు ప్రారంభమును శని, శుక్ర, బుధవారములు 8, 6, 4 తేదీలు మంచి చేయును, తేదీ వారము కలసినా మరింత శుభఫలితాలు కల్గును, వీలైనంత వరకూ దైవదర్శనాలు చేయుట మంచి పెద్దలమాట పెడచెవిన పెట్టవద్దు, అనుకున్న పనులు కొద్దిపాటి ఆలశ్యము కల్గిననూ, విజయము కల్గును, వస్తు వాహనయోగము కలదు, భూమి కొనుగోలు, లేదా ఇల్లు కట్టుట కొరకూ అధికమొత్తములో అప్పు చేయవలసి వచ్చును, మంచిఖర్చులే కాబ్బట్టీ కంగారు లేదు, **కృత్తిక వారు కెంపు, రోహిణివారు మంచిముత్యము, మృగశిరవారు పగడము** ధరింపవలెను, **అదృష్ట సంఖ్య-6**

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- 14వతేదీ నుంచి రవి ద్వాదశస్థానమునకు రావటం వలన తగాదాలు ఆవేశము ఎక్కువగును, ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడకుండుట మంచిది, మధ్యవర్తిత్వం వలన అనుకోని పేచీలు వస్తాయి, ఉచితసలహాలు ఇవ్వవద్దు, ఏకాదంలోకి కుజుడు రావటం వలన ఎప్పటినంచో వాయిదా పడుతున్న భూతగాదాలు పరిష్కారమగును, కోర్టుతగాదాలు మీకు అనుకూలముగా వచ్చును, భూమి కొనుగోలుకు మంచి సమయము అనిచెప్పవచ్చును శుక్రుడు 19వ తేదీన స్వక్షేత్రములోకి వచ్చుట శుభపరిణామము పుట్టింటి నుంచి అధిక మొత్తంములో ధన, సహాయములు దక్కును, గురువార నియమాలు పాటించేస్తాయి.

మే- 15వ తేదీన రవి జన్మస్థానలోకి వచ్చుట వలన మీ వెనకాలే ఉండి మిమ్ములను విమర్శించే వారు ఎక్కువగును, చెప్పుడు మాటలు నమ్మవద్దు స్వయముగా మీకళ్ళతో చూసిందే నమ్మండి, శుక్రస్థితి అనుకూలముగానే ఉన్నందున మృష్టాన్న భోజనములు, అలంకార ప్రాప్తి కల్గును, వాహన యోగము కలదు దూరప్రయాణాలయందు జాగ్రత్తలు అవసరము బృంద కార్యక్రమాలకు శ్రీకారము చుడతారు అందరూ మీమాటకు విలువిస్తారు, గృహోపకరణ వస్తువుల నిమిత్తము అనుకోని ఖర్చులు అధికముగా చేయవలసి వచ్చును, ఎవరినీ నమ్మి డబ్బుచేతికివ్వవద్దు,

జూన్- ద్వితీయ రవి సామాన్యము అధికారుల వత్తిడి ఎక్కువగును, ద్వాదశ కుజుని వలన ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడక అవసరము మేరకే మాట్లాడుట మంచిది, తృతీయ గురుని వలన ఖర్చులు ఎంత అదుపుచేద్దామనుకున్నా మీవల్ల కాదుకదా పైగా పిసినారి అని ఇంట్లోవాళ్ళు చూస్తారు, 8వతేదీన శుక్రుడు తృతీయ స్థానచలనం వలన స్త్రీలతో పేచీలు దెబ్బలాటలు కల్గుటకు ఆస్కారము కలదు, వాదోపవాదాల వలన లాభంలేదు మౌనమే అన్నింటికీ పరిష్కారము అగును, కానీ శని బలమువలన ఎన్ని సమశ్యలు ఎదురైనా ఎదురు నిలబడి విజయము సాధించును, ఇంట్లోవాళ్ళమాట వినండి, బయటవారి మాట నమ్మవద్దు

జూలై- తృతీయ రవిచాలా మంచిది అధికారము చేతికందును, మీపై స్థాయివారు కూడా మీసలహాలు సూచనలు కోసం ఏదురుచూస్తారు కుటుంబ కలహాలు సమసిపోవును, చతుర్థ శుక్రుని వలన మిమ్ములను అపార్థము చేసుకున్నవార్కి మీపట్ల పశ్చాతాపము కల్గును, కానీ ఆమాట పైకిచెప్పుటకు వారి అహం అడ్డువచ్చును, అందరూ మిమ్ములను పొగడ్తలతో ముంచెత్తుతారు, తద్వారా కొంచెం గర్వము కల్గును, అనుకున్న పనులేకాక అనుకోని పనులు కూడా పూర్తిఅగును, అందరితో కలసి కాలము గడుపుట వలన అలసనటలేక అనందము కల్గును, కొత్త పరిచయాల వల్ల భవిష్యత్తులో అధికలాభాలు కల్గును.

ఆగష్టు- రవి సింహరాశి అయిన చతుర్థస్థానములోకి మారుట వలన సామాన్యముగా ఉండును, పంచమస్థామందు శుక్రుడు మారుట వలన స్త్రీ సంతానము సాధించు విజయాలను చూసి ఆనందము కల్గును, మిమ్ములను ఎదురుగా ఏమీఅనలేక వాళ్ళు మీవెలకాల గోతులు తీయుటకు సిద్ధముగా ఉన్నారని గ్రహించండి, బయటవారు చెప్పేమాలను ససేమిరా మీచెవులకు ఎక్కనివ్వవద్దు అన్ని విని ఏమీ తెలియనివాళ్ళలా ప్రవర్తించుట మంచిది, ఏవిషయమూ మీకళ్ళారా చూస్తేగానీ నమ్మవద్దు, కోపమును అదుపులో ఉంచుకొని హుందాగా ప్రవర్తించుట వలన అందరూ మీప్రవర్తనను చూసి శత్రువులు కూడా నివ్వెరపోవును.

సెప్టెంబరు- పంచమ రవి వలన కొద్దిపాటి ఉష్ణతాపము కల్గిననూ తలచిన మీసొంత పనులు మందగొడిగా సాగిననూ, ఇతరుల పనులు మాత్రము సకాలమందు పూర్తి చేయుదురు, తద్వారా ఇంట్లో చిన్నపాటి వ్యతిరేకత ఎదుగును, తృతీయ కుజుని వలన భూసమశ్యలు సమసిపోవును, భూకొనుగోలు జరుగును, షష్ఠమ శుక్రుని వలన స్త్రీలతో విరోధాలు కల్గును, ఎవరికీ మాట ఇవ్వవద్దు తరువాత ఇచ్చిన మాటను నిలబెట్టుట కష్టతరమగును, అనిద్ర పనివత్తిడి ఎక్కువగును, శుక్రవార నియమాలు బొబ్బర్లు దానముచేయుట వలన మంచిది

అక్టోబరు- 18వతేదీర రవి షష్ఠమస్థానమందు ప్రవేశము శుభదాయకము అనుకున్న పనులను అనుకున్నట్లు పూర్తి చేయును, అందరూ మీమాటకు కట్టుబడి ఉంటారు, జీవితం నల్లేరుబండిపై నడకవలె సాగును, తృతీయ కుజుదువలన కోర్టుతగాదాలలో మీకు అనుకూలమైన తీర్పు వచ్చును, శుక్రస్థితి మారలేదు ఈనెలకూడా షష్ఠమ శుక్రుని వలన శుక్రవార నియమాలు బొబ్బర్లు దానం ఇవ్వటం వలన మనశ్శాంతి ప్రశాంతత కల్గును, ముందు మీపని తరువాతే ఇతరుల పని అన్నట్లు ప్రవర్తించుట మంచిది, శని అనుకూలముగా ఉన్నందున మొండిగా ముందుకుసాగుతారు.

నవంబరు- సప్తమ రవి, చతుర్థ గురుని వలన సామాన్యస్థితి ఏర్పడును, డబ్బుకై వెతుకులాట తప్పదు ఇస్తారు అనుకున్నవారు ఆలశ్యం చేయుట వలన అనుకున్న సమయమునకు డబ్బు అందుతుంతో లేదో అనే కంగారు, చివరి సమయములొ డబ్బు అందుట పనులు పూర్తిఅగుట వలన మనశ్శాంతి కల్గును, గురుస్థితి మారినది, శుక్రస్థితి వక్రముచే చతుర్థ స్థానములో ప్రవేశించుట వలన కొంత ఉపశమము కల్గును, మీకష్టమును ఇతరులు గ్రహించి సానుభూతి వర్షము కురిపించును, శుక్రుడు శని వక్రగతిని కల్గుట వలన మాటమీద నిలబడలేరు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేరు ఈశ్వరారాధన మంచిచేయును

డిశంబరు- అష్టమ రవి మంచిదికాదు మీమాట నచ్చని వారిశాతం అధికమగును, అయినవారు, ఆత్మబంధువులు కూడా వైరి పక్షాన చేరును, ఆవిషయములో మీమనస్సు కలత చెందును, కానీ శని బలము సంపూర్ణముగా ఉన్నందున దేనికీ జంకరు అనుకున్న పనులు అనుకున్న సమయమునకు మొండిగా పూర్తిచేయును, ఆదివార నియమాలు పాటించి గోధుమలు దానము చేయుట వలన రవిరీత్యాకల్గు ఆటంకములు తొలగిపోవును, ఎవరికీ డబ్బు ఇవ్వవద్దు ఇస్తే తిరిగిరాదు కదా వారితో వైరము కొనితెచ్చుకున్నట్లగును, దూరప్రయాణాలు చేయవలసి వచ్చును, ఆత్మబంధువుల అనారోగ్య సమాచారము కలత కలిగించును.

జనవరి- రవి స్థితి మారినది భాగ్యస్థానమునకు రవి ప్రవేశింట వలన మిమ్ములను అపార్థము చేసుకుని దూరమైవారు దగ్గరగును, తద్వారా మీకు అధిక ఆనందము కల్గును ఇంట్లో పండగ వాతావరణమ నెలకొందును, శుక్రస్థితి కూడా మారినది మీకు ఎదురులేదు అలంకార ప్రాప్తి మృష్టాన్న భోజనము కల్గును, తూర్పు ప్రయాణము చేయవలసి వచ్చును, ప్రయాణాలయందు అలసట తప్పదు ఖర్చులు మాత్రము నియంత్ర చేయలేరు గృహోపకరణ వస్తువులకు అధికమొత్తములో ధనము ఖర్చు చేయవలసి వచ్చును, హనుమాన్ చాలీసా పఠనము అంజనేయ ఆరాధన మంచిచేయును, ఇతరుల పొగట్తలకు లోంగవద్దు వారు ముందు ఒకమాట పనిపూర్తి అయిన తరువాత మరుమాట మాట్లాడును

ఫిబ్రవరి- దశమస్థానమందు రవి ప్రవేశము వలన అధికారము దక్కును అందరూ మీమాటకు విలువిస్తారు మీ సలహాలు సూచనలు కోసం అందరూ మిమ్ములను సంద్రిస్తారు, ఈసమయములో శత్రువైనా మీ సహయార్థము వచ్చినప్పుడు చేయదగినది చేయ్యాలి తద్వారా మీమధ్య ఉన్న కారుమబ్బులు కరిగిపోవును, శుక్రుడు భాగ్యస్థానమునకు మారుట వలన అత్యంత శుభదాయకము ఇంట్లో వివాహ శుభకార్యక్రమాలకు శ్రీకారము చుట్టును, మంగళవార నియమాలు హనుమత్ ఆరాధన మరువవద్దు, అన్ని ఆనందదాయకమైన విషయాలు మీజీవితంలో చోటుచేసుకుంటాయి.

మార్చి- ఏకాదశ రవి, శనులు, తృతీయ కుజుడు, దశమ శుక్రుడు వలన ఈనెల మీజాతకానికి ఎదురులేదు, అనుకున్న పనులు అనుకున్న సమయమునకు పూర్తిఅగును, మీనిర్ణయాలు మీపైవారికి కూడా శిరోధార్యమగును, అధికారము చేతికందును, ఇంటా బయట మీమాటకు ఎదురులేదు అన్నట్లుండును, భూసమశ్యలు సమసిపోవును, కోర్టు తగాదాలయందు మీకు అనుకూలముగా తీర్పు వచ్చును, అందరూ మిమ్ములను పొగట్తలతో ముంచెత్తును, తద్వారా మీకు కొద్దిపాటి గర్వము మొదలగును, తలచిన పనులేకాక తలవని పనులు కూడా సకాలమందు పూర్తిచేయును, ఆసమయములో మీసహాయార్థము మీశతృవులు వచ్చినా తోచిన సహాయము చేయుట మంచిది ముందు ముందు వారితో అవసరం ఉన్నది

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663



మిథున రాశి ఫలితములు

మృగశిర 3,4పా, ఆర్ద్ర 1,2,3,4పా, పునర్వసు1,2,3

ఆదాయం-8 వ్యయము-11

రాజపూజ్యం-1 అవమానం-7

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు ద్వితీయస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ తృతీయస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ ద్వితీయస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ దశమ స్థానమందు సంచరించును, రాహువు 5-12-2026 నుండి అష్టమస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి తృతీయస్థానమైన సింహమందు సంచరించును.

పైగ్రహస్థితిరీత్యా గురుడు ప్రథమార్ధమందు శుభుడు ద్వితీయార్ధమందు తృతీయ స్థానచలనము వలన మంచి చేయలేడు, కొత్తపనులు వ్యాపారాలు మొదలైన నూతన కార్యక్రమాలను ప్రథమార్ధమందు మొదలుపెట్టుట వలన గురుబలము కల్గి పూర్తి విజయములు సాధిస్తారు, ఉన్నగృహమును మార్పులు చేర్పుల నిమిత్తము అధికమొత్తంలో ధనము వెచ్చించవలసి వచ్చును, దశమస్థానమందు శని సంచారము వలన అనుకున్న పనులు కొద్దిగా ఆలశ్యంఅగును, మీకన్నా తక్కువస్థాయి వారి సహాయము కోరవలసి వచ్చును, అష్టమరాహువు వలన అనవసరమైన విషయాలలో తలదూర్చుట తద్వారా ఇంటా బయట నిందలు వేయుట కల్గును, తృతీయ కేతువు వలన దూరప్రయాణాలు తీర్థయాత్రలు ఎక్కువగా చేయుట వలన కొంత మనశ్శాంతి కల్గును, ఎవరినీ నమ్మవద్దు మోసమునకు గురికాలసి వచ్చును, డబ్బుఇస్తే ఉద్యోగమిప్పిస్తా అనేవారు అధికమగును, అటువంటివారిని అస్సలు నమ్మవద్దు, వివాహము కాని స్త్రీ పూరుషులకు ప్రథమార్ధమందు వివాహమగును, స్త్రీసంతానము కల్గును, ఉద్యోగస్తులకు ఇష్టంలేని చోటుకు బదిలీలు జరుగును, కర్షక కార్మికులకు శ్రమకుతగ్గా ప్రతిఫలము లభించును, పనిచేసేవారికన్నా చేస్తున్నట్లు నటించేవారికి మంచిరోజులుగా ఉండును, రైస్‌మిల్లు వగైరాయంత్ర పరిశ్రమలవార్కి ఆశించినంత లాభాలు వావు, మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రమల వార్కి ఖర్చులు అధికమగును, లాభవాతము తగ్గును, లాయర్లు, యాక్టర్లకు దగ్గరవరకూ వచ్చి కొన్ని అవకాశాలు చేజారును, కాంట్రాక్టర్లకు సామాన్యముగా ఉండును, నిల్వ వ్యాపారస్తులు, ఆచితూచి వ్యవహరించుట మంచిది, మొత్తంమీద ఈరాశి వార్కి ప్రథమార్ధమందు బాగుంటుంది, ద్వితీయార్ధమందు కొత్తపనులకు సమయముకాదు అని గ్రహించాలి, గురుబలము తగ్గుట వలన ధనరీత్యా మోసములు ఎక్కువగా జరుగును, అప్పుఇవ్వటము, సాక్షి సంతకాలు చేయుట వంటివి చేయకుండుట మంచిది, ఆరోగ్యము జాగ్రత్త శారీరక అనారోగ్యము కన్నా మానసిక అనారోగ్యమునకు ఎక్కువ ఆస్కారమున్నది, ఎవరితో వాదోపవాదములు, గొడవలకు దూరముగా ఉండుట వలన మనశ్శాంతి కల్గును, రుద్రభూమి దర్శనము వలన ఆందోళన కల్గును, శుక్ర, ఆది, బుధవారములు, 1,2,9తేదీలు కొత్తపనుల ప్రారంభమునకు మంచిది, వారము తేదీలు కలసిన మరింత శుభములను ఇచ్చును, ఈరాశి స్త్రీలకు మనోవాంఛ నెరవురును, **మృగశిర వారు పగడము, ఆర్ద్ర వారు గోమేధికము, పునర్వసువారు కనకపుష్యరాగము** ధరించుట మంచిది, **అదృష్ట సంఖ్య-5** శని, గురువార నియమాలు పాటించుట శనివారము నువ్వుల నూనెతో దీపారాధన, మినుపులు దానము, గురువారము ఆవునెయ్యితో తీపారాధన శనగలు దానము చేయుట వలన దోషపరిహారము అగును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- 14వ తేదీన రవి ఏకాదశస్థానమునకు మారుట వలన అనుకూల సమయము అనిచెప్పవచ్చును, మీకు దూరమైన వారందరూ మిమ్ములను వెక్కుంటూవస్తారు, పనులలో పురోగతి కనిపిస్తుంది, దశమస్థానమందు కుజ సంచారము వలన భూగృహయోగము మొందుగా కలదు, భూతగాదాలు సమసిపోవును, శుక్రుడు ఏకాదశ స్థానమందు సంచరించుట వలన స్త్రీసౌఖ్యలు కల్గును, మిమ్ములను ఆదరించువారు ఎక్కువగును, శని రాహువు వలన పనులు ఆలశ్యమగును, అనిద్ర అలసట కల్గును, ఇచ్చినమాట నిలబెట్టుకునేందుకు అనేకపాట్లు పడవలసి వచ్చును, ధర్యము వీడక ముందుకు సాగండి

మే- ద్వాదశంలో రవివలన శత్రువులు చాపకింద నీరువలె వ్యవహరిస్తారు మీఎదుగుదలను చూసి ఓర్వలేని వారు మీపై బురదజల్లుటకు ప్రయత్నించును, కానీ వారి ప్రయత్నమును ముందుగానే గ్రహించి వార్కి సరిఅయిన సమాధానము ఇవ్వటంతో వారు అవాక్ అవుతారు, లగ్నమందు శుక్ర సంచారము యోగదాయకము, రాహువు వలన కోపము అసహనము ఎక్కువగును, ప్రస్తుతం గురుడు ద్వితీయ స్థానమందు సంచరించుట వలన ధనముకు లోటురాదు అనుకున్న పనులు సకాలమందు పూర్తిఅగును, ఆది, శనివార నియమాలు పాటించుట వలన దోషపరిహారము చెందును.

జూన్- లగ్నరవి వలన ఉష్ణతాపము కోపము కల్గును, ఆవేశము తగ్గించుకుని ఆలోచనచేయండి ద్వాదశ కుజుని వలన అనవసరమయిన తగాదాల్లో తీర్పులు ఇవ్వవద్దు దానిద్వారా కొత్త శత్రువులు పుట్టుకొస్తారు, ద్వితీయ శుక్రుడు మంచిచేయును, అన్నింటా నేనే అనేధోరణి మాని వివాదాలకు వాదనలకు దూరముగా ఉండుట మంచిది, సమయము మనదికానప్పుడు మౌనము వహించుట మంచిది, నవమరాహు వలన మనోవ్యధి కల్గును, శుక్రవార నియమాలు పాటించుట బొబ్బర్లు దానముచేయుట మంచిది, పెద్దలు మరియూ గురువుల సలహాలను పాటించుట వలన గండము గట్టెక్కును

జూలై- ద్వితీయ రవి సామాన్యము ద్వాదశ కుజుడు, తృతీయ శుక్రుడు, ద్వాదశ కుజుడు వలన గ్రహస్థితి అనుకూలముగా లేదు అనిచెప్పవచ్చు, స్త్రీలతో విరోధాలు, అనిద్ర అసహనము కల్గును కొత్తపనులు ప్రారంభమునకు మంచిసయము కాదు, తాను ఒకటి తలిస్తే దైవమొకటి తలచెను అన్నట్లు ఒకటి అనుకుంటే మరొకటి జరుగును, ఎన్ని గ్రహదోషలు ఉన్ననూ గురుబలము వలన అన్నింటా విజయము సాధిస్తారు అందరికంటే మీదేపైచేయి అగును, ప్రతీ అడుగు ఆచితూచి ముందుకు వేయండి, జాయింటు వ్యాపారాలు వద్దు, అటువంటి అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించుటమేలు, శుక్రవార నాయమాలు పాటించుట మంచిది.

ఆగష్టు- తృతీయ రవి చాలా అనుకూలము చాలాకాలం నుండి ఉన్న సమశ్యలు ఈమాసములో ఒక కొలుక్కి వస్తాయి, చెప్పుడు మాటలు విని మీకు దూరమైనవారు తప్పుతెలుసుకుని మీకు దగ్గరగును, తద్వారా మీనందము రెట్టింపగును, లగ్నకుజుని వలన కళ్ళకు సంబంధించిన చికిత్స అవసరమగును, చతుర్థ శుక్రుని వలన భాగస్వామి సహకారముతో కొన్ని ముఖ్యమైన పనులకు శ్రీకారముచుడతారు, కుటుంబ సహకారము మీకు తోడై అన్నింటా విజయములు కల్గుతాయి, మిమ్ములను జనులు పెగ్గడలతో ముంచెత్తుతారు, అందరిమాటలను నమ్మవద్దు మంగళవార నియమాలు పాటించుట కందులు దానముచేయుట మంచిది.

సెప్టెంబరు- చతుర్థ రవి సామాన్యము, ద్వితీయ కుజుని వలన పాత భూతగాదాలు బంధువైరము కల్గును, పంచమ శుక్రుని వలన సంతాన సహకారముతో సమశ్యలు గట్టెక్కును, గురుబలము బాగుండుట వలన ధనమునకు లోటురాదు కానీ ఖర్చులను అదుపుచేయలేరు అనుకున్నదానికన్నా అధికముగా ఖర్చు చేయవలసి వచ్చును, ఆరోగ్యము విషయములో ముందుజాగ్రత్తలు అవసరము చిన్నపామునైనా పెద్దకర్రతో కొట్టాలి, ఎవరినీ నమ్మి డబ్బుచేతికివ్వవద్దు తిరిగి రాదుకదా వైరము మిగులుతుంది.

దారమ్మక్క ల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

అక్టోబరు- పంచమ రవి ప్రభావము ఆరోగ్యముమీద చూపిస్తుంది, శుక్రుడు వక్రము కల్గి ఉండుట వలన శుభగ్రహ వక్రము వలన మనకు మంచిచేయువారి మనసు మార్చును, చెప్పుడుమాటలకు లోనగును, గురుబలము వలన మీసొంత నిర్ణయాల వలన విజయాలు సాధిస్తారు, దూర ప్రయాణాలు చేయలసి వచ్చును, నవమరాహువలన అననుకోని కోపము ఎక్కువగును, మీతోటివారు పైకి ఒకలాగా మాట్లాడి, మరోవిధంగా ప్రవర్తించుట చూసి ఆశ్చర్యము కల్గును, గృహోపకణ వస్తువులు కొనవలసి వచ్చును, ఆదివార నియమాలు పాటించుట గోధుమలు దానము చేయుట వన ఆరోగ్యము కుదుటపడును.

నవంబరు- షష్ఠమస్థానమందు రవి సంచారము చాలా యోగదాయకముగా ఉండును, శత్రువులకు మీసత్తా చాటే సమయము ఆసన్నమయినది, మీరుచేయు పనులకు మీశత్రువులు తేలుకుడుతున్నా ఏమీ మాట్లాడలేని స్థితిలో ఉంటారు, తృతీయ కుజుని వలన భూతగాదాలు, మాటపట్టింపులు సమసిపోవును, వక్రముచే శుక్రుడు చతుర్థస్థానముకు చేరుట వలన సామాన్యముగా ఉండును, గురుడు తృతీయ స్థానమునకు మారుట వలన పెట్టుబడులకు మంచిసమయము కాదు, ధనము కొరకూ ఇక్కట్లు తప్పవు, మోసముకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోండి.

డిశంబరు- సప్తమ రవి వలన ఆవేశము ఎక్కువగును తనకోపమే తనశత్రువు అని భావించి శాంతముగా ఆలోచించుట వలన మంచి నిర్ణయాలు తీసుకొనుటకు ఆస్కారము కలదు, కుజస్థితి అనుకూలముగా ఉన్నది, తృతీయ గురుని వలన ఎవరినీ నమ్మి డబ్బు చేతికివ్వవద్దు దళారీలను మధ్యవర్తులను నమ్మవద్దు, గురువార నియమాలు పాటించాలి శనగలు దానము చేయుట వలన దోషపరిహారము అయ్యి మీకు అనుకూలముగా పరిస్థుతులు ఏర్పడును, పంచమస్థానమందు శుక్ర సంచారము వలన మీరుతీసుకొను నిర్ణయములకు మీసంతానం తోడుండును, తద్వారా మీకు కొండంత ధైర్యము ఆనందము కల్గును.

జనవరి- 14వతేదీ న రవి అష్టమస్థానమునకు, గురుడు తృతీయ స్థానమందు, శుక్రుడు షష్ఠమస్థానమునకు ప్రవేశించుట మంచి సమయము కాదు అన్ని పనులయందూ ఆచితూచి వ్యవహరించాలి, కొన్ని విషయాలలో ఇతరుల సలహాకన్నా సొంతన్నియాలకే ఎక్కువ విలువ ఇవ్వండి, ఆరోగ్య విషయములో ముందుగా మేల్కోనాలి, ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూగదో తెలియక తికమకపడే పరిస్థితి ఎదురగును, స్త్రీలతో విరోధములు కల్గును ధనరీత్యా దేనికీలోటులేదు చేతిలో డబ్బులేదు అనే విధంగా ఉండదు, ఆది, శుక్ర వారముల నియమాలు పాటించాలి, గోధుమలు, బొబ్బర్లు దానం చేయుట వలన దోషపరిహారమగును

ఫిబ్రవరి- రవి 13తేదీన భాగ్యస్థానమునకు మారుట వలన కొంత ఊరట కల్గును, నిలిచిన పనులు ముందుకుసాగును, కుజుడు వక్రముచే అన్ని విధాలా జాగ్రత్తగా వ్యవహరించాలి పాపగ్రహ వక్రము చెడుచేయగలదు, ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడకుండా ఉచిత సలహాలను ఇవ్వరాదు, సప్తమస్థానమందు శుక్రుడు సంచరించుట వలన కొంతూరట కల్గును అన్ని విషయములలోనూ భాగస్వామి సహకారము లభించును, గృహోపకరణము, వాహన క్రయము నిమిత్తము మొత్తములో ధనము వెచ్చించ వలసి వచ్చును, మంగళవార నియాలు హనుమాన్ ఆరాధనలు మంచిచేయును.

మార్చి- రాజ్యస్థానమునకు రవి మారుట వలన అధికారము చేతికందును, మిమ్ములను అపార్థము చేసుకున్నవారు నాలుక కలుసుకుని తప్పుఒప్పుకుని మీకుదగ్గరగును, కుడుజు వక్రముచే ద్వితీయ స్థానమందు ప్రవేశించుట వలన పాతగోడవలు బయటకు వచ్చును, వాటి నిమిత్తం ఎక్కువగా స్పందించకపోవటం మంచిది, శుక్రుడు అష్టమస్థానమున సంచరించుట మంచిదికాదు స్త్రీలతో వాదోనవాదాలకు దిగవద్దు, నెలాఖరుకు నవమస్థానమునకు మారుట వలన సమశ్యలు సమసిపోవును, శుక్రవారనియమాలు చేయాలి



కర్కాటక రాశి ఫలితములు

పునర్వసు 4పా, పుష్యమి 1,2,3,4 పా, ఆశ్లేష 1,2,3,4

ఆదాయం-2 వ్యయము-11

రాజపూజ్యం-4 అవమానం-7

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు జన్మస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ ద్వితీయస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ జన్మస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ నవమ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి సప్తమస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి ద్వీతీయస్థానమైన సింహంలో సంచరించును.

ప్రైగ్రహస్థితిరీత్యా జన్మగురుని వలన అనుకోని ఖర్చులు మీదపడును, దైవ, ధార్మిక విషయాలలో విరివిగా పాల్గొనుట జరుగును, ద్వితీయార్థములో పుత్రసంతాన ప్రాప్తి కల్గును, కొత్తపనులు ప్రారంభమునకు ఈసంవత్సరములో ద్వితీయార్థము అనుకూలమని చెప్పవచ్చు, భాగ్యస్థానమందు శని సంచారము విశేషమైన సంపద గౌరవ మర్యాదలు తెచ్చిపెట్టును, సన్మాన సత్కారాలు విరివిగా జరుగును, రాహువు సప్తమ స్థానమందు సంచరించుట వలన మీరు ఎంత మంచిగా ఉందామన్నా ఇతరుల ప్రవర్తన వలన కోపము అసహనము పెరుగును, కోపమును అదుపులో ఉంచుకొనుట మంచిది, తనకోపమే తనశత్రువు తనశాంతమే తనకురక్ష అను సామేతను అక్షరాలా పాటించండి, ద్వితీయ కేతువు వలన దూరప్రయాణాలు తీర్థయాత్రలు చేయుటకు మంచిసమయము, విద్యార్థులకు ఈసంవత్సరము మంచి సమయముఅని చెప్పవచ్చును, రైస్‌మిల్లు వగైరా యంత్ర షశ్రమలవార్కి ద్వితీయార్థమందు లాభాలు కల్గును, వ్యవసాయదారులకు మొదటిపంట కన్నా రెండోపంటలో అధికలాభాలు కల్గును, కర్షక కార్మికులకు మంచి సమయము వారిశ్రమకు గుర్తింపు లభించును, మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రమల వార్కి లాభదాయకముగా ఉండును, నిల్వ వ్యాపారాలు చేయువారు ఆచితూచి వ్యవహరించాలి ధరలు నిలకడగా ఉండవు, ఉద్యోగస్తులకు అనుకున్న చోటుకు ద్వితీయార్థమందు బదిలీలు కల్గును, ప్రమోషన్లు కల్గును, డాక్టర్లు లాయర్లకు మంచి కాలమని చెప్పవచ్చును, కాంట్రక్ట్ వ్యాపారులకు లాభదాయకముగా ఉండును, అన్నిరకముల వ్యానారాలు లాభిస్తాయి, వాహన యోగము, భూగృహ యోగము కల్గును, పెద్దలమాటలను ఆచరించుట మంచిది, ప్రతీపనిలో ముందు మందముగాను తరువాత చురుకుగానూ వ్యవహరిస్తారు, అన్నిఉన్న ఆకు అణిగి ఉన్నట్లు అన్నితెలిసినా ముందుకు ముందు ప్రగల్భాలకు పోకండి, మీతో మంచిగా ఉంటూ వెనుక గోతులు తీయ్యువారికి కొదువలేదు, అందరినీ నమ్మవద్దు, మీబంధువులలోనే శత్రువులు ఉన్నారని గ్రహించండి వారిగురించి అన్నీ తెలిసినా ఏమీతెలియనట్లు వ్యవహరించి, వార్కి సరిఅయిన సమయములో బుద్ధి చెప్పాలి, అయినవాళ్ళు మీఎదుగుదలను చూసి ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోతారు, గ్రహసంచారము అనుకూలముగా ఉన్నందున పట్టిందల్లా బంగారమగును, ఉచిత సలహాలు , వాదనలకు దూరముగా ఉండండి, ఈసంవత్సరము కొత్తపనుల ప్రారంభమునకు శని, శుక్ర, బుధవారములు 8,6,4,2 తేదీలు మంచిది, పైతేదీలు వారములకలిసినా మరింత మంచిజరుగును, **పునర్వసు వారు కనక పుష్యరాగము, పుష్యమి వారు కాకినీలము, ఆశ్లేష వారు జాతిపచ్చ ధరించుట మంచిది, అదృష్టసంఖ్య-2** హనుత్ ఆరాధన మరువవద్దు, అందరినీ గుడ్డిగా నమ్మవద్దు, రాహుగ్రహశాంతి మినుపుల దానం

దారుక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

మంచిది, వ్యవహారాలలో ముందు ఎవరికీ వెల్లడించవద్దు అడ్డుపుల్లలు వేయువారు ఎక్కువ

ఏప్రియల్- దశమస్థానమందు రవి శుక్రులు, భాగ్యస్థానమున శని కుజులు ఉండుట చాలా మంచియోగమని చెప్పవచ్చును, సన్మాన సత్కారములు గౌరవ మర్యాదలు దక్కును, అధికారము చేతికందును, అనుకున్న పనులేకాక అనుకోని పనులు కూడా పూర్తిఅగును, అన్యోన్య దాంపత్యము కల్గును, మీ విజయాలను చూసి అందరూ ఆశ్చర్యముకు లోనవుతారు, మీఆలోచనలు ఎవరికీ అందవు, అన్నింటా తానేఅయి వ్యవహరిస్తారు, ద్వాదశ గురుడి వలన ఖర్చులు అధికమగును, ఈసమయములో ఎవరికీ డబ్బు ఇవ్వవద్దు ఇచ్చినా పేచీలు మిగులును, అందరినీ గుడ్డిగా నమ్మవద్దు.

మే- ఏకదశస్థానమందు రవి సంచారమువలన మీకు ఎదురులేదు మీమాటకు విలువ పెరుగును, మీసలహాల కొరకు బంధువులు వేచిచూసెదరు, అందరూ మిమ్ములను పొగడ్తలతో ముంచెత్తుతారు, గర్వము రానీయ్యవద్దు, దశమ కుజుని వలన భూమికొనుగోలు చేయును, భూవివాదాలు సమసిపోవును, 14వతేదీ నుంచి శుక్రుడు ద్వాదశ స్థానముకు చేరుట వలన స్త్రీలతో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలా ఏదిమాట్లాడినా తప్పుగా అర్థంచేసుకుని అపార్థములకు తావువచ్చును, శుక్రవార నియమాలు పాటించుట బొబ్బర్లు దానంచేయుట మంచిది, బయట మీమాటకు ఎదురులే ఇంట్లో మీమాటకు విలువలేదు అన్నట్లుండును

జూన్- ద్వాదశ రవి వలన శత్రువులు ఆకడాలు ఎక్కువగును, మనగురించి తప్పుగా ప్రచారము చేయువారు ఎక్కువగును, వారిగురించీ పూర్తిగా తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితి కల్గును, విచిత్రం ఏమిటంటే మళ్ళీ వరుమీతో సఖ్యతగా ఉన్నట్లు పైపైన వ్యవహరిస్తారు లోపలమాత్రం నిలువెల్లా మీపతనమే కోరుకుంటారు అలాంటివారితో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి, ఏవిషయము ముందుగా వెల్లడించవద్దు, ఏకాదశ కుజుని వలన ఎన్ని ఎత్తులు వేసినా జనం మిమ్ములను నమ్ముతారు వారు తీసిన గోతిలో వాళ్ళేపడతారు, జన్మస్థానమందు శుక్రునివలన భాగస్వామి సహకారము దక్కును.

జూలై- జన్మరవి వలన జ్వరము, శిరోభారము, కళ్ళమంటలు కల్గును, ముందుగానే మేల్కొనుట మంచిది, ద్వితీయ శుక్రుని వలన అనుకోని బంధువుల ఆగమనం మృష్టాన్న భోజనము అలంకార ప్రాప్తి కల్గును, ఆదివార నియమాలు పాటించుట గోధుమలు దానముచేయుట మంచిది, శనిబలము ఉన్నది కావున అనుకున్న పనులు కొద్దిగా ఆలశ్యమైన పూర్తిఅగును, ఇతరుల పనిమీద ఉన్న శ్రద్ధ మీసొంత పనులమీద ఉండదు ఈవిషయమై ఇంట్లో వారితో వాగ్వివాదములు కల్గును, ముందు మీపనులు తరువాతే ఇతరుల పనులు అన్నవిధంగా వ్యవహరించండి, ప్రతీరోజూ సూర్యనమస్కారం మంచిచేయును.

ఆగష్టు- ద్వితీయ రవి సామాన్యము లోగడకన్నా మెరుగు అనవిధంగా ఉండును, ద్వాదశస్థానమునకు కుజుడు ప్రవేశం వలన దెబ్బలాట్లకు కొదువలేదు, ఇతరులు చెప్పినది వినవద్దు నమ్మవద్దు మీకళ్ళతో త్రుక్కుంగా చూసినది, మీచెవులతో విన్నది మాత్రమే నమ్మండి, తృతీయ శుక్రుని వలన స్త్రీతో విరోధాలు కల్గును, వారితో వాదించినా ప్రయోజనములేదు తప్పుమీదే అన్నట్లు కనబడును, మీమాటకు విలువలేదు, మంగళ, శుక్రవార నియమాలు పాటించుట కందులు, బొబ్బర్లు దానం చేయుట వలన కొంత ఉపశాంతి కల్గును, ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడవద్దు మౌనమే సమాధానము.

సెప్టెంబరు- తృతీయ రవిచాలా మంచిదది, మిమ్ములను లోగడ అపార్థము చేసుకున్నవారు నిజము తెలుకుని మిమ్ములను ఆదరిస్తారు, అధికారము దక్కును, మీమాటలు ఇతరులకు శిరోధారము, అన్నితానై వ్యవహరిస్తారు, జన్మకుజుడు వలన ఆవేశం అనర్థాలకు చేటు కోపం అదుపులో ఉంచుకోండి, జన్మ గురుడు వలన మీఇంట్లో వారే మీశత్రువును మీముందు పోగడటం మిమ్ములను కించపరచటం వంటి విషయాల్లో మనస్సు కలతచెందును, పైకి ఏమీఅనలేని పరిస్థితి వచ్చును, చతుర్థ శుక్రుడు సామాన్యము , మంగళ, గురువార నియమాలు మంచిచేయును, ఏవిషయమును ఎక్కువగా ఆలోచించవద్దు.

అక్టోబరు- చతుర్థ రవి సామాన్యముగా ఉండును అనుకున్న పనులు ఆలశ్యమైనా చివరకు పూర్తిఅగును, శుక్రుడు వక్రము కల్గి ఉండుట వలన ఇంట్లోని స్త్రీలు ఎప్పుడు ఎలా వ్యవహరిస్తారో అంచనా వేయుట కష్టతరమగును, జన్మగురుడి వలన దేనికీ లోటులేదు, చేతిలో డబ్బులేదు అన్నవిధంగా ఉండును, ఖర్చులు అధికమగును, గృహోపకరణ వస్తువులు కొనుగోలు చేయును, మంగళవార నియమాలు హనుమత్ ఆరాధనలు వలన కొం మనశ్శాంతి కల్గుతుంది, ఎవరినీ నమ్మి డబ్బు చేతికివ్వవద్దు, పేచీలు మిగులుతాయి.

నవంబరు- పంచన రవి, ద్వితీయ గురుడు, భాగ్యమందు శని వలన ఇంట్లో శుభవార్తలను వింటారు, మీచుట్టూ ఆహ్లాద వాతవరణం నెలకొంటుంది, ఇంటా బయటా మీమాటకు ఎదురులేదు, అందరూ మీ సహాయార్థము వేచిచూస్తారు, శుక్రుడు వక్రముతో తృతీయ స్థానమునకు చేరుట మంచిదికాదు పాత విషయాలు తప్పతా స్త్రీలతో విరోధాలు ఎక్కువగును, వాదనలకు ఇది సమయముకాదు కాలము వృధాచేయ్యక అనుకున్న పనులమీద శ్రద్ధ పెట్టాలి శుక్రవార నియమాలు బొబ్బర్లు దానం చేయుట వలన కొన్ని సమశ్యలకు పరిష్కార మార్గము కనబడును, మనశ్శాంతి కరువగును.

డిశంబరు- 16వతేదీన రవి షష్ఠమస్థానలోకి ప్రవేశించుట శుభదాయకము అనుకున్న పనులేకాక అనుకోని పనులకూడా పూర్తిఅగును, మిమ్ములను అనుసరించువారు ఎక్కువగును, మీమాటకు విలువ పెరుగును, గురుడు వక్రము వలన శుభదాయకమూన అధిక ఖర్చులు గోచరించుచున్నవి, చతుర్థస్థానమందు శుక్రసంచారము యోగదాయకము, ఇంటో శుకార్యము బంధువుల రాకవలన పండుగ వాతావరణం నెలకొందును, ఆనందానికి అవధులులేవు ఎన్నో సంపత్సరాలనుంచి ఎదురుచూస్తున్న శుభపరిణామం కళ్ళముందుకు వచ్చింది.

జనవరి- సప్తమ స్థానమందు రవి సంచారము వలన జ్వరము వగైరా ఉష్ణతాపము శిరోభారము కల్గును ఔషదసేవ వలన నిమ్మదించును, కుజుడు వక్రించుట వలన భూమి కొనుగోలు విషయములో ఆచితూచి ముందుడగు వెయ్యండి, పంచమ స్థానమందు శుక్ర సంచారము వలన సంతానము విషయములో ఆనందము కల్గును, శనిబలము ఉన్నందున ఎన్ని అవాంతరాలు ఎదురైననూ తప్పక విజయము సాధిస్తారు, మీపట్టుదలను చూసి అందరూ ఆశ్చర్యపోవును, కొన్నివిషయములో ఇతరులు మీతో కావాలని గొడవకు దిగుతారు వారితో ఎక్కువగా వాదించవద్దు, అసుద్ధంమీద రాయివేయవద్దు.

ఫిబ్రవరి- 13వ తేదీన రవి అష్టమస్థానమందు ప్రవేశము మంచిదికాదు పనులు మందగించును, ఆరోగ్యము జాగ్రత్త ముందు జాగ్రత్తచర్యలు వలన గండము గట్టెక్కును, సప్తమస్థానమందు, శుక్రుడు షష్ఠమస్థానమందు సంచారము వలన మనశ్శాంతి లేకుండుట అనిద్ర కల్గును, ఎవరితో ఎక్కువసేపు మాట్లాడలేరు మనసు ప్రశాంతతను కోరుకుంటుంటుంది, మనసు తోచిన పనులు చేయండి, నెలాఖరున 24వతేదీన శుక్రుడు సప్తమస్థానమందు ప్రవేశము వన పరిస్థితులు చక్కబడును, ఓపికపట్టండి తొందర నిర్ణయాలు తీసుకోవద్దు, ఆది, శుక్రవార నియమాలు గోధుమలు, బొబ్బర్లు దానము మంచిచేయును

మార్చి- భాగ్యస్థానమందు, రవి, సప్తమ స్థానమందు శుక్రసంచారము యోగదాయకము మిమ్ములను అపార్థము చేసుకున్నవారు నిజము తెలుకుని మీచెంత చేరును, తద్వారా మనస్సు ననిలకడ, ఆనందము కల్గును, శుక్రస్థితి వలన ఇంట పండగ వాతావరణం నెలకొందును, జనులు మిమ్ములను పోగడ్తలతో ముంచెత్తుతారు, జన్మ గురుడు వలన అనుకున్నదానికన్నా ఖర్చులు అధికమగును, మంచిఖర్చులు అగుటవలన కంగారు పడవలసిన అవసరవలేదు జన్మ కుజుడు వలన కోపము ఆవేశము అదుపులో ఉంచుకొనుట మంచిది భూ కొనుగోలు నిమిత్తము కొంత సొమ్ము సేకరించవలసి వస్తుంది మంగళవార నియమాలు మంచిచేయును

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663



సింహ రాశి ఫలితములు

మఖ 1,2,3,4 పా, పుబ్బ 1,2,3,4 పా ఉత్తర 1 పా

ఆదాయం-5 వ్యయము-5

రాజపూజ్యం-7 అవమానం-7

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు ద్వాదశస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ జన్మస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ ద్వాదశస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ అష్టమ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి షష్ఠమస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి జన్మస్థానమైన సింహంలో సంచరించును.

పై గ్రహస్థితి రీత్యా గురుడు ప్రథమార్ధమందు ద్వాదశస్థానమైన వ్యయస్థానమందు సంచరించుట వలన పెద్దమొత్తంలో అధిక ఖర్చులు, ద్వితీయార్ధమందు, ధనసంగ్రాహ్యము జరుగును, శని అష్టమస్థానమందు ఉండుట వలన కంగారుపడవలసిన పనిలేదు, పనులు ఆలశ్యమగును, తాహతకు మించి పెద్దపనులకు శ్రీకారము చుట్టును, దానివలన కంగారు పనివత్తిడి ఎక్కువగును, రాహువు షష్ఠమ స్థానమందు సంచరించుట వలన అన్నింటా జయకేతనము ఎగురవేయును, తెలితేటలతో ముందుకు నడిచి అందరి మన్ననలూ పొందును, జన్మకేతు వలన దూరప్రయాణాలు తీర్థయాత్రలు చేయును, అనుకోని దక్షిణదిశప్రయాణములు వలన ధనలాభము కల్గును, విద్యార్థులు అధికముగా శ్రమించిన మంచి ఫలితములు అందుకోగలరు ఉద్యోగస్తులకు ఇష్టంలేని చోటుకు బదిలీతు తప్పవు, వ్యవసాయ దారుకు అధికమొత్తములొ పంటపండును, కానీ దళారీల చేతిలో మోసముకాకుండా సకాలమందు పంటను విక్రయించుట మంచిది, రైస్‌మిల్లు వగైరా యంత్రపరిశ్రమల వార్కి మంచికాలము మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రమల వారు ముందు జారగత్తలు తీసుకున్నా అధిక లాభాలను పొందును, డాక్టర్లు, యాక్టర్లు, లాయర్లకు కొత్త అవకాశాలకోసం శ్రమించవలసి వచ్చును వాహన యోగము, భూగృహ యోగము కలదు, శనివలన కొన్ని ఇబ్బందులు కల్గిననూ రాహుబలము వలన ఎన్ని సమశ్యలు ఎదురైననూ తామరాకుమీద నీరువలె తోలగిపోవును, అన్నింటా ముందుకుసాగును, ఎవ్వరికీ అందనంత ఎత్తుకు ఎదుగుతారు, కానీ శతృవుల పోకడలు ఎక్కువగును, ఎంత తగ్గినా ఇంకా వారి చేష్టలు ఎక్కువగును, శని ఎంత చెడో ఆయనను ఆరాధిస్తే అంతమంచి చేయును, శనివార నియమాలు పాటించుట శనికి నువ్వుల నూనెతో దీపారాధన , నల్ల చిమిలి పైవేధ్యంచి కాకికి పెట్టి ఆరోజు ఒంటిపూట భోజనం చేయ్యాలి, నల్ల నువ్వులు దానం ఇవ్వాలి ఆవిధంగా శని ఆరాధన చేసినచో మీకు తిరుగు ఉండదు, ఈసమయములో ఎవ్వరినీ గుడ్డిగా అతిగా నమ్మవద్దు ధనము మరియూ వ్యవహారరీత్యా మోసమునకు గురిఅయ్యే సూచనలు కలవు, భాగస్వామ్య వ్యాపారాలు ఈసమయములో పనికిరావు, చెప్పుడు మాటలు వినవద్దు నమ్మవద్దు మీకంటితో చూసినదే మీచెవితో విన్నది మాత్రమే నమ్మండి, మధ్యవర్తిత్వాలు సాక్షి సంతకాలు జోలికి పోవద్దు కొత్త విరోధాలు వచ్చుటకు అవకాశము ఇచ్చినట్లగును, అడగనిదే ఎవరికీ ఉచిత సలహాలు ఇవ్వవద్దు, ఆరోగ్యవిషయములో అశ్రద్ధవద్దు చిన్నపామని కూడా పెద్దక్రర్రతో కోట్లాలి అన్నట్లు ముందుగానే మేల్కోండి, ఈసంవత్సరము కొత్తపనులు ప్రారంభమునకు ఆది, మంగళ, శుక్రవారములు, 1,5,3, 7, తేదీలు పనివచ్చును, పైతేదీలు వారము కలసినా మరింత శుభఫలితములను ఇచ్చును, ఈరాశి స్త్రీలకు మనోవాంఛ నెరవేరును, కొత్తవస్తు సేకరణ జరుగును, గృహోపకరణ పనులు చేయించును, **ముఖ వారు వైధూర్యము, పుబ్బ వారు వజ్రమును, ఉత్తర వారు కెంపును** ధరించుట మంచిది **అదృష్ట సంఖ్య-1**

దారుమ్క్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

శనివార నియమాలు దత్త పారాయణలు, శివాలయ దర్శనముల మేలు చేయును.

ఏప్రియల్- 14వతేదీన రవి అష్టమ స్థానము నుంచి భాగ్యస్థానములోకి మారుట శుభపరిణామము, అపుకున్న పనులు పూర్తిచేయ్యగలరు, అష్టమస్థానమందు కుజసంచారము వలన వివాదాలకు దూరముగా ఉండుట మంచిది, భూమికొనుగోలు విషయములో ఆచాతూచి వ్యవహరించండి, ఏకాదశస్థాయమందు గురుసంచారము వలన గురుబలము అధికముగా ఉన్నది, 19వతేదీన శుక్రుడు రాజ్యస్థానమునకు మారుట వలన స్త్రీల సహకారముతో కొన్ని విజయాలు సాధించవచ్చు, నూతనస్త్రీ పరిచయాలు మేలుచేస్తాయి, ఆది, మంగళవార నియమాలు పాటించాలా, గోధుమలు, కందులు దానముచేయుట మంచిది

మే- రవి రాజ్యస్థానమందు మారుటవలన పరపతి పెరుగును, అనుకున్న అపనులేకాక అనుకోని పనులుకూడా పూర్తి చేయగలరు, అందరూ మీమాటకు విలువనిస్తారు, కుజుడు భాగ్యస్థానముకు మారుట శుభపరిణిమం, ఏకాదశ శుక్రుడు మరింత శుభకారుడు మెత్తంమీద ఈనెల గ్రహస్థితి చాలా అనుకూలముగా ఉన్నందున నూతన పనులు శ్రీకారము చేయుటకు అనుకూల సమయము, ఇంటా బయట మీమాటకు ఎదురులేదు గురుడు వలన ఖర్చులు అధికమయిననూ మిగిలిన గ్రహల అనుకూలత వలన ఆదాయ వనురులు పెరుగును, శని ఆరాధన శనివార నియమాలు మేలుచేయును.

జూన్- ఏకాదశమందు రవి సంచారము వలన అధికారము సన్మాన సత్కారములు జరుగును మీపై అధికారులు కూడా మీసలహా సూచనలకొరకూ ఎదురుచూసే సమయము, దూప్రాంత ప్రయాణములు తీర్థయాత్రలు, అనుకోని ప్రయాణములు వలన మనస్సు ఉల్లాసముగా ఉండును, కుజుడు దశమస్థానమందు శుభకారుడు అనిచెప్పవచ్చు, ద్వాదశస్థానమందు శుక్ర సంచారము వలన స్త్రీల నిమిత్తము అధికమొత్తములో ఖర్చుచేయవలసి వచ్చును, వృధాఖర్చు కాదు కాబట్టి కంగారు పడవలసిన పనిలేదు, శనితప్ప మిగిలిన గ్రహనుకూలత కలదు శనివార నియమాలు మాత్రము మరువవద్దు

జూలై- ద్వాదశస్థానమందు రవి సంచారము వలన కొత్తవ్యక్తులతో జాగ్రత్తగా మెలగాలి, గురుడు వ్యయస్థానమునకు మారినాడు కావునా ఖర్చులను అదుపు చేయ్యలేరు, జన్మశుక్ర స్థితి వలన అన్యోన్య దాంపత్యము అలంకార ప్రాప్తి కల్గును, అన్ని అవాంతరాలు వచ్చిననూ మీ కార్యానుకూలత విషయములో పట్టువదలకు ముందుకుసాగు విధానము శతృవులను పౌతము ఆశ్చర్యమునకు గురిచేయును, హనుమాన్ చాలీసా పారాయణము చేయుట వలన మనోవాంఛ నెరవేరును, ఉచిత సలహాలు సూచనలు వద్దు ఎవరితోనూ అతిచనువుగా ప్రవర్తించద్దు అతి సర్వత్ర జయేత్ అన్నట్లు ముందు జాగ్రత్తలు అవసరము

ఆగష్టు- జన్మశని వలన ఉష్ణతాపము కళ్ళుమంటలు కల్గును, శతృవులు మీపై విజయము సాధించుటకు చేయువారి ప్రయత్నములు ఫలించవు, వాటిని ముందుగానే గ్రహించి తిప్పికొట్టుట వలన నిమ్మకు నీరెత్తకుండును, అన్నింటా మీదేజయము, కానీ ఆవేశము కోపము ఎక్కువగును, ఏకాదశమందు కుజుని వలన కోర్టు తగాదాల్లో మీకు అనుకూలముగా తీర్పువచ్చును, బంధువైరము తోలగిపోవును, త్రితీయ స్థానమందు శుక్రసంచారము వలన మీ ఆనందమునకు అవధులులేవు ఇంట్లో శుభకార్య సూచనలు బంధువులరాక వలన ఇంట్లో పండగ వాతావరణము నెలకొందును, అన్నింటా దైవబలము కలదు

సెప్టెంబరు- ద్వితీయ స్థానమందు రవి సంచారమువలన మిమ్ములను అపార్థము చేసుకున్నవారు వారి తప్పు తెలుసుకుని మీచెంతకు చేరును, తద్వారా మీబలము అధికమగును, ఎక్కువగా ఆలోసలు చేయవద్దు ధైర్యే- సాహసే- లక్ష్మి అన్న విధంగా ముందుకుసాగండి తృతీయ శుక్రుని వలన స్త్రీ విషయములో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి చిన్న చిన్న విషయాలకు కూడా వాదనలకు దిగుతారు అలాంటి సయములో మౌనమువహించుట మంచిది, వాదించినా ఉపయోగము ఉండదు, శనివార నియమాలు పాటించుట నువ్వుల దానములు చేయుట వలన కార్యానుకూలత కల్గును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

అక్టోబరు- తృతీయ రవి యోగకారకుడు శత్రుజయము అన్నింటా అందరిమీదా మీదేపైచేయ్యి అగును, శత్రువులు మీపై అసత్య ప్రచారము చాకచక్యముతో తిప్పికొల్టుట వలన మిమ్ములను అందరూ అర్థము చేసుకున్నవారగును, తద్వారా మీకు ఆనందము కల్గును, అందరిమీదా కోపము చీరాకూ చూపినా లాభలులేదు, ఓర్పు సహనము అవసము అలా కోపం చూపించుట వలన వ్యక్తులు మీరు చేసిన మంచిని మరిచి వారిపై మీరు చూపిన ఆగ్రహమును మాత్రము గుర్తుంచుకొను ప్రమాదమున్నది, అన్ని భగవంతుని భారమువేసి ముందుకుసాగండి శనివార నియమాలు, నువ్వులు మినుపులు దానము చేయుట మరువవద్దు

నవంబరు- చతుర్థరవి సామాన్యము, జన్మస్థానమందు కుజుడు వలన చిన్నపాటి ఆనారోగ్యము కల్గును, ఔషదసేవ వలన నిమ్మదించును, గురుడు జన్మస్థానముకు మారుట వలన అధికమొత్తములొ ధనవ్యయ సూచనలు కలవు శారీరక అనారోగ్యము కాన్నా మానసిక అనారోగ్యము మిమ్ములను అధికముగా కృంగదీయును, ఏనిగురించి అధికముగా ఆలోచనలు వద్దు అన్నింటికీ కాలమే సమాధానము ఇస్తుంది, శుక్రుడు వక్త్రాగము కల్గును నెలాఖరుకు అంటే 22న తృతీయ స్థానమునకు మీరును, అప్పటి వరకూ శుక్రస్థితి బాగున్నది నెలాఖరున అధిక జాగ్రత్తలు వహించుట మంచిది.

డిశంబరు- పంచమస్థానమందు రవి వలన ఆరోగ్య విషయములో ముందుజాగ్రత్తలు అవసరము మీపిల్ల సహకారముతో కొన్ని విషయములో ముంచి విజయాలు కార్యాను కూలత సాధించును, తృతీయ శుక్రుని వలన స్త్రీ విరోధములు కల్గును, సాక్షి సంతకాలు మధ్యవర్తిత్వం మంచిది కాదు అందరే నామాటే వినాలి అనేధోరణి మంచిది కాదు, రాహువు షష్ఠమ స్థానముకు మారుట చాలా యోగదాయకము ఆలోచనా శక్తి పెరుగును, కేతువు ద్వాదశస్థానముకు మారుట వలన చిన్నపాటి అరోగ్య సమశ్యలు వచ్చిననూ ముందుజాగ్రత్త చర్యలవలన సమసిపోవును, మంగళ, శని, శుక్రవార నియమాలు పాటించుట మంచిది.

జనవరి- షష్ఠమ స్థానమందు రవి సంచారము శుభదాయకము కానీ శత్రుస్థానమందు ప్రవేశము కనుక, శత్రువులు మీపై పెత్తనము చెఆయించుటకు, బురద జల్లుటకు చేయు ప్రయత్నమును ముందుగానే గుర్తించి వారి పన్నాగమును, బట్టడయటు చేయును, తద్వారా మీపేరు ప్రతిష్టలు మరింత మారుమ్రోగును, వక్రించిన కుజుని వలన కోపము అదుపులో ఉంచుకుని ఆలోచనలకు పదును పెట్టండి, చతుర్థస్థానమందు శుక్రసంచారము వలన నూతన స్త్రీ పరిచయముల వలన కొన్ని పనులు కష్టతర పనులు సులభముగా పూర్తగును, ఆనందమకు అధులు లేవు అన్నట్లుండును, ఆశ్చర్యము కల్గును.

ఫిబ్రవరి- సప్తమస్థానమందు రవి, కుజుల సంచారము వలన ఉష్ణతాము కళ్ళమంటలు కల్గును ఔషదసేవ వలన నిమ్మదించును,ఆవేశము అనర్థాలకు చోటుఇస్తుంది షష్ఠమ స్థానమందు శుక్ర సంచారము వలన స్త్రీల విషయములో జాగ్రత్తగా వ్యవహరించాలి, వాగ్వివాదాలకు, వాదులాటకు సమయముకాదు, ప్రతీ విషయములోనూ ఆచితూచి అడుగు ముందుకు వెయ్యాలి, ఒకమాట అనేముందు పది సార్లు ఆలోచించండి, చేతిలోని ఆయుధం, నోటివెంబడి వచ్చుమాట వెనుకకు రావు, షష్ఠమస్థానమందు, వ్యవయస్థానమందు గురుడు వలన మంచిఖర్చులు చేయవలసి వచ్చును.

మార్చి- అష్టమస్థానమందు రవి సంచారము వలన ఆరోగ్య విషయములో ముందుజాగ్రత్త చర్యలు అవసరము చిన్న పామునైనా పెద్దకర్రతో కొట్టాలి, ప్రతీ విషయమునూ అందరితో చర్చించకండి గుట్టు దాపరికం అవసరము, సప్తమస్థితి శుక్రుని వలన కొంమేలు కల్గును, అన్నింటికీ భగవంతుడు ఉన్నాడని మరువవద్దు, భగవంతుడు మీకుతోడులేడు అనేభావన కలుగనీయవద్దు, దైవానుగ్రహం మొందుగా ఉన్నది, అది, మంగళవార నియమాలు చేయుట గోధుమలు కందిపప్పు దానముచేయుట వలన, ఉపశాంతి కల్గుతుంది.



కన్యా రాశి ఫలితములు

ఉత్తర 2,3,4 పా, హస్త 1,2,3,4 పా, చిత్త 1,2 పా

ఆదాయం-8 వ్యయము-11

రాజపూజ్యం-3 అవమానం-3

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు ఏకాదశస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ ద్వాదశస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ ఏకాదశస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ సప్తమ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి పంచమస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి ద్వాదశస్థానమైన సింహంలో సంచరించును.

పై గ్రహస్థితి రీత్యా గురుడు జూన్ నుంచి డిశంబరు వరకూ ఏకాదశ స్థానమందు సంచరించుట శుభ దాయకము కోత్తపనుల ప్రారంభమునకు ఈసమయము మంచిదని చెప్పవచ్చును, అక్టోబరు నుంచి డిశంబరువరకూ వ్యయస్థానమందు సంరించును ఈసమయములో అధికముగా ఖర్చులు చేయవలసి వచ్చును, మంచిఖఱ్చులు అగుట వన కంగారు పడవలసిన పనిలేదు, ఈ సంవత్సరము అంతయూ సప్తమశని వలన కొద్దిపాటి ఆంవాంతరములు కల్గిననూ గురుబలము వలన లెక్కలోనికి రాదు, డిశంబరు వరకూ రాహువు షష్ఠమ స్థానమందు, కేతువు ద్వాదశస్థానమందు సంచారము జరుగుతున్నది, రాహువు వలన పనులు త్వరితముగా పూర్తిఅగును, కేతువు వలన చిన్నపాటి ఆరోగ్య సమశ్యలు ఎదురైననూ ఔషదసేవ వలన నిమ్మదించును, ఉద్యోగస్తులకు ప్రధమార్ధమందు ఇష్టమైన చోటుకు బదిలీలు, ప్రమోషన్లు కల్గును, వ్యవసాయదారులకు రెండు పంటలయందు అధికలాభము పొందును, కర్షక కార్మికులకు వేతనము పెరుగును గుర్తింపు పెరుగును, నిత్య వ్యాపారులకు ప్రధమార్ధము బాగుంటుంది, లాయర్లు, డాక్టర్లు, యాక్టర్లులకు కొత్త అవకాశములు గుర్తింపు లభించును, రియలెస్టేట్ వ్యాపారులకు అనుకూల సమయము అనిచెప్పవచ్చును, రైస్‌మిల్లు వగైరా యంత్రపరిశ్రమలవార్కి ఎన్నడూ చూడని లాభాలు పొందుతారు, మత్స్య, పథు, కోళ్ళ పరిశ్రమల వార్కి చాలా బాగుంటింది కానీ కొత్తవాళ్ళను నమ్మి వ్యాపారములో పెట్టవద్దు, మొత్తంమీర అందరూ అనుకున్న పనులేకాక అనుకోని పనులలో కూడా విజయము సాధిస్తారు, కానీ అక్టోగరు నుంచీ డిశంబరు వరకూ 3నెలలూ ఎటువంటి కొత్తపనులు పెట్టుబడులు పెట్టరాదు, జాయింట్ వ్యాపారాల జోలికి వెళ్ళకుండటం మంచిది, అన్ని విషయాలు ఇతరులకు అప్పగించవద్దు మీరేస్వయంగా చేసుకున్నచో లోటుపాట్లు తెలియును, ఇతరులు చెప్పిన విషయములు గుడ్డిగా నమ్మరాదు మీకళ్ళతో స్వయముగా చూసినది, మీచెవులతో విన్నది మాత్రమే నమ్మండి, దేవాలయ దర్శనాలు, దేనప్రయాణాలు తీర్థయాత్రలు కలసివస్తాయి, కోపమును అదులో ఉంచుకోనుట ముఖ్యము ఇతరులను దూషించుట వలన చేసుకున్న పుణ్యములు కూడా హరించునని గుర్తుంచుకోండి, ఇతరులకు ఉచితసలహాలు సూచనలు ఇచ్చి చెడు అవ్వటం కన్ని మౌనము వహించుట మంచిది, ఇతరుల విషయములో జోక్యము చేసుకుండుట మంచిది, ఈసంవత్సరము కొత్తపనులు ప్రారంభమునకు ఆది, గురు, మంగళ, బుధ వారాలు, 3,1,2,5,15తేదీలు పనికివస్తాయి పైతేదీలు వారములు కలసినా మరింత ఉపయుక్తముగా ఉండును, ఈరాశి స్త్రీలకు మనోవాంఛ నెరవేరును, సౌభాగ్యము కల్గును, పుత్రసంతాన ప్రాప్తి కల్గును, **ఉత్తర వారు కెంపు, హస్త వారు మంచి ముత్యము, చిత్త వారు పగడము** ను ధరించుట మంచిది, **అదృష్ట సంఖ్య-5** శనివార నియమాలు పాటించుట తరుూ నువ్వులు దానము తైలాభిషేకములు ఇత్యాది శని ఆరాధన వలన శనిదోషము హరించి ఇంకనూ మంచిచేయును, శివ, కేశవ దర్శనములు స్తోత్రములు ఎక్కువ మేలు కల్గును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- అష్టమస్థానమందు రవి, సప్తమ స్థానమందు కుజ సంచారము వలన పనులు ఆలశ్యమైనా కంగారుపడకండి, ఏప్రియల్ 19 నుంచి శుక్రుడు భాగ్యస్థానమందు మంచిది, గురుడు దశస్థానమందు సంచిరము వలన గురుశుక్రుల బలము బాగుంది కావునా ఎన్ని అవాంతరాలు ఎదురైననూ తామరాకుమీద పడ్డనీరువలె సమశ్యలు తొలగ సరిస్థుతులు చక్కబడతాయి, ఆది, శని వార నియమాలు పాటించుట మంచది, ఇతరుల విషయములో జోక్యము చేసుకోవద్దు, మీ విషయములు వెల్లడించవద్దు, ఆరోగ్య విషయములో ముందు జాగ్రత్తలు అవసరము జౌషదసేవ వల్ల నిమ్మదించును.

మే- భాగ్యస్థానమందు రవి వలన ఆరోగ్యము చక్కబడును, అధికారము దక్కును, కానీ అష్టమ కుజుని వలన మధ్యవర్తిత్వం తగాదాలు జోలికి పోతే లేనిపోని తగాదాలు వచ్చును, ముందు జాగ్రత్తలు అవసరము, దశమస్థానమందు శుక్ర సంచారము వలన అలంకార ప్రాప్తి ఇంట్లోవారి సహయసహకారాలు లభించును, సప్తమ శని అని కంగారుపడవలసిన పనిలేదు, మిగిలిన గ్రహసంచారము బాగుందికలనుక చింతించవలసిన భయములేదు, ధైర్యే-సాహసే-లక్ష్మి అన్నట్లు ముందుకు సాగిన అన్నింటి విజయాలు సిద్ధించును, ముందు మీపనులు తరువాతే పక్కవాళ్ళ పనులు అని గుర్తించండి

జూన్- దశమస్థానమందు రవి, భాగ్య స్థానమందు కుజుడు, ఏకాదశమందు గురు, శుక్రుడు, సంచారము ఈనెల గ్రహస్థితి చాలా అనుకూలముగా ఉన్నది, ఏదితలచిలా అనుకున్నది అనుకున్నట్లు పనులు పూర్తిఅగును, ఇంటాబయట మీమాటకు ఎదురులేదు, అందరూ మీమాటకు కట్టుబడి ఉంటారు, మీపై అధికారులు కూడా మీపై గౌరవ మర్యాదలు కల్గిఉంటారు, ప్రమోషన్లు, సన్మాన సత్కారములు పొందును, ప్రతీపనికూడి నల్లేరుబండిపై నడకగా ఉండును, శని వలన సప్తమ శని కల్గిననూ మిగిలిన గ్రహములు అద్భుతముగా ఉన్నందున దేనికీ, ఎవ్వరికీ భయపడరు, ఆరుఅన్నది అందరికీ వేదవాక్కు అన్నట్లుండును.

జూలై- ఏకాదశ స్థానమందు రవి, భాగ్య స్థానమందు కుజ, ఏకాదశ స్థానమందు గురుడు సంచారము వలన అధికారము చేతికందును, అందరి మన్ననలూ కల్గును, ఇతరులకు సహాయ సహకారాలు అందించుటలో మీకుమీరేసాటి అన్నట్లుండును, ద్వాదశ స్థానమందు వ్యయ స్థానమగుట వలన స్త్రీల నిమిత్తము అధికముగా ఖర్చు చేయవలసి వచ్చును, మంచి ఖర్చులు అగుట వలన కంగారుపడవలసిన పనిలేదు, రాహువు షష్ఠమ స్థానమందు ఉండుట వలన దేనికీ లోటురాదు, ద్వాదశ స్థానమందు కేతు సంచారము వలన ప్రయాణముల యందు అధిక జాగ్రత్తలు తీసుకొనుట మంచిది.

ఆగష్టు- ద్వాదశస్థానమందు రవి సంచారము వలన పనివత్తిడి పరిగును, అనిద్ర అసహనము కల్గును, ద్వదశస్థానమందు కుదోషం వలన ఇతరులతో వాదనలు దిగరాదు, భూతగాదాలు సరిహద్దు వివాదాలు ఎక్కువగును, గురుబలము బాగుంది కావునా కంగారు పడవలసిన పనిలేదు, జ్ఞానము పెరుగును, దైవకార్యక్రమములలో చురుకుగా పాల్గొనుట, తద్వారా ప్రశాంతత మనస్సు తేలికపడును, జన్మ శుక్రసంచారము వలన ఎప్పటి నుంచో అగి ముందుకు కదలని కొన్ని కష్టతరమైన పనులు స్త్రీల సహకారముతో పూర్తిఅగును

సెప్టెంబరు- జన్మ రవి వలన జ్వరము, కళ్ళు మంటలు కల్గును, ఎక్కువగా ఆలోచనలు చేయ్యక విశ్రాంతి తీసుకొనుట వలన మనశ్శాంతి కల్గును, ఏకాదశమందు కుజ సంచారము వలన గోడవలు సమసిపోవును, ద్వితీయ స్థానమందు శుక్రుడు, ఏకాదశ స్థానమందు గురుసంచారము వలన దేనికీ భయపడవలసిన పనిలేదు మీనుంచి విషయములు రాబట్టి మీశత్రువులకు చేరవేయుటకు కొంతమంది ప్రయత్నములు చేయును, వారి చర్యలు ముందుగానే గ్రహించి సరిఅయిన రీతిన బుద్ధిచెప్పుట వలన మళ్ళీవాళ్ళు మీజోలికిరారు, సప్తమ శని వలన బద్దకము కల్గును, ఇతరులజోలు తీయ్యవద్దు.

అక్టోబరు– ద్వితీయ స్థానమందు రవి,శుక్రులు, ఏకాదశమందు కుజుడు, గురు సంచారము చాలా యోగదాయకము అనుకున్న పనులు అన్నీ మీరుఅనుకున్న సమయమునకు ముందుగానే పూర్తిఅగును, శుక్రుడు ద్వితీయ స్థానమందు ఉన్ననూ వక్రించి ఉండుట వలన ఇంట్లో స్త్రీల వత్తిడి వలన మీకు ఇష్టములేకపోయిననూ అధికఖర్చులు చేయవలసి వచ్చును, మంచి ఖర్చులే కనుక కంగారుపడవలసిన పనిలేదు, సప్తమ శనిదోషము ఉన్ననూ మిగిలిన గ్రహబలము ముందు ఈదోషము కనబడదు, శనివార నియమాలు, నువ్వుల దానములు వగైరా శని ఆరాధన చేసినచో శనిదోషము హరించును.

నవంబరు– తృతీయ స్థానమందు రవి, భాగ్య స్థానమందు కుజ సంచారము యోగదాయకము ఈ నెలకూడా మీకు ఎదురులేదు, అందరూ మీ సలహాలకోసం ఎదురుచూస్తారు, ఈనెల గురుడు ద్వాదశస్థానములోకి ప్రవేశము కలదు, వ్యయస్థానము వలన అధికముగా ఖర్చులు చేయవలసి వచ్చును, ఆరోగ్య విషయములో ముందు జాగ్రత్తలు అవసరము, నెలాఖరుకు శుక్రుడు తృతీయంలోకి మారును చివరి వారము కొత్తపనులు ప్రారంభమునకు అనుకూలము కాదు, దూరప్రయాణములు వాయిదావేసుకొనుట మంచిది, గురు, శని వార నియమాలు పాటించుట, శనగలు, నువ్వులు దానము చేయుట మంచిది.

డిశంబరు– చతుర్థస్థానమందు రవి వలన పరిస్థుతులు సామాన్యముగా ఉండును, ద్వాదశ స్థానమందు కుజుడు వలన ఇతరుల విషయములో ఎక్కువగా జోక్యము చేసుకోకుండుట మంచిది, మీసొంత పనులకన్నా ఇతరుల పనులమీద ఎక్కువ శ్రద్ద పెట్టుటవలన అవిషయమై వాదనలు జరుగును, బద్ధకము ఎక్కువగును, పనుల వత్తిడి పెరుగును, ప్రతీరోజూ సూర్య నమస్కారము చేయుట వలన పనులు ముందుకు సాగి కార్యానుకూలత కల్గును, ఎన్ని అవాంతరాలు కల్గిననూ ధైర్యముగా ముందుకుసాగుట వలన మీ ధైర్యమును చూసి శత్రువులు కూడా ముక్కుమీద వేలువేసుకునే విధంగా మీప్రగ్తన ఉండును.

జనవరి– పంచమ స్థానమందు రవి వలన మీకన్నా చిన్నవారిచేత మాటపడవలసి వచ్చును తద్వారా శారీరక అనారోగ్యము కన్నా మానసిక అనారోగ్యము ఎక్కువగును, కుజుడు వక్రగతిన సంచరించుట వలన ఎవరివద్ద పాత విషయములు ఎత్తవద్దు లేనిపోని తగాదాలు వస్తాయి జాగ్రత్త, తృతీయ స్థానమందు శుక్రుని వలన స్త్రీలతో విరోధాలు మాట పట్టింపులు కల్గును, ఎవరితినూ వాదనలు గొడవలకు వెళ్ళకుండుట ఉత్తమము సమయము మీదికానప్పుడు ఏదిమాట్లాడినా తప్పుగానే అవతలివారు అర్థం చేసుకుంటారు, అన్నింటా మౌనము వహించుట మంచిది, దైవారాధన మరువవద్దు.

ఫిబ్రవరి– షష్ఠమస్థానమందు రవి, పంచమ స్థానమందు శుక్ర సంచారము వలన గ్రహస్థితి మారినది మిమ్ములను అపార్థము చేసుకున్న వారందరూ వారి తప్పు తెలుకుని మీచెంతచేరును బంధువుల రాక వలన ఇంట్లో పండగవాతావరణం నెలకోడును, గురుడు వక్రముచే ఏకాదశ స్థానముకు మారుట మంచి శుభపరిణామము, శభగ్రహ వక్రము కూడా శుభములను కలుగజేయును, శుభకార్య సూచనలు కలవు అందు నిమిత్తం అధిక మొత్తంలో డబ్బు ఖర్చుచేయవలసి వచ్చును, దత్తాత్రేయ ఆరాధన మంచిచేయును.

మార్చి– సప్తమ స్థానమందు రవి వలన ఉష్ణతాపము, జ్వరము కల్గును, షష్ఠమ స్థానమందు శుక్రుడు వలన స్త్రీలతో విరోధాలు కల్గును అన్ని విషయములు ముందుకు ముందుకు ఎవరితోనూ చర్చించవద్దు, సప్తమ స్థానమందు శని వలన పనులలో కొద్దిగా జాప్యము కలదు, బద్ధకము పెరుగును, గురుడు ఏకాదశమందు సంచరించుట వలన గురుబలము కలదు, మిగిలిన గ్రహబలము తగ్గిననూ గురుబలము మెండుగా ఉండుట వలన ఎన్ని అవాంతరములు ఎదురైనను తామారాకుమీద నీరువలె జారిపోవును, ఆరోగ్య విషయములో ముందు జాగ్రత్త చర్యలు తీసుకినుట వలన అన్ని చక్కబడును.



తులా రాశి ఫలితములు

చిత్త 3,4 పా, స్వాతి1,2,3,4 పా, విశాఖ 1,2,3పా

ఆదాయం-11 వ్యయము-5

రాజపూజ్యం-2 అవమానం-2

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు దశమస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ ఏకాదశస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ దశమస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ షష్ఠమ స్థానమందు సంచరించును, రాహువు 5-12-2026 నుండి చతుర్థస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి ఏకాదశస్థానమైన సింహంలో సంచరించును.

పైగ్రహస్థితిరీత్యా ఈసంవత్సరము ఈజాలకులకు గ్రహబలము మెండుగా గలదు, ఈ సంవత్సరము మీజీవితంలో మరులేని గోప్ప స్థానము, స్థాయి కల్గిన సత్కారము అందుకోను సమయము వచ్చినది, గురుడు సంవత్సరమంతయూ దశమ, ఏకాదశ స్థానమందు సంచరించుట వలన డబ్బురీత్యా ఆగిన పనులు ముందుకుసాగును, రావలసిన మొండి బకీలు వసూలగును, దైవరాధన, మంత్ర శక్తి, ఆధ్యాత్మికతపై అభిరుచి పెరుగును, దేవాలయ నిర్మాణాలు దైవకార్యములను ముందుండి నడిపిస్తారు, జనులు మీవెంట నడుచుటకు ఇష్టపడును, ప్రజాదరణ పొందును, శని షష్ఠమ స్థానమందు సంచరించుట వలన అన్నింటా మీదే పైచేచిగా ఉండును, తలచిన పనులే కాక తలవని పనులుకూడా పూర్తిఅయ్యి కార్యానుకూలత కల్గును, రాహువు దిశంబరు వరకూ పంచస్థానమందు ఉండుట వలన పిల్లల విషయములో కఠినమైన నిర్ణయములు తీసుకోవలసి వచ్చును, కేతువు డిశంబరు వరకూ ద్వాదశ స్థానములో ఉండుట వలన ఆరోగ్యవిషయములో ముందు జాగ్రత్తచర్యలు తీసుకోనుట మంచిది, ఉద్యోగులకు ప్రమోషన్లు ఇష్టమైన చోటుకు బదిలీలు కల్గును వివాహము కాని స్త్రీపురుషులకు ఈసంవత్సరము వివాహయోగము కలదు, వ్యవసాయదారులకు రెండు పంటలయందు అధిక లాభములు కల్గును, కర్షక కార్మికులకు మీశ్రమకు గుర్తింపు ద్వారా వేతనము పెరుగుదల జరుగును, రైస్‌మిల్లు వగైరా యంత్ర పరిశ్రమలవార్కియ అధికలాభాలు చూస్తారు, మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రమల వార్కి ఎన్నడూ చూడని లాభాలు పొందుతారు, డాక్టర్లు, లాయర్లు, యాక్టర్లకు చాలా మంచి అవకాశమని చెప్పవచ్చును, రియలెస్టేట్ వ్యపారాలు బాగుందును, విద్యార్థులు ఈసంవత్సరము అనుకున్న దానికన్నా అధిక మార్కుతో ఉత్తీర్ణత సాధిస్తారు, రాజకీయ నాయకులకు రాజ్యాధికారము దక్కును, అన్నిరకముల వ్యపారాలు లాభిస్తాయి, నిల్వ వ్యాపారాలు వారు పూర్వము నిల్వచేసిన వస్తువుల ధరలు పెరుగుట వలన అధికమొత్తములో లాభాలను పొందుతారు, దూరప్రయాణాలు, తీర్థయాత్రలు చేయు సూచనలు కలవు, ఇంటా బయటా మీకు ఎదురులేదు, మీపై అధికారులు కూడా మీసలహాలను పాటించుటకు వేచిచూస్తారు, మీరు చేయు పనులను ముందుగా ఎవరికీ వెల్లడించ వద్దు వారు మీ సమాచారమును మీ శత్రువులకు చేరవేయును, వారి విషయములు ముందుగానే గ్రహించి తగురకమున బుద్ధిచెప్పుటవలన మళ్ళీ మీజోలికి వచ్చుటకుభయపడును, మీమాట బంధువులకు, స్నేహితులకు వేదవాక్ అన్నట్లుడును, మీసూచనల కొరకు వేచిచూసెదరు, గౌరవ మర్యాదలకు, సన్మాన సత్కారములకు కొదవలేవు, కొత్త పనులు ప్రారంభమునకు 3,8,1,15 తేదీలు ఆది, గురు, శనివారములు మంచివి, పైతేదీ వారములకలసినా మరింత మంచిజరుగును, **చిత్తవారు పగడము, స్వాతి వారు గోమేధికము, విశాఖ వారు కనక పుష్యరాగము** ధరించుట మంచిది **అదృష్టసంఖ్య-6.** ప్రధమార్ధమందు రాహు గ్రహ జపతర్పణ హోమాదులు శనివార నియమాలు, మీనువులు దానముచేయుట వలన ఆరోగ్యము కుదుటపడును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- సప్తమ స్థానమందు రవి, షష్ఠమ స్థానమందు కుజ, భాగ్యస్థానమందు గురుడు సంచారమువలన గ్రహస్థితి పూర్తి అనుకూలముగా ఉన్నది, ఇంటా బయట గౌరవ మర్యాదలు దక్కును, అనుకున్న పనులు అనుకున్నట్లు పూర్తగును, భూమికొనుగోలు చేయుటకు చేయు ప్రణాలికలు ఫలించును, ధనమునకు లోటురాదు మొండి బాకీలు వసూలగును, పెట్టుబడుల యందు లాభభము కల్గును, ఆరోగ్యము సహకరించును, 19వ తేదీన శుక్రుడు అష్టమస్థానమందు మారుట వలన స్త్రీల విషయములో ఆచితూచి వ్యవహరించవలెను, స్త్రీలతో విరోధాలు కల్గును, శుక్రవార నియమాలు పాటించుట వలన శుభముకల్గును

మే- అష్టమ స్థామందు రవి, సప్తమ స్థానమందు కుజ సంచారము వలన ఆరోగ్య విషయములో ముందు జాగ్రత్త చర్యలు అవసరము చిన్న పామునైనా పెద్దకర్రతో కొట్టాలి, ఉష్ణతాపము, జ్వరము, శిరోభారము కల్గును ఔషదసేవ వలన నిమ్మదించును, భాగ్యస్థానమందు శుక్రసంచరము వలన స్త్రీ సహాయ సహకారాలు లభించును, ఆది, మంగళవార నియమాలు పాటించాలి, గోధుమలు కందులు దానముచేయుట వలన పైపేర్కొన్న అవాతరములు తొలగిపోవును, గురుబలము ఉన్నందున దేనికీ భయపడక్కర్లేదు

జూన్- భాగ్యస్థానమందు రవి సంచారమువలన మీకు గౌరవ మర్యాదలు దక్కును పదిమందిలో మీరు ప్రత్యేక ఆకర్షణగా కనబడతారు, దశమస్థానమందు శుక్రుడు మంచిచేయును, శత్రువులు మీపై అధికారము చలాయించుటకు చేయు ప్రయత్నము విఫలమగును, గురుబలము బాగుంది కావునా వారి పన్నాగాలు సాగవు, పంచమస్థానమందు రాహువు వలన అనుకోని కొన్ని విపత్తులు వచ్చిననూ మిగిలిన గ్రహబలము వలన వెంటనే సమసిపోవును, దేనికీ వెనకడుగు వేయ్యక మీరుచేయు సాహసోపేతమైన ప్రయత్నములకు శత్రువులు పైతం ఆశ్చర్యపోవును, శనివార నియమాలు రాహుగ్రహ స్తోత్రాలు చదవండి

జూలై- దశమస్థానమందు రవి వలన అధికారము మర్యాదలు దక్కును, మిమ్ములను అనుసరించువారు ఎక్కువ సంఖ్యలో ఉందును, ఇంటా బయట మీమాటకు ఎదురులేదు అష్టమ కుజుని వలన ఎదార్థవాది బంధువిరోధి అన్నట్లు ఉందును, మధ్యవర్తి గా ఉన్నచో కరవమంటే కప్పుకి కోపం, విడవమంటే పాముకి కోపం అన్నట్లు ఉందును, ఏకాదశమందు శుక్ర సంచారము వలన దాంపత్య సౌఖ్యము కల్గును, కొన్ని క్లిష్టతర సమశ్యలు స్త్రీ సలహాల వలన పూర్తగును, దశమందు గురుబలము ఉన్నవార్కి ఎన్ని అవాంతరములు ఎదురైనా విజయము సాధించటంలో అనుమానం లేదు, మంగళవార నియమాలు మంచిచేయును

ఆగష్టు- ఆనెల కూడా గ్రహబలము అనుకూలముగా ఉన్నది శత్రువులు మీపై బురద జల్లుటకు అసత్యాలు ప్రచారము చేయుటకు చేయు ప్రయత్నములు విఫలమగును, వారి పరిస్థితి ఎటూతేలని విధంగా ఉండును, అప్పుడు మిమ్మలని సహయము అడుగును, ఈసమయములో మీరు వార్కి అండగా నిలబడి సహాయము చేసినచో జీవితములో వారు మీకు కీడుచేయ్యరు, మరియూ మీకు సమాజంలో మంచి పేరు వచ్చును, ప్రతీ రోజూ సూర్య నమస్కారములు అన్నదానములు చేయుట మంచిది

సెప్టెంబరు-.ద్వాదశస్థానమందు రవి సామాన్యము, ఆవేశము పడినచో ఆలోచన తగ్గును, ఆత్మ బుద్ధి సుఖంచైవా అను విధంగా అన్ని నిర్ణయాలు స్వయముగా ఆలోచించుకుని మీ మనస్సుకు నచ్చిన నిర్ణయము తీసుకొనుట మంచిది, ఇతరులతో చర్చించినా కాలాయాపన అగును, ఆలశ్యం-అమృతం-విషం అన్నట్లు త్వరపడి పనులు చురుకుదనం పెంచినచో విజయం సాధించును, దశమందు కుజ, గురులు, జన్మస్థానమందు శుక్రడు, షష్ఠమ స్థానమందు శని అన్ని గ్రహబలములూ బాగున్నది కార్యానుకూలతకు మంచి సమయము, ఆశ్వారాధన నిత్యదీపారాధన చేయుట వలన జ్ఞనము పెరుగును,

అక్టోబరు- జన్మస్థానమందు రవి వలన ఉష్ణతాపము జ్వరము కళ్ళమంటలు వచ్చిననూ ఔషదసేవ వలన నిమ్మదించును, ఆవేశము అనర్ధాలకు చోటుఇచ్చును, అందుకని ప్రశాంతముగా ఆలోచించండి చెప్పుడు మాటలు విని నిందలు వేయవద్దు మీకళ్ళతో చూసింది, మీచెవితో విన్నది మాత్రమే నమ్మండి, దశమస్థానమందు కుజుని వలన భూతగాదాలో మీకు అనుకూలముగా తీర్పువచ్చును, భూగృహ యోగము మెండుగా కలదు గురుబలము ఉన్నందున ఎన్ని సమశ్యలు ఎదురైనా తామరాకుమీద పడ్డ నీటిచుక్కలా జారిపోవును, ఆది, శుక్రవార నియమాలు మేలుచేయును

నవంబరు- ద్వితీయ స్థితి రవి, ఏకాదశ కుజుడు, శుక్రుడు, షష్ఠమ స్థానమందు శని వలన ఈనెల గ్రహబలము చాలా అనుకూలముగా ఉన్నది, పట్టిందల్లా బంగారమగును, కొత్త పనులు ప్రారంభమునకు మంచి సమయము మీపై అధికారుల అండదండలు కలవు, మీ సలహాలు సూచనలు కొరకు అందరూ మిమ్మలను సంద్రింపులు చేయును, మీకు చేతనైన సహాయము చేయుట వలన తరువాత కాలములో వారి అవసరము మీకు వచ్చును అని మరువవద్దు, శతృవులు మీపై విజయము సాధించుటకు చేయు ప్రయత్నములన్నీ విషలమయ్యి అందరిముందు దోషులలాగా నిలబడును, మీ పేరుప్రఖ్యాతలు పెరుగను

డిశంబరు- తృతీయ రవి వలన ఆరోగ్యము కలసి వచ్చును,అన్నింటా మీదేపైచేయి అను విధంగా మీ ప్రవర్తన ఉండును, కొద్దిపాటి గర్వము కూడా ప్రారంభమగును, ఆచి తూచి వ్యవహరిచినచో వ్యవహార జయము కల్గును, ఇతరులను నమ్మి డబ్బు చేతికివ్వద్దు మొసముకు గురి కావలసి వచ్చును, శుక్రుడు ద్వాదశ స్థానమందు నెలాఖరుకు జయ్మస్థానమందు సంచరించుట వలన అనుకోని శుభకార్యములు నిమిత్తము అధికమొత్తములో ధనము వెచ్చించ వలసి వచ్చును, గ్రహ బలము ఉన్నందున కార్యదీక్ష మానరు మీప్రవర్తన అందరినీ ఆశ్చర్యపరుచును, హనుమాన్ ఆరాధన మంచిచేయును.

జనవరి- చతుర్ధస్థానమందు రవి, సామాన్యము కుజ వక్రము వలన లోగడ కోన్న భూమి కొనుగోలు నిమిత్తము డబ్బు సేకరించుటలో కొంత కంగారు వచ్చును, కానీ చివరికి అనుకున్న సమయమున ధనము చేతికందుట పనులు చక్కబడుట వలన మనశ్శాంతి కల్గును, ద్వితీయ స్థానమందు శుక్రుడు వలన స్త్రీ సహాయ సహకారములో కొన్ని విషయములు విజయము సాధించును, మంగళవార నియమాలు పాటించుట హనుమంతుని ఆరాధనలు మంచిచేయును, చేయు పనులను ప్రణాళికనూ ఎవరితోనూ ముందుగా చర్చించవద్దు అందువల్ల మంచికన్నా చెడు ఎక్కువగా ఉన్నది.

ఫిబ్రవరి- పంచమస్థానమందు రవి వలన శారీరక అనారోగ్యము కన్నా మానశిక అనారోగ్యము ఎక్కువగును, మీచుట్టూ మీకు నమ్మకముగా ఉన్నవారే మీకు వ్యతిరేకముగా ప్రవర్తించుట వలన మనసు కలత చెందును, కానీ వ్యవహారము విషయములో దేనికీ లోటుకాదు ప్రతీపని నల్లేరు పై బండివవలె ముందుకు సాగి విజయము సాధిస్తారు, ఆలోచిస్తూ అక్కడే కూర్చుంటే పనులు ముందుకుపాగవు, కాలమే అన్నింటికీ సమాధానము చుప్పును, శివారాధన వలన మీ పైపడ్డ అపవాదులు నిందలు తొలగును, దేనికీ భయపడవద్దు మీకు గ్రబలము దైవానుగ్రహము మెండుగా ఉన్నంద వెనుకడుగు వేయవద్దు.

మార్చి- షష్ఠమ స్థానమందు రవి యోగకారకుడు పూర్వం పడ్డ నిందలు అపవాదులు తొలగిపోవును, దూరమైనవారు వారి తప్పు తెలుకుని మీచెంత చేరును, తద్వారా మీఆనందము రెట్టింపగును, అయిననూ వాళ్ళను ఒకకంట కనిపెడుతూ ఉండటం మంచిది, కుజుడు వక్రించి దశమస్థానముకు చేరుట వలన పనులు కొద్దిగా ఆలశ్యమైనా చివరకు కార్యానుకూలత కల్గును, పంచమస్థానమందు శుక్రుని వలన సంతాన విషయములో ఆనందము కల్గును వారి విజయమును మీవిజయముగా భావించి ఉబ్బితబ్బి అవుదురు ఆనందానికి అవధులు లేవు అన్నట్లుండును.



వృశ్చిక రాశి ఫలితములు

విశాఖ 4 పా, అనూరాధ1,2,3,4 పా, జ్యేష్ఠ 1,2,3,4పా

ఆదాయం-11 వ్యయము-5

రాజపూజ్యం-2 అవమానం-6

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు నవమస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ దశమస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ నవమస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ పంచమ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి తృతీయస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి దశమస్థానమైన సింహంలో సంచరించును.

ప్రైగ్రహస్థితి రీత్యా వీరికి గురుడు సంవత్సరములో మొదటి రెండు నెలలూ అష్టమస్థానమందు సంచరించును, తురువాత సంవత్సరమంతయూ భాగ్య, రాజ్యస్థానమందు సంచరించును అందువలన ఈ సంవత్సరము గురుగ్రహ అనుకూలత చాలా బాగున్నదని చెప్పవచ్చును, కొత్తనులు ప్రారంభమునకు అనుకూల సమయము, భూ, గృహ యోగము తప్పక సిద్ధించును, ఎప్పటి నుంచో ఇల్లు కల్పుకోవాని చూసేవార్కి తప్పక గహయోగము కల్గును, వివాహము కాని స్త్రీ, పురుషులకు ద్వితీయార్థమందు వివాహ యోగము కల్గును, సంతానం కోసం చూసేవార్కి పుత్ర సంతాన ప్రాప్తి తప్పక సిద్ధించును, విద్యార్థులు అనుకున్న ఉత్తీర్ణత సాధిస్తారు, పంచమ స్థానమందు శని వలన పుత్రుల విషయములులో వారి అభివృద్ధి కొరకూ ఆచితూచి కొన్ని ఖఠినమైన నిర్ణయాలు తీసుకోవలసి వచ్చును, రాహువు వలన సంవత్సరము చివరిలో మంచి ప్రతిఫలము దక్కును, కేతువు ఈ సంవత్సరము అంతయే ఏకాదశ, దశమ స్థానాలలో సంచరించుట వలన దూరప్రయాణాలు, తీర్థయాత్రలు, విదేశీయానము వగైరా ప్రయాణాలు సిద్ధించును, వ్యవసాయవారులకు మొదటి పంటకన్నా రెండొ పంటయందు అధికలాభములు కల్గును, కర్షక కార్మికులకు మంచికాలమని చేప్పవచ్చును, డాక్టర్లు లాయర్లు యాక్టర్లకు మంచి అవకాశములు దక్కును, రైస్‌మిల్లు వగైరా యంత్ర పరిశ్రమల వార్కి మంచి లాభదాయకముగా ఉండును, మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రమల వార్కి మంచి లాభదాయకముగా ఉండును, ఎర్ద్యోగస్తులకు ద్వితీయార్థమందు అనుకున్న చోటుకు బదిలీలు దక్కును, నిల్వ వ్యాపారులు ప్రథమార్ధములో ఆచి తూచి వ్యవహరించాలి ద్వితీయార్థమందు అధికలాభాలు కల్గును, నూతన వ్యాపారాలు పెట్టుబడులు పెట్టువార్కి ద్వితీయార్థము అనుకూల సమయమని చెప్పవచ్చును, ఈరా రాశి స్త్రీలకు మనోవాంఛ నెవేరును, అన్నింటా జయము కల్గును, మొత్తంమీద ఈ సంవత్సరము ఈరాశివార్కి గ్రహబలము మెండుగా ఉన్నందును కార్యానుకూలత ప్రజాదరణ గౌరవ మర్యాదలు సన్మాన సత్కారములు కల్గును, గృహోపకరణ వస్తువుల నిమిత్తము అధికమొత్తములో ఖర్చు చేయవలసి వచ్చును, ఇంట శుభకార్య సూచనలు పండగ వాతావరనము నెలకోందును, తరచూ ఏదోకార్యక్రమము చేయుట వలన ఇల్లు సందడిగా మారును, కొత్త పనుల ప్రారంభమునకు 1, 3, 5, 9 తీరీకులూ, సోమ మంగళ గురు వారములు కలసి వచ్చును, పైతారీకులు వారములు కలసిన మరింత మేలు జరుగును, **విశాఖ వారు కనక పుష్యరాగము, అనూరాధ వారు కాకి నీలము, జ్యేష్ఠ వారు జాతిపచ్చ** ధరించుటమంచిది, **అదృష్ట సంఖ్య-9** ప్రథమార్ధమందు గురువార నియమములు, శనగలు దానము చేయుట మరియూ ద్వితీయార్థమందు శనికి జపతర్పణ హోమాదులు చేయించుట మంచిది, తరచూ ఇంట్లో సూర్య నమస్కారములు జరిపించుట వలన పైన పేర్కోన్న దోషములు హరించి మరింత మంచిజరుగును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- షష్ఠమ స్థానమందు రవి, పంచమ స్థానమందు కుజుడు వలన కార్యానుకూలత కల్గును మిగిలిన గ్రహ ప్రభావము వలన పనులు కొద్దిపాటి ఆలశ్యము కల్గిననూ విజయవంతముగా పూర్తగును, ఆవిషయములో కంగారుపడవలసిన పనిలేదు అష్టమ గురుడి వలన కొత్తపనులు ప్రారంభమునకు మంచి సమయముకాదు అని చెప్పవచ్చును, షష్ఠమ శుక్రుని వలన స్త్రీలతో విరోధాలు వచ్చు సూచనలు కలవు వారితో ఏదిమాట్లాడినా తప్పు అనే భావనలోకి వచ్చును, వారలకు గొడవలకు తావివ్వక మౌనము పాటించినచో అన్ని చక్కబడతాయి గ్రహ అనుకూలత లేనప్పుడు స్థబ్దుగా ఉండినా మంచిదే.

మే- ఈనెలకూడా అష్టమ స్థానమందు శుభగ్రహమైన గురడు సంచరించుట వలన కొత్తపనులు ప్రారంభమునకు అనుకూలము కాదు, ఎవరినీ నమ్మి డబ్బు చేతికివ్వవద్దు, డబ్బు విషయములో ఎవరినీ నమ్మవద్దు, నమ్మి డబ్బు ఇచ్చినా తిరిగిరాదు సరికదా పేచీలు గొడవలు మిగులును, సప్తమ రవి వలన ఆవేశము జ్వరము కల్గును, ఔషద సేవవల్ల నిమదించును, గురు, శుక్ర వార నియమాలు పాటించుట శనగలు, బొబ్బర్లు దానము చేయుట మంచిచేయును, శత్రువులు చుట్టూపొంచి ఉండుట వలన ఏవిషయము ఎవరితోనూ చర్చించ వద్దు, మరుపుకల్గి, కొన్నిమైన వస్తువులు పేపర్లు వెతుకులాట తప్పదు.

జూన్- గ్రహస్థితి మారినది గురుడు భాగ్యస్థానమందు మారుట వలన సంవత్సర కాలము నుండీ ధనమూరీత్యా పడుతున్న ఇబ్బందులు కొలిక్కి వస్తాయి, రావు అనుకున్న మొండి బాకీలు వసూలగును, అష్టమ రవి రవి వలన జ్వరము ఉష్ణతాపము కల్గును, షష్ఠమ కుజుని వలన భూ, గృహ కొనుగోలు విషయములో శ్రీకారము చుట్టును, భాగ్య స్థానమందు శుక్ర సంచారము చాలా యోగదాయకము గురు, శుక్ర బలము ఉన్నందున దేనికీ వెనుకాడక ముందుకు నాగుట వలన కార్యానుకూలత కలత్తును, ఆదివార నియమాలు పాటించుట గోధుమలు దానము చేయుట సూర్య నమస్కారము చేయుంట మంచిది.

జూలై- భాగ్య స్థానమందు రవి, గురుడు, దశమందు శుక్రుడు వలన ఈనెల గ్రహాల అనుకూలత మెండుగా కలదు నూతన వ్యాపారములకు పెట్టుబడులకు అనుకూల సమయముగా చెప్పవచ్చును, మీరు ధైర్యముతో తీసుకొను కొన్ని సాహసోపేత నిర్ణయాలకు అందరూ ఆశ్చర్యముగా మిమ్ములను చూస్తారు, అందరిలోనూ ఆకర్షణగా కనబడతారు, మీకు ఎదురులేదు మీట అందరికీ వేదవాక్ అన్నట్లు ఉండును, మీపైస్థాయివారు, బంధువులు మీసలహాలు సూచనల కొరకూ వేచిచూస్తారు వారికి తోచిన సహాయ సహకారాలు అందించుట వలన తరువాతికాలమందు మీకు అవసరము వచ్చినప్పుడు మీకు అండగా నిలబడతారు.

ఆగష్టు- రాజ్యస్థానమందు రవి వలన అధికారము చేతికందును, సన్మాన సత్కారాలు జరుగును, అందరూ మిమ్ములను పొగడ్తలతో ముంచెత్తుతారు, అందులో కొంతమంది కపట ప్రేమదారులు ఉన్నారు తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అని భ్రమించక జ్ఞానముతో మెలుగుట వలన వారి పాచికలు ఎత్తుగడలు చెల్లక నిస్సత్తువులగును, గ్రహబలము మెండుగా ఉన్నందున ఎన్ని అవాంతరములు వచ్చినా తామరాకుమీద నీరువలె జారిపోవును, దైవారాధన మరువవద్దు అన్నీ నాకే తెలుసుఅనే ధోరణి మానుకోనుట మంచిది, పెద్దలమాట పెడచెవిన పెట్టవద్దు, పెద్దలమాట చద్ది మూన అని మరువద్దు.

సెప్టెంబరు- ఏకాదశ స్థానమందు రవి సంచారము వలన తిరుగులేదు శత్రువుల పైతము మీకు మోకరిల్ల వలసినదే అంతా మీమాటే చెల్లును, జనులు మీకు ఆకర్షితులై మీ అడుగు జాడలలో నడుచుటకు ముందుకు వచ్చును, భగ్యస్థామనమందు కుజుడు వలన భూతగాదాలలో మీకు అనుకూలముగా తీర్పు వచ్చును, రాజీ మార్గము ఎంచుకొనుట వలన శత్రుత్వము నశించి అందరూ మిత్రులగును, ఇంట్లో శభకార్య ప్రస్తావన జరుగును, బంధువుల రాక వలన ఇల్లు సందడిగా ఉండును, ఆనందమునకు అవధులు లేవు అన్నట్లుండును, శని, శుక్ర వార నియమాలు మేలుచేయును.

అక్టోబరు- ద్వాదశ స్థానమందు రవి సంచయించుట తత్ స్థానము వ్యయ స్థానము కనుక అధికారుల నిమిత్తం కొంత ఖర్చు చేయవలసి వచ్చును, ఆచితూచి ఇవ్వండి ఎంత ఇచ్చినా తిరిగి రాదు అనుకునే ఇవ్వాలి, భాగ్యస్థానమందు కుజుడు వలన రాజీమార్గమును వలన ఎప్పటి నుంచో చిక్కుముడి పడిఉన్న కొన్ని సమశ్యలకు పరిష్కారమార్గముగా ఎంచుకొనుట మంచిది, శుక్రుడు ద్వాదశ స్థానమందు వక్రించి ఉండుట ఇంట్లో ఆడవాళ్ళ పట్టుదల వలన ఇష్టంలేకపోయినా అధికమొత్తము వెచ్చించి గృహోపకరణ వస్తువులు కొనవలసి వచ్చును, ఆదివార నియమాలు పాటించి గోధుమలు దానము చేయుట మంచిది.

నవంబరు- జన్మ రవి వలన ఆసమయములో కోపము ఆవేశము మాట తూలటము వంటివి చేయరాదు అలా చేసినచో కొన్ని నెలల నుండీ పడ్డ కష్టము అంతా బూడిదలో పోసిన పన్నీరగును, దశమస్థానమందు కుజుడు వలన అనుకున్న దానికన్నా ఎక్కువ డబ్బు ఖర్చు అయిననూ భూసమశ్యలు తీరును, గురుబలము వలన ధనమునకు లోటురాదు, అనుకున్న సమయమునకు ధనము వచ్చి చేరును, వక్రముచేత ఏకాదశస్థానమందు శుక్రుడు నెలాఖరుకు ద్వాదశ స్థానమందు శుక్ర సంచారము వలన అనుకున్న పనులు అనుకున్నట్లు పూర్తగును, ఆదివార నియమాలు హనుమంతుని ఆరాధనలు మంచిచేయును.

డిశంబరు- ద్వితీయ స్థానమందు రవి వలన చెప్పుడు మాటలు విని మీకు దూరమైన ఆప్తులు దగ్గరగును, తద్వారా లొలోపల ఉన్న భాధలు అన్నీ తుడిచిపెట్టుకుని పోవును, అన్నింటి ఆనందము కల్గును, ఆరోగ్యము సహకరించును, ద్వాదశ స్థానమందు శుక్రుడు వలన ఇంట్లో ఆడవాళ్ళు చేయు ఖర్చు అవధులు దాటును ఎంత అదుపుచేద్దామనుకున్న ఇంకనూ పెరుగునే కానీ తరగదు, గ్రహానుకూలత కలదు కావునా దేనికీ లోటురాదు కంగారు పడవలసిన అవసరం లేదు, శుక్రవార నియమాలు పాటించుట బ్బొర్లు దానము చేయుట వలన మనశ్శాంతి కల్గును, కొన్ని విషయములు చూసిచూడనట్టు ఉండుటమేలు

జనవరి- తృతీయ రవి వలన నిలిచిన, నెమ్మదించిన పనులు హుషారెత్తును, కార్యానుకూలత కల్గును, మీకు తెలిన అధికారి రావటంవలన పనులలో చురుకుదనం పరుగును, అంతేకాక అందరిపనీ మీనెత్తిన మోయుట వలన పనివత్తిడి అనిద్ర కల్గును, ఇంట్లో వాళ్ళు వాళ్ళపని వత్తిడి నీకెందుని అనినా,జన్మ శుక్రుని వలన నూతన స్త్రీ పరిచయాల వలన కొన్ని సమశ్యలు పరిష్కారమగును, పదిమందికీ ఉపకారము చేస్తే ఆ పుణ్యము ఎక్కడికీ పోదు అనే సిద్ధాంతాన్ని నమ్ముకుని ముందుకుసాగును, తృతీయ స్థానమందు రాహువు చేరుట వలన ఆలోచనా శక్తి పెరిగి, విరక్తి విసుకు తగ్గును, మంగళావార నియమాలు మేలుచేయును.

ఫిబ్రవరి- గురుబలము మెండుగా ఉన్నందున ధనము విషయములో లోటురాదు అలాఅని ఖర్చులను అదుపుచేయలేరు, కానీ మంచి ఖర్చులగుట వలన ఆనందించతగ్గ విషయమే కంగారు వలదు, తృతీయ శుక్రుని వలన స్త్రీల విషయములో ఆచితూచి అడుగు ముందుకు వేయ్యాలి, వాళ్ళతో వాదనలు గోడవలకు దిగినా లాభములేదు తప్పు అంతా మీదే అన్నట్లు చూపును, మౌనం అన్ని సమశ్యలను పరిష్కార మార్గము అని గుర్తు పెట్టుకోండి, శుక్రవార నియమాలు బొబ్బర్లు దానము చేయుట వలన పైన పేర్కొన్న సమశ్యలనుండీ శులభముగా బయగపడు మార్గము అవగతమగును.తొందరపాటు నిర్ణయాలు వద్దు.

మార్చి- పంచమస్థానమందు రవి వలన పుత్రోత్సాహము కల్గును వారి విజయములను మీ విజయములుగా భావించుట వలన మీ ఆనందమునకు అవధులు లేవు, అందరూ మిమ్ములను పెగడ్తలతో ముంచెత్తును, అనుకున్న అనులే కాక అనుకోని పనులుకూడా పూర్తగుట వలన శత్రువులు ఏమీ చేయ్యలేని పరిస్థితి కల్గును, తద్వారా కార్యజయం దక్కును, చతుర్థస్థానముకు శ/క్రుడు మారుట వలన స్త్రీలతో విభేధాలు తొలగి సఖ్యత ఏర్పడును, ఇంటాబయట మీమాటకు ఎదురులేదు అన్నట్లుండును, శుభకార్య సూచనలు కలవు, బంధువుల రాక వలన పండగ వాతావరణం నెలకొందును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663



ధనూ రాశి ఫలితములు

మూల1,2,3,4పా, పూర్వాషాఢ1,2,3,4 పా, ఉత్తరాషాఢ1పా

ఆదాయం-14 వ్యయము-11

రాజపూజ్యం-5 అవమానం-6

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు అష్టమస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ నవమస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ అష్టమస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ చతుర్థ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి ద్వితీయస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి నవమస్థానమైన సింహంలో సంచరించును.

ప్రైగ్రహస్థితి రీత్యా ఈ సంవత్సరము నవంబరు నుంచి జనవరి వరకూ భాగ్యస్థానమందు అనుకూలము, మిగతా సంవత్సరము అంతయూ అష్టమ స్థానమందు సంచరించును, కానీ ధనస్సు రాశి అధిపతి గురుడు కావునా అష్టమస్థానమందు గురుడు సంచరించినా కొంత ఆర్థిక ఇబ్బందులు కల్గిననూ సరిఅయిన సమయమునకు డబ్బుచేతికందును, భాగస్వామ్య వ్యాపారాలకు దూరంగా ఉండాలి, డబ్బు ఎవరికీ ఇవ్వవద్దు ఇస్తు రాదుకదా పేచీలూ గొడవలు మిగులుతాయి, అంత్య నిష్ఠూరము కన్నా ఆదినిష్ఠూరము మిన్న అన్నట్లు ముందుగానే జాగ్రత్తపడండి, శని చతుర్థస్థానమందు సంచరించుట వలన అర్ధాష్టమ శని కలదు, శనివార నియమాలు తరచూ నువ్వుల దానము తైలాభిషేకము ఇత్యాది శని ఆరాధన వలన ఆదోషము హరించును, రాహువు తృతీయ స్థానమందు యోగకారకుడు అనుకున్న పనులు నిరవేరును, దిశంబరులో ద్వితీయ స్థానమందు మారుట వలన ఆ సమయములో రాహుఆరాధన మంచిచేయును, భాగ్యస్థానమందు కేతు సంచారము వలన దూర ప్రయాణాలు తీర్థయాత్రలు కల్గును, డిశంబరు తరువాత కేతువు అష్టమస్థానమునకు మారుట వలన ద్వితీయార్ధము అనకూలము కాదు,ఈరాశి స్త్రీలకు పురుష సాతానము, ఈరాశి పురుషులకు స్త్రీ సంతానము కల్గును, వ్యవసాయదారులకు మొదటి పంటకన్నా రెండో పంటకు లాభాలు కల్గును, కర్షక కార్మికులకు ఎటువంటి ఢోకాలేదు శని వార్కి మంచిచేయును, ఉద్యోగస్తులకు ఇష్టంలేని చోటుకు బదిలీలు కల్గును, నిల్వ వ్యాపారస్తులు ఆచితూచి వ్యవహరించాలి, విద్యార్థులు అధిక శ్రమతో ఉత్తీర్ణత సాధించును, డాక్టర్లు యాక్టర్లు లాయర్లకు సామాన్యమని చెప్పవచ్చును, మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రమలవార్కి లాభాలకన్నా ఖర్చులు ఎక్కువగను, దళారులను మధ్యవర్తులను నమ్మవద్దు, రైస్‌మిల్లు షగైర యంత్ర పరిశ్రమలవార్కి అధికలాభాలు కల్గును, ఈసంవత్సరము కొత్త వ్యాపారాలు పెట్టదలచినవార్కి నవంబరు నుంచి జనవరి వరకూ మాత్రమే అనుకూలము, డబ్బు విషయములో ఎవరినీ నమ్మవద్దు, పుకారు చెప్పుడు మాటలు విని ఒకరిపై నిందలు వేయవద్దు, కాలంబాగోన్నప్పుడు అవన్ని మీమెదకు చుట్టుకుంటాయి, మీకళ్ళతో చూసినది, మీచెవితో విన్నది మాత్రమే నమ్మండి, శతృవులు మీపై విజయము సాధించుటకు చేయు పన్నాగమును ముందుగానే గ్రహించి తిప్పికట్టును, తద్వారా వార్కి మీజోలుకి రావాలంటనే భయము కల్గును, ఈసంవత్సరము ఆది, సోమ, మంగళ వారము 1,2,5,9 తేదీలు కలసి వచ్చును, పైతేదీలూ వారము కలసినా మరింత మంచిచేయును, **మూల వారు వైధృతి, పూర్వాషాఢ వారు వజ్రము, ఉత్తరాషాఢ వారు కెంపు** ధరించుట మంచిది, **అదృష్ట సంఖ్య-3** ఈసంవత్సరము గురు, శనిగ్రహములకు జప తర్పణ హోమాలు జరిపించుట గురు శని వార నియమాలు పాటించుట తరచూ శనగలు నల్ల నువ్వులు దానము చేయుట మంచిది, ఈరాశి స్త్రీలకు మనోవాంభ నెవేరును, భూషణ ప్రాప్తి కల్గును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- పంచమ స్థానమందు రవి వలన ఆరోగ్య విషయములో ముందుజాగ్రత్తలు అవసరము, చతుర్థ స్థానమందు కుజుడు వలన ఆవేశము పడకుండా ఆలోచనలతో ముందుకు సాగండి, సప్తమ స్థానమందు గురుడు యోగకారకుడు సమయమునకు ధనము చేతికంది సకాలములో పనులు పూర్తగును, 19వ తేదీన శుక్రుడు షష్ఠమ స్థానమునకు మారును, స్త్రీల విషయాలలో తలదూర్చద్దు విరోధాలకు దారితీయును, ఆది, శుక్రవార నియమాలు చేయుట, గోధుమలు, బొబ్బర్లు దానముచేయుట వలన మనశ్శాంతి కల్గును, గురుబలము వలన ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా ముందుకు సాగవు.

మే- షష్ఠమ స్థానమందు రవి, సప్తమ స్థానమందు గురుడు, పంచమ స్థానమందు కుజుడు, సప్తమ స్థానమందు శుక్రుడు వలన ఈనెల గ్రహబలము చాలా అనుకూలముగా ఉన్నందున నూతన వ్యాపార ప్రారంభమునకు, పెట్టుబడులకు అనుకూము అని చెప్పవచ్చును, ఇంటాబయటి మీమాటకు ఎదురులేదు మిమ్ములను అనుసరించువారు, మీసలహాలను కొరువారు ఎక్కువ సంఖ్యలో ఉంటారు, మీపరువుకు భంగం కలిగించే విధంగా శత్రువులు మీపైచేయు అసత్య ప్రచారములు చేయు ప్రయత్నములను ముందుగానే పసికట్టి వాటిని తిప్పి కొట్టుటవలన వారే అభాసపాలు అగును.

జూన్- సప్తమ స్థానమందు రవి వలన ఆవేశము కల్గును, జ్వరము ఉష్ణతాపము కల్గును, ప్రతీపనీ చేయుముందు ఒకటికి పదిసార్లు ఆలోచించుకొనుట మంచిది, గురుడు అష్టమ స్థానమునకు చేరుట వలన శనరీత్యా కొన్ని ఇక్కట్లు వచ్చిననూ ధనస్సురాశి అధిపతి గురుడు కావునా సమయమునకు చేతికి డబ్బుఅంది సకాలమందు పనులు పూర్తగును, ఆవిషయములో కంగారు పడవలసిన పనిలేదు, అష్టమస్థానమందు శుక్రుడు కూడా చేరుటవలన ఈనెల మౌనము వహించుట మంచిది, మధ్యవర్తిత్వాలు తీర్పులు అటువంటి విషయములో జోక్యం చేసుకోకుండుట మంచిది, శుక్ర, గురువార నియమాలు మేలుచేయును.

జూలై- రవి అష్టమ స్థానమందు సంచరించుట వలన పనులయందు జాప్యం కల్గును, అయిననూ అకుంఠిత దీక్షతో మీరుచేయు ప్రయత్నములకు శత్రువులైతం నివ్వెరపోవును, శుక్రుడు భాగ్యస్థానమునకు మారుట మంచి శుభదాయకము అని చెప్పవచ్చును, కొత్తపనుల ప్రారంభమునకు అనుకూల సమయముకాదు తప్పక ప్రారంభించ వలసి వస్తే ఇంట్లో మరొకరి పేరున ప్రారంభించుట మంచిది, ఆలోచనలు ఎక్కువగుట వలన మరుపువచ్చును కొన్ని ముఖ్యమైన పత్రాలు వెతుకులాగ వలన కొంత కంగారు పడవలసి వచ్చును, శుక్ర గురు ఆదివార నియమాలు పాటించుట మంచది.

ఆగష్టు- భాగ్యస్థానమునకు రవి, సంచరించుట వలన పూర్వవైభవం సంతరించుకుంటుంది, మీపై చెప్పుమాటలు విని దూరమైవారు మరలా మీకు దగ్గరగును, తద్వారా మీకు ఆనందము కల్గును, అన్ని విషయములలో విజయము సాధిస్తారు, దశమ స్థానమందు శుక్ర సంచారము వలన భార్యా సహకారముతో కొన్ని పనులు పూర్తగును, గురుడు అష్టమ స్థానమందు ఉన్ననూ రాశ్యాధిపతి ఆయనే కాబట్టి ప్రతీ సమశ్య తామరాకుమీద నీటిబిందువు వలె తొలగిపోవును, గ్రహబలము బాగుంది కావునా శత్రువులు మీపై వేయు పాచికలు పారవు అన్నివిధాలా అందరూ మీకు సహకరించును, గురువార నియమాలు మంచిది.

సెప్టెంబరు- దశమ స్థానమందు రవి వలన అధికారము దక్కును, మిమ్ములను ధిక్కరించినవారు అందరూ వారి తప్పు తెలుకుని మీముందు మోకరిల్లును ఈ సమయములో శత్రువులు పైతం మీ సహాయం అర్థింతురు వార్కి మీరుచేయదగిన ఉపకారము చేసినచో మీ మీద అభిప్రాయం మారుతుంది, మీమధ్య శత్రుత్వ నశిస్తుంది, అంతుకాక ముందు ముందు వారితో మీకు అవసరమని గుర్తు పెట్టుకొండి, ఏకాదశ స్థానమందు శుక్రుడు వలన జ్ఞానము పెరుగును, మీమాటకు విలువ పెరుగును, మీచుట్టూ ఉన్నవార్కి ఆదర్శంగా నిలుస్తారు, అనుకున్న పనులు చక్కబడతాయి.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

అక్టోబరు- ఏకాదశమందు రవి సంచారము వలన మహద్భాగ్యము కల్గును, మీమాట అందరికీ వేదవాక్కు అన్నట్లు ఉండును, అధికారుల అండదండలు పుష్కలముగా ఉన్నాయి అన్నింటా మీరేఅయ్యి పతీపనీ చక్కబెడతారు, అందరి సమశ్యలను తీరుస్తారు తద్వారా పనివత్తిడి, అనిద్ర కల్గును, పనులన్నీ నల్లేరు బండిపై నడకలాగా సాగును, వక్రించిన శుక్రుని వలన గృహోపకరణ, అలంకారమునకు సంబంధించి అధికమొత్తంలో ధనము ఖర్చుచేయవలని వచ్చును, గురువార నియమాలు దత్తాత్రేయ ఆరాధనలు మీకు మేలు చేస్తాయి, ఎద్దవాళ్ళమాట పెడచెవిన పెట్టవద్దు.

నవంబరు- ద్వాదశ స్థానమందు రవి వలన అఅధికారుల నిమిత్తము కొంత ధనము ఖర్చు చేయవలసి వచ్చును, ఈడబ్బు వెనుకకు రాదు ఆచితూచి ముందుకు వెళ్ళండి, డబ్బు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తాం అనేవారి మాయలోపగవద్దు, మోసమునకు గురికావద్దు, దశమస్థానమందు శుక్రుడు వలన నూతన స్త్రీల పరిచయాలు మంచిచేయును చాలా కామునుండీ ముందుకు కదలని కొన్ని పనులు వాళ్ళ సహకారముతో ముందుకు సాగును, అన్ని నాకేతెలుసు అనే ధోరణి వదులుకోవాలి పెద్దల సలహాలు తీసుకోనుట వలన మేలు జరుగును, ఆదివార నాయమాలు మంచిచేయును.

డిశంబరు- జన్మస్థానమందు రవివలన ఎట్టి పరిస్థితులలోనూ ఆవేశమునకు తావు ఇవ్వవద్దు ఈసమయములో చాలా ఓర్పుగా వ్యవహరించుట ముఖ్యము ఆవేశపడిన ఇంతకాలము పడ్డ మీకష్టం అంతా బూడిదలో పోసిన పన్నీరగును, కొన్ని పనులయందు మీనమేషాలు లెక్కించుట మంచిదికాదు ఆలశ్యం-అమృతం-విషం త్వరపడి ముందుకు సాగినా విజయాలు సిద్ధిస్తాయి, ఆలోచిస్తూ కూర్చుంటే సమయము మీకోసం ఆగదు, ఏకాదశమందు శుక్రుడు యోగకారకుడు అనుకున్న పనులు సకాలములో పూర్తగును, ఇంటా బయటా మీమాటకు విలువ పెరుగును, ప్రతీరోజూ సూర్యనమస్కారము వలన ఆత్మశుద్ధి కల్గును.

జపవరి- ద్వితీయ స్థానమందు రవి మంచిచేయును, కొత్త పనులయందు వ్యవహారాలయందు ఆచితూచి అడుగు ముందుకు వేయుట మంచిది, ఈ సమయములో ఒకరిని నమ్మి పూర్తిగా పని అప్పచెప్పుట మంచిది కాదు పైన మీరు ఎప్పటికప్పుడు పర్యావేక్షించుట , మీపనులు మీరే చేసుకొనుట అత్యుత్తమము, వక్రించిన కుజుడు వలన అన్ని విషయములలోనూ తెగేదాకా లాగవద్దు రాజీమార్గమును ఎంచుకొనుట మంచిది, జన్మ శుక్రుని వలన అనుకోని కొంతమంది ఆత్మబంధువుల రాక వలన ఆనందము కల్గును మృష్టాన్న భోజనములు అలంకార ప్రాప్తి కల్గును.

ఫిబ్రవరి- తృతీయ రవి మంచిచేయును అనుకున్న పనులు అనుకున్న సమయమున పూర్తి అగును, కానీ మొదలుపెట్టిన పనిని పూర్తి అయ్యేవరకూ వేచిచూసే ఓర్పు సహనము నశించకుండా పోరాడినచో అన్ని విధాలా విజయము కల్గును, దేనికీ లోటురాదు, ద్వాతీయ శుక్రుడు కూడా శుభకారుడు కావున ఇంట్లో శుభకార్యము జరుగును, బ్ధఉవుల రాక వలన పండగ వాతావరము నెలకొందును, ఆనందమునకు అవధులు లేవు అన్నట్లుండును, అన్ని మీరే అయ్యి మీశైలిలో వ్యవహార జయము సాధించును, కుటుంబము యొక్కగూట్టు నలుగురిలో మాట్టాలవద్దు దానివలన వారికి కాలక్షేపము మీకు పరువునష్టం కల్గును.

మార్చి- చతుర్థస్థానమందు రవి తృతీయ స్థానమందు శుక్రుడు, అష్టమ స్థానమందు కుజుడు గురుడు, తృతతీయ స్థానమందు శుక్ర సంచారము కలదు ఈ మాసము పరిక్షాకాలముగా ఉండును, కొత్తపనులకు అనుకూలము కాదు, పెద్దలు అనుభవజ్ఞులు సలహాలు సూచనలు పాటించుట మంచిది, అన్ని నాకేతెలుసు అనే ధోరణ మానుకోవాలి శుక్రుని వలన స్త్రీలతో వాదనలు గొడవలకు దిగినా ప్రయోజనము లేదు అంతామీదే తప్పు అన్నట్లు అందరూ మిమ్ములను దూషిస్తారు, సమయము మనది కానప్పుడు మౌనము వహించుట ఉత్తమము కాలమే సమాధానపరుచు, నవగ్రహ స్తోత్రములు పఠించుట మంచిది.



మకర రాశి ఫలితములు

ఉత్తరషాఢ 2,3,4 పా, శ్రవణం1,2,3,4 పా, ధనిష్ఠ1,2 పా

ఆదాయం-2 వ్యయము-8

రాజపూజ్యం-1 అవమానం-2

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు సప్తమస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ అష్టమస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ సప్తమస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ తృతీయ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి జన్మస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి అష్టమస్థానమైన సింహంలో సంచరించును.

పైగ్రహస్థితి రీత్యా ఈసంవత్సరము ప్రథమార్ధమందు గురుబలము కలదు మధ్య మూడుమాసములు అంటే నవంబరు నుంచీ జనవరి వరకూ గురుడు అష్టమ స్థానమునకు మారుట వలన ఈసమయములో కొత్తపనులు ప్రారంభము మంచిదికాదు, తృతీయ శని వలన ఏలినాటి శని ప్రభావము తొలగినది ఒకవిధంగా చెప్పాలంటే మకర రాశికి శని అధిపతి కావునా శని వీరిని ఏమీచేయ్యదు, రాహువు దోషము పట్టినప్పటి నుంచి అంటే సుమారు 2సంవత్సరాల నుంచీ ఆరోగ్య సమశ్యలతొ శతమతమగుతున్నారు, ప్రస్తుతం ద్వితీయంలో రాహువు సంచారము ఉన్నది, డిశంబరులో జన్మస్థానమునకు రాహువు మారుట వలన ఆరోగ్యము జాగ్రత్త, ఆరోగ్య విషయములో ముందు జాగ్రత్తలు అవసరము చిన్నపామునైనా పెద్దకర్రతో కొట్టాలి అన్నట్లు శ్రద్ధ చేయక ముందుగానే మేల్కోనుట వలన ఔషధ సేవవలన నెమ్మదించును, ప్రస్తుతం కేతువు అష్టమస్థానమందు ఉండుట వలన దూరప్రయాణాలు తీర్థయాత్రలు వాయిదా వేసుకొనుట మంచిది డిశంబరు తరువాత ప్రయాణములకు అనుకూల సమయము, వ్యవసాయ దారులకు మొదటి పంట లాభదాయకముగానూ రెండోపంట సామానయముగానూ ఫలించును, విద్యార్థులు బద్ధకము వీడి అధిక శ్రమనొందినా ప్రతిఫలం కనిపించును, కర్షక కార్మికులకు మంచికాలము, ఉద్యోగస్తులకు ప్రథమార్ధమున ప్రమోషన్లు కల్గును, డాక్టర్లు లాయర్లు యాక్టర్లకు మంచికాలము, నిల్వ వ్యాపారస్తులు ద్వితీయార్ధమందు ఆచితూచి వ్యవహరించాలి, రైస్‌మిల్లు వగైరా యంత్ర పరిశ్రమల వార్కి అనుకూల సమయము అని చెప్పవచ్చును, మత్స్య పశు, కోళ్ళ పరిశ్రమల వార్కి ప్రథమార్ధము బాగుంటుంది, ద్వితీయార్ధము సావాళ్ళను ఎదుక్కోవలసి వచ్చును, ఈరాశికి శని అధిపతి కావునా యెండి ధైర్యముతో ముందుకు సాగునుతారు పట్టుదల కార్యదీక్షచూసి శత్రువులు పైతం ఆశ్చర్యపోవు విధంగా మీ వ్యవహార శైలి ఉండును, ఆలోచనలు తగ్గించుకోనుల మంచిది, వదనలు గోదవలకు దూరముగా ఉండు మంచిది గ్రహానుకూలత కొద్దిగా తక్కువగా ఉన్నందున మధ్యవర్తిత్వం, భాగస్వామ్య వ్యాపారాల జోలికి పోవద్దు డబ్బు విషయములో ఆచితూచి వ్యవహరించాలి మోసమునకు గురికాలసి వచ్చును, శత్రువులు మీచుట్టూ చాపకింద నీరువలె వ్యవహరిస్తున్నారు జాగ్రత్త మీముందు ఒకమాట వెనుక మరోమాట మాట్లాడువారు ఎక్కువగును, రాహువు గ్రహ ప్రభావము వలన విరక్తి, విసుకు ఎక్కువగును, ఎదుటివారు మాట్లాడేది పూర్తిగా వినాలనిపించదు, ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మరాదో తెలియకుండును, ఏదైనా తక్కువ మాట్లాడుట దైవారాధనలు ఎక్కువ చేయుట వలన మనశ్శాంతి కల్గును, దత్తాత్రేయ, ఆజనేయ, లలితా పారాయణలు చేసినా పై దోషములు తొలగిపోవును, కొత్తపనుల ప్రారంభమునకు సోమ, మంగళ, బుధ, శుక్రవారములు 2,4,6,8 తేదీలూ మంచి ఫలితములిచ్చును పైతేదీలు వారములు కలసినా మరింత శుభఫలితాలను ఇచ్చును, **ఉత్తరాషాఢ వారు కెంపు, శ్రవణం వారు మంచి ముత్యము, ధనిష్ఠ వారు పగడము** ధరించుట మంచిది **అదృష్ట సంఖ్య-8**

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- చతుర్థస్థానమందు రవి సామాన్యము సమయాలోచన వలన కార్యానుకూలత కల్గును, తృతీయ స్థానమందు కుజుడు భూమి కొనుగోలుకు శ్రీకారము చుట్టును, కోర్టు తగాదాలయందు మీకు అనుకూలముగా తీర్పు వచ్చును, షష్ఠమ స్థానమందు గురుడు వలన దైవారాధనపై శ్రద్ధ ఇదివరుకుటికన్నా తగ్గును, పంచమస్థానమందు శుక్రుడు వలన అలంకార ప్రాప్తి ఆనందము సౌఖ్యము కల్గును, తృతీయ స్థానమందు శని మరింత బలము చేకూరును, అనుకున్న పనులులేకాక అనుకోని పనులుకూడా పూర్తగును, గురువార నియమాలు పాటించుట శనగలు దానము ఇవ్వటం మంచిది.

మే- పంచమ స్థానమందు రవి వలన వారీరక అనారోగ్యము కన్నా మానసిక అనారోగ్యము కల్గును మీకన్నా తక్కువ స్థాయివాళ్ళతో వాదనలు గోడవలు దిగవద్దు అదిమీ పెద్దరికమునకు చేటు, షష్ఠమ స్థానమందు శుక్రుడు వలన స్త్రీలతొ విరోధాలు కల్గును, భాగస్వామి విషయములో కోన్ని విషయములు చూసి సూడన్నట్లు వ్యవహరించుట మంచిదొన్ని అవాంతరము ఎదురైననూ ఏమీ భయపడనక్కర్లేదు శని బలము మెండుగా ఉన్నందున తామరాకు మీద పడ్డ నీరువలె కిందకు జారిపోవును, శతృవులు మీచుట్టూ ఉన్నారు జాగ్రత్త ఇంటి గుట్టు బయట పెట్టుట మంచిపనికాదు.

జూన్- షష్ఠమ స్థానమందు రవి వలన ఆరోగ్యము సహకరిస్తుంది, కార్యానుకూలత కల్గును, మీపనులేకాక పక్కవారి పనులను మీద వేసుకోవటం వలన పనివత్తిడి అధిక శ్రమ కల్గును, సప్తమ స్థానమందు గురు సంచారము మేలు చేయును ధనమూరిత్యా ఆగిన కోన్ని ముఖ్యమైన పనులు ముందుకు కదులును, తద్వారా ఆర్థిక భారము తగ్గును, సప్తమ స్థానమందు శుక్ర సంచారము వలన భాగస్వామిల మధ్య కల్గిన అవాంతరము తొలగిపోవును, అనోన్య దాంపత్యము కల్గును, ఎవరికీ వాగ్దానాలు ఇవ్వవద్దు తరువాత కాలమందు వాటిని నిరవేర్చుట చాలా కష్టతరమగును, శివారాధన మంచిచేయును.

జూలై- సప్తమ స్థానమందు రవి వలన బంధువుల తీరు ఆవేశము తెచ్చి పెట్టును, పనికి ముందు ఒకలాగా పని అయ్యాక మరోకలాగా వ్యవహరించుట వన మనస్సు కలత చెందును, అష్టమ స్థానమందు శుక్రుని వలన అనుకోని ఖర్చులు ఎక్కువగును, వద్దంటే విరోధాలు కొన్ని తప్పవనుకుని ముందుకు సాగుట మీవంతగును, గురు, శనిగ్రహముల బలము బాగుంది కావునా ఎన్ని అవాంతరములు ఎదురైననూ నల్లేరు బండిపై నడకవలే ముందుకు సాగును, ఖర్చులు ఎంత అదుపు చేద్దామనుకున్నా ఇంకనూ పెరిగిపోవును, కానీ గురుబలము వలన ధనమునకు లోటురాదు శుక్రవార నియమాలు బొబ్బర్లు దానం చూయుట మంచిది.

ఆగష్టు- అష్టమ స్థానమందు రవి వలన అన్ని విషయములు ఆచితూచి వ్యవహరించాలి నిమ్మించి మోసము చేయుటకు కొంతమంది కాచుకుని ఉన్నారు, వారిని గుడ్డిగా నమ్మవద్దు, భాగ్యస్థానమందు శుక్ర సంచారము ఇంటా బయట అనుకూల వాతావలరణము కల్గును, షష్ఠమ స్థానమందు కుజుడు కూడా అనుకూలమే కావునా శతృవులు చేయు పిరికిపంద పనికి భయపడవలసిన పనిలేదు ధైర్యముగా నిలబడి ఎదుర్కొన్నచో వారే మధ్యలో పాలాయానం చెందును, ఆదివార నియమాలు గోధుమలు దానము చేయుట మంచిచేయును రవి తప్ప మిగిలిన గ్రహాల అనుకూలత కలదు.

సెప్టెంబరు- భాగ్యస్థానమందు రవి వలన కార్యానుకూలత ఎప్పటి న్నుఒ ఆగిన పనులు ముందుకు సాగును, మీధైర్య సాహసాలను చూసి శతృవులు పైతం నివ్వెరపోవును, అందరూ మిమ్ములను పొగడ్తలతో ముంచెత్తును, దశమస్థానమందు భగస్వామి సలహాలు సూచనలు అమలు చేయుట వలన ఊహించని విజయాలు కల్గును, అన్ని నాకేతెలుసు అనేధోరణి మానుకొనుట మంచిది, ముందు ఇంట్లో వాళ్ళు తరువాతే బయటవాళ్ళు అన్న రకముగా వ్యవహరించుట మంచిది, బయటవాళ్ళు శాశ్వతము కాదు వాళ్ళను ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచుట వలన ఇంట్లో ఆనందము కల్గును.

అక్టోబరు- దశమ స్థానమునందు రవి సంచారము వలన మీపేరు కాదు కదా మీఊహ వచ్చినా శత్రువులు హడిలిపోవును, తృతీయమందు శని వలన కార్యానుకూల కల్గును, సప్తమ స్థానమందు గురుడు వలన ఖర్చులు ఎక్కువైననూ మంచి ఖర్చులు కాబట్టి కంగారు పడవద్దు, సప్తమ స్థానమందు కుజుడు వలన ఆవేశము తగ్గించుకొనుట కార్యసాధకుల లక్షణము, వక్రించిన శుక్రుని వలన ఇంట్లో గృహోపకరణ వస్తువులు, బంగారము నిమిత్తము అధికమొత్తంలో ఖర్చు చేయవలసి వచ్చును, తృతీయ స్థానమందు రాహువు వలన కార్యదీక్ష పెరుగును, అష్టమ కేతువు వలన ప్రయాణాలయందు జాగ్రత్తలు అవసరం

నవంబరు- ఏకాదశ స్థానమందు రవి సంచారము చాలా యోగదాయకము, అష్టమ స్థానమందు కజుడు, గురుడు సంచరించుట వలన భూమి కొనుగోలు విషయములో మోసముకు గురిఅయ్యే సూచనలు కలవు, ఎవరినీ నమ్మి డబ్బు చేతికివ్వవద్దు ఇస్తే తిరిగిరాదు కదా పేచీలూ గోడవలు విరోధాలు మిగులును, నూతన పనులు ప్రారంభమునకు తరువాత మూడు మాసములు అంత అనుకూలముకాదు, ప్రతీ విషయము ఆచి తూచి వ్యవహరించాలి భాగస్వామ్య వ్యాపారాలయందు జాగ్రత్తగా వ్యవహరించాలి లేనిచో మొహమాటాలు పోవును, మంగళ, గురువార నియమాలు పాటించి, కందులు, శనగలు దానము చేయుట మంచది.

డిశంబరు- ద్వాదశస్థానమందు రవి వలన మీ ఆత్మబంధువులు చెప్పుడు మాటలు విని మాకు దూరమగుట మిమ్ములను నిద్రలేకుండా చేయును, ఆలోచనలు పెరిగిపోవును, ఎన్ని సమశ్యలు ఎదురైనా ఆత్మనింద పనికిరాదు ఆవిషయము గుర్తుంచుకోండి, దశమస్థానమందు శుక్రుడు మంచిచేయును ఇంట్లోవారి సహకారము పూర్తిగా లభించును, రాహువు జన్మస్థానమునకు మారుట వలన వైరాగ్యము విసుకు, కోపము ఎక్కువగును, అందరూకలసి మిమ్మలన్ని దూరముపెట్టారు అనే ఆలోచన మానుకోండి. ఎన్ని అవాంతరము వచ్చిననూ రాశ్యాధిపతి అయిన శని బలముగా ఉన్నందున దేనికీ దడవక భయపడవలసిన పనిలేదు

జనవరి- జన్మరవి వలన ఆత్మనింద అంటే మీకు మీరే తిట్టుకుఒనుట జరుగును అది ఎంతమాత్రమూ మంచిదికాదు, జ్వరము ఉష్ణతాపము కల్గును, వక్రించిన కుజుడి వలన పరులతో జాగ్రత్తగా మాట్లాడాలి మీరు అనని మాట అన్నట్లు పుకారు పుట్టెను, గురుడు వలన అధిక ఖర్చులు పెరుగును, ద్వాదశస్థానమందు శుక్రుని వలన వ్యయము చేయవలసి వచ్చును, కేతువు వలన తీర్థయాత్రలు దూరప్రయాణములు చేయుటకు అనుకూల సమయము, ఆదివార నియమాలు పాటించుట ఆదిత్య హృదయం సూర్యారాధన మంచిచేయును.

ఫిబ్రవరి- ద్వితీయ స్థానమందు రవి వలన కొత అనుకూల వాతావరణం ఏర్పడును, జన్మ శుక్రుని వలన భాగస్వామి సహాయ సహకారములతో కిన్ని ముఖ్యమైన పనులు చక్కదిద్దును, ఇంట్లో వారి సహాయ సహకారాలు మీకు ఎల్లవేళలా ఉండును, జన్మరాహు వలన అన్ని విషయములలో ఆచి తూచి వ్యవహరించాలా రాహు శని కన్నా ప్రమాదకారి మీకుతెలియకుడానే క్రూరత్వ ఆలోచనలు ఎక్కువగును అది అధికమించుటకు దైవారాధన హనుమంతుని ఆరాధన మంచిచేయును, ఎవరినీ నమ్మవద్దు డబ్బురీత్యా కొన్ని అవాంతరములు ఎదురైననూ శని బలము వలన సమయమునకు డబ్బు చేతికంది కార్యానుకూలత కల్గును.

మార్చి- తృతీయ రవి వలన హూర్ష్వెభవం సంతరించును, కార్యానుకూలత కల్గును, అన్నింటా మీకు సహాయ సహకారములు కల్గును, మిమ్ములన్ని అనుసరించు వారు మీ సలహాల కోసం మీపై అధికారులు సైతం ఎదురుచూస్తున్నారు, చెప్పుడు మాటలు విని మీకు దూరమైనవారు తప్పు తెలుసుకుని మీకు దగ్గరవును, తద్వారా మీకు ఆనందం రెట్టింపగును, గురుడు సప్తమ స్థానమందు ఉండుట వలన ఆర్థిక పరమైన ఇక్కట్లు తగ్గును, ఇంట్లో శుభకార్య సూచనలు కలవు, బంధువుల రాక వలన ఇట్లో పండుగ వాతావరణము నెలకోందును శనివార నియమాలు చేయుట మినువులు దానము చేయుట రాహుగ్రహ స్తోత్రములుపఠించుట మంచిచేయును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663



కుంభ రాశి ఫలితములు

ధనిష్ఠ 3,4 పా, శతభిషం 1,2,3,4 పా, పూ॥భాద్ర 1,2,3 పా

ఆదాయం-2 వ్యయము-8

రాజపూజ్యం-4 అవమానం-2

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు షష్ఠమస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ సప్తమస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ షష్ఠమస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ ద్వితీయ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి ద్వాదశస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి సప్తమస్థానమైన సింహంలో సంచరించును.

ప్రైగ్రహస్థితి రీత్యా ఈసంవత్సరం గురుడు నవంబరు ననుంచి జనవరి వరకూ సప్తమ స్థానమందు, సుమారు మిగిలిన సంవత్సరము షష్ఠమ స్థానమందు సంచరించును, కావునా మంచి ఖర్చులు చేయవలసి వచ్చును, భూ, గృహయోగము తప్పక కల్గును, ద్వితీయ స్థానమందు శని సంచరించుట వలన ఏలినాటి శని కలదు, ఏలినాటి శని అని భయపడి కంగారు పడవలసిన పనిలేదు కుంభరాశికి శని అధిపతి కావునా శని మంచిచేస్తాడు కానీ చెడుమాత్రము చేయడు, కాకపోతే ఖర్చు మీద ఖర్చు చేయవలసి వచ్చును, డబ్బు కోసం వెతుకులాట సంమయమునకు డబ్బు అందుతుందో లేదో అనే కంగారు చివరికి సమయమునకు డబ్బు అందంతో కార్యానుకూలత ఇత్యాది పరిణామాలు శని వలన కల్గును మంచి ఖర్చు కాబట్టి కంగారుపడవద్దు, ఉగిది లగాయితూ జన్మరాహు దిశంబరు నుండిద్వాదశ స్థానమందు రాహు సంచాఆరము వలన ఆరోగ్య విషయములో తగు జాగ్రత్తలు అవసరము చిన్న పామునైనా పెద్దకర్రతో కొట్టాలి అన్నట్లు, అశ్రద్ధ చేయక ముందు జాగ్రత్తలు తీసుకున్నచో ఔషధసేవనం వలన నిమ్మదించును, ఉగాది నుంచి సప్తమ స్థానమందు దిశంబరు నుంచి షష్ఠమ స్థానమందు కేతు సంచారము కలదు కావునా ఈ సంవత్సరము అంతయూ దూరప్రయాణాలకు, తీర్థయాత్రలకు విదేశీయానమునకు అనుకూల సమయము, విద్యార్థులు అధిక శ్రమనోంది ఉత్తమ ఫలితాలను సాధించును, వ్యవసాయదారులకు మొదటి పంట సామాన్యముగానూ రెండోపంట లధికముగా ఫలించును, ఉద్యోగస్తులకు ద్వితీయార్ధమందు ప్రమోషన్లు కల్గును, కర్షక కార్మికులకు మంచి సమయమని చెప్పవచ్చును, రైస్‌మిల్లు వగైరా యంత్ర పరిశ్రమల వార్కి లాభదాయకముగా ఉండును, మత్స్య, పశు, కోళ్ళ పరిశ్రల వార్కి అనుకోని చిక్కులు ఎదురగును, ముందు జాగ్రత్తలు అవసరము, డాక్టర్లు లాయర్లు యాక్టర్లుకు సామాన్యముగా ఉండును, పిల్ల వ్యాపారులు అధికనిల్వలు పనికావు, వివాహముకాని స్త్రీ పురుషులకు ద్వితీయార్థమందు వివాహము జరుగును, ఈరాశి స్త్రీలకు పురుష సంతానము, ఈరాశి పురుషులకు స్త్రీ సంతానము కల్గును, ఎవరినీ నమ్మి డబ్బు చేతికివ్వవద్దు ఇచ్చినా తిరిగిరాదు కదా పేచీలు గొడవలు కల్గును, ఎవరినీ నమ్మవద్దు చెప్పుడు మాటలు అసలు నమ్మవద్దు మీకళ్ళతో చూసినది మీకళ్ళతో విన్నది మాత్రమే నమ్మండి, నూతన వ్యాపారాలు ఆసంవత్సరము అనుకూలము కాఉదు తప్పని పరిస్థితులలో ద్వితీయార్థమందు కొంత మేలు కల్గును, భాగస్వామ్య వ్యాపారములు ఎట్టి పరిస్థతులలో చేయవద్దు, కొత్తపనులు ప్రారంభమునకు ఆది, మంగళ, బుధవారములు 1,2,9 తారీకులు కలసివస్తాయి వైవారము తేదీలు కలసినా ఇంకనూ మేలు జరుగును, ఈరాశి స్త్రీలకు మనోవాంఛ నెరవేరును, భూషణ ప్రాప్తి కల్గును, **ధనిష్ఠ వారు పగడము, శతభిషం వారు గోమేధికము, పూర్వాభాద్ర వారు కనక పుష్యరాగము** ధరించుట మంచిది, **అదృష్ట సంఖ్య-8** ఈరాశివారు ఈ సంవత్సరము రాహు, శని, గురు గ్రహములకు జప, తర్పణ, హోమాదుల జరిపించుట ఆవారముల నియమాలు పాటించుట వలన పైదోషములు హరించును.

దారుక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- తృతీయ రవి మంచి యోగకారకుడు పనులయందు ముందడ కల్గును, ద్వితీయ కుజుని వలన ఇతరుల విషయములలో ఎక్కువగా జోక్యం చేసుకోకుండుట మంచిది, గురుడు పంచమ స్థానమందు మంచిచేయును ఆర్థికముగా లోటురాదు, ఏలినాటి శని అయిననూ కుంభరాశికి శని అధిపతి కావునా ఎటువంటి ఇబ్బందీ ఉండదు, కాకపోతే జన్మరాహువు వలన ముందు వెనుకా ఆలోచించి అడుగు ముందుకు వేయ్యాలి ఆరోగ్య విషయములో ముందు జాగ్రత్తలు అవసరము, కోపము ఆవేశము అదుపులో ఉంచుకోవాలి శని వారనియమాలు మినువులు నల్ల నువ్వులు దానము చేయుట మంచిది.

మే- చతుర్థస్థానమందు రవి సామాన్యము అన్నీ నాకేతెలుసు అనేధోరణి మానుకుని పెద్దల సలహాలు సూచనలు పాటించట వలన కార్యానుకూలక కల్గును, తృతీయ కుజుని వలన భూసమశ్యలు రాజీమార్గమున మీకు అనుకూలముగా తీరును, పంచమ స్థానమందు శుక్రుడు మంచి చేయును ఇంటా బయటా మీమాటకు ఎదురులేదు అందరూ మీమ్ములను పొగడ్తలతో ముంచెత్తారు, అందరినీ అన్ని విషయములలో గుడ్డిగా నమ్ముట మంచిదికాదు, జన్మరాహువు వలన మిమ్ములను మీరే తిట్టుకొనుట మానుకోవాలి, శనివార నియమాలు శని రాహు గ్రహముల ఆరాధనలు మరువవద్దు.

జూన్- పంచమస్థానమందు రవి వలన శారీరక అనారోగ్యము కాన్నా మానసిక అనారోగ్యము కల్గును, మీకు ఆత్మసచివులయిన కొందరు చెపుడు మాటలు విని మీకుదూరమగుట మానసికముగా కృంగదీయును, షష్ఠమస్థానమందు గురుడు మారుట వలన ఆర్థికముగా చాలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, అప్పు ఇవ్వటం లేదా పెట్టుబడులు పెట్టుట, హామీ సంతకాలు చేయుట ఇత్యాది ఆర్థిక పరమైన కార్యాలకు కొంకాలము దూరముగా ఉండుట వలన మనశ్శాంతి కల్గును, షష్ఠమస్థానమందు శుక్రుడు కూడా చేరుట వలన స్త్రీలతో వాదనలు గోడవలు దిగరాదు వాదించినా ఏమీ ప్రయోజనములు ఉండవు.

జూలై- షష్ఠమ స్థానమందు రవి యోగకారకుడు పనులయందు కదలిక ప్రారంభమగును, సప్తమ స్థానమందు శుక్రుడు అన్యోన్య దాంపత్యం కల్గును, అనుకున్న పనలు అనుకున్నట్లు పూర్తగును, శని, గురుడు, రాహు సంచారము బాగోలేదు కనుక ప్రతీ విషయమునూ ఒకటికి రెండు సార్లు ఆలోచించి ఆచితూచి ముందడుగు వేయ్యాలి, శత్రువులు చాపకింద నీరువలె వ్యవహరిస్తారు పైకి ఒకలాగా లోపల ఒకలాగా వ్యవహరిస్తారు, వారిని నమ్మిమోసపోవద్దు శనివార నియమాలు మానవద్దు శనిని ఆరాధిస్తే ఆయనకంటే మంచి ఇంకెవరూ చేయ్యలేరేమో అన్నట్లు అనుగ్రహిస్తాడు, తరచూ నువ్వులు దానము మంచిది.

ఆగష్టు- సప్తమ స్థానమందు రవి వలన ఆవేశము అదుపులో ఉంచుకోనుట మంచిది, ఆవేశము ఉన్నచోట ఆలోచన ఉండదు, అనుకున్న పనులయందు శ్రద్ధ తగ్గకూడదు, ఎంత ఉన్నా ఎదో తెలియని అశాంతి మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంది, ఆత్మ బుద్ధి శుఖంచైవా అన్నట్లుగా మీమనస్సుకు తోచిన విధముగా ముందు వెళ్ళుట వలన విజయము సాధించగలుగుతారు, అష్టమ స్థానమందు శుక్రుడు వలన స్త్రీల విషయములో చాలా జాగ్రత్తగా వ్యవహరించుట మంచిది, స్త్రీలతో విరోధములు వచ్చు సూచనలు కలవు, మనసు ఒకచోట మనిషి ఒకచోట అన్నట్లు ఉండును, ఆలోచనలు ఎక్కుకవగుట వలన నిద్ర కరువగును.

సెప్టెంబరు- అష్టమస్థానమందు రవి, షష్ఠమ స్థానమందు గురుడు, ద్వితీయ స్థానమందు శని, జన్మస్థానమందు రాహువు సంచారముకలడు, ప్రైగ్రహస్థితి రీత్యా ఈనెల గ్రహానుకూలత తక్కువగా ఉన్నది కావునా కొత్తపుల ప్రారంభమునకు మంచి సమయము కాదు, పెద్దవారి సహాయము సలహాలను పాటించుట వలన కొన్నింట మంచి జరుగును, వారి విలువైన సలహాలను పెడచెవిన పెట్టవద్దు బద్ధకము వీడి కార్యసాధకులు కావాలి, గ్రహబలము అసనుకూలించక పోయినా మీకు దైవబలము మొండుగా గలదు అని గుర్తుంచుకోండి, ఆంజేయ ఆరాధన చేయుట వలన అవాంతరములు అన్నీ కొట్టుకుపోవును,

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

అక్టోబరు- భాగ్యస్థానమందు రవి సంచారము చాలా యోగదాయకము గత కోతకాలము నుండి వెనుక పడిన పనులు ముందుకు కదులును, మిమ్ములను అపార్థము చేసుకుని దూరమైన కొందరు మీకు దగ్గరగును, తద్వారా మీకు మనశ్శాంతి కల్గును, వక్రించిన శుక్రుడు వలన ఇంట్లో ఆడువారి నిమిత్తం ఎక్కువ మొత్తములో ధనము ఖర్చు చేయవలసి వచ్చును, ఇష్టములేకున్న కొన్ని తప్పవు, మంచి ఖర్చు కావునా కంగారు పడవలసిన అవసరం లేదు, శని వలన బద్ధకము మొండి తనము ఎక్కువగును, మిమ్ములను ఎదురుగా ఏమీ అనరుగానీ పక్కపక్కల్న విమర్శించువారు ఎక్కువగును, అవిఅన్నీ పట్టించుకోవద్దు.

నవంబరు- దశమస్థానమందు రవి చాలా మంచిది, అధికారము దక్కును, అందరూ మిమ్ములను పొగడ్తలతో ముంచెత్తుతారు, అనుకున్న పనులేకాక అనుకోని పనులుకూడా పూర్తగును, గురుడు కూడా సప్తమ స్థానమందు మారుట వలన ధనరీత్యా కల్గు కొన్ని ఇక్కట్లు తీరును, రావు అనుకున్న మొండి బాకీలు వసూలగును, కానీ వక్రించిన శుక్రుడు అష్టమస్థానమందు సంచరించుట వలన ఇంట్లో కొన్ని కొత్త చిక్కులు సమశ్యలు ఎదురగును, జాతకమునకు గురుబలము తోగవుట వలన త్వరగానే పరిష్కార మార్గము దొరుకును, ప్రస్తుతము వాదనలకు దిగవద్దు, శుక్రవార నియమాలు మేలెచేయును.

డిశంబరు- ఏకాదశమందు రవివల్ల మీరు పట్టిందల్లా బంగారమగును, మిమ్మల్ని అనుసరించువారు ఎక్కువగును, మీపై అధికారులు కూడా మీ సలహాలు సూచనలు కొరకూ వేచియుండును, ఈసమయములో శత్రువులు సైతం సహయార్థం మీవద్దకు వచ్చును, పాత విషయాలను మనస్సులో ఉంచుకోక వారికి తోచిన సహాయము చేయుట మంచిది, తద్వారా శత్రుత్వం నశిస్తుంది, భవిషత్తులో మీకు వారితో సహాయము ఉండునని మరువవద్దు, భాగ్యస్థానమందు శుక్రుడు యోగకారకుడు ఇంట్లో అందరూ మిమ్మల్ని అర్థంచేసుకుంటారు, రాహువు కూడా జన్మస్థానముండీ ద్వాదశస్థాన చలనం కొద్దిలో కొద్దిగా మేలు అన్నట్లుండును

జనవరి- ద్వాదశస్థానమందు రవి సచారము వలన ఎదరినీ గుడ్డిగా నమ్మవద్దు వారుచేయు తప్పులను మీపైతోయ్యుటకు ప్రయత్నములు జరుగుతున్నవి, ఈసమయములో మీద్వారా లోగడ సహాయము పొందినవారి సహాయముతో అవిమీరు ముందుగానే తెలుసుకుని వాళ్ళకి గట్టి సమాధానము చెప్పుట వలన వాళ్ళు మళ్ళీ మీజోలుకి వచ్చుటకు భయపడును, గురుడు వక్రించి ఉండుట వలన ఖర్చులను అదుపు చేయ్యలేరు, కాని ఎవరికీ అప్పు మాత్రము ఇవ్వవద్దు, ఉద్యోగాల పేరుతో డబ్బుఇచ్చి మోసపోకండి, ఆర్థికముగా చాలా జాగ్రత్తగా వ్యవహరించి, దశమస్థానమందు శుక్రుని వలన భాగస్వామి సకహకారము కలదు.

ఫిబ్రవరి- జన్మరవి వలన ఆత్మనింద చేయుట మంచిది కాదు, జ్వరము ఉష్ణతాపము కల్గును, ఆవేశము తగించుకొనుట మంచిది, ఆవేశము ఉన్నచోట ఆలోచన నశించును, వక్రించిన కుజుని వలన మీచుట్టూ ఉన్నవారు పాత విషయములు ఎత్తి మిమ్ములను రెచ్చకొట్టి వాళ్ళు ప్రతిఫలం పొందుటకు ప్రయత్నించు, వాళ్ళకు ఆ అవకాశం ఇవ్వవద్దు, గ్రహస్థితి అనుకూలముగా లేనప్పుడు తగ్గుట పరాజయముకాదు అవి వివేకుల లక్షణము ఈసమయములో మీ ప్రవర్తన వాళ్ళు ఊహించన విధంగా లేకపోవుట వలన మీ శత్రువులు నివ్వెర పోయి పదిమందిలో తలెత్తుకోలేకుండును.

మార్చి- ద్వితీయ స్థానమందు రవి సామాన్యముగా ఉండును, శనితో కలయుట వలన మీకన్నా చిన్న అధికారుల సహాయములు కోరవలసి వచ్చును, కార్యసాధన విషయములో ఇవన్నీ పటింట్టంచుకోకూడదు, షష్ఠమ స్థానమందు కుజుడు వలన అనుకున్న పనులు విజయము సాధించును, భూమి, కోర్టు తగాదాలు మొదలయిన విషయములో మీకు అనుకూలముగా తీర్పువచ్చును, జన్మస్థానమందు శుక్రుని వలన భాగస్వామి యొక్క సహాయ సహకారములు పూర్తిగా దక్కును, వాళ్ళసూచనలు పాటించుట వలన కొన్నివిషయములు గట్టెక్కును, గురు, శనివార నియమాలు మంచిచేయును.



మీన రాశి ఫలితములు

పూ॥భాద్ర 4పా, ఉత్తరాభాద్ర 1,2,3,4 పా, రేవతి 1,2,3,4 పా

ఆదాయం-14 వ్యయము-11

రాజపూజ్యం-7 అవమానం-2

ఈరాశి వార్కి గురుడు 1-6-2026 నుండి గురుడు పంచమస్థానమందు తదుపరి 31-10-2026 నుంచి 24-1-2027 వరకూ షష్ఠమస్థానమందు తదుపరి సంవత్సరాది వరకూ పంచమస్థానమైన కర్కాటకరాశిలో సంచరించును, శని ఈసంవత్సరాంతమూ జన్మ స్థానమందు సంచరించును, రాహువు 5-12-226 నుండి ఏకాదశస్థానమైన మకరరాశిలో సంచరించును, కేతువు 5-12-2026 నుంచి పంచమస్థానమైన సింహంలో సంచరించును.

పైగ్రహస్థితి రీత్యా మధ్య మూడుమాసాలు అనగా నవంబరు నుండీ జనవరి వరకూ మాత్రమే గురుబలము లేదు మిగిలిన సంవత్సరమంతయూ గురుబలము మెండుగా గలదు, కావున కొత్తపనుల ప్రారంభమునకు ఈమూడుమాసములు వలిలి మిగిలిన మాసములయందు ముందుకు వెళ్ళవచ్చును, శని జన్మస్థానమందు సంచరించుట వలన ఏలినాటి శని ప్రభావము ఉన్ననూ రాశ్యాధిపతి గురుడు వలన శని వల్ల ఎటువంటి ఇబ్బందులు రావు, రాహువు ద్వాదశస్థానమందు సంచరించును, డిశంబరు తరువాత ఏకాశ స్థానముకు మారుట శభదాయకము అని చెప్పవచ్చును, కేతువు షష్ఠమ స్థానమందు డిశంబరు నుండి పంచమ స్థానమందు మారును ఈ సంవత్సరము అంతయూ కేతుగ్రహ అనుకూలము కల్గుట వలన దూరప్రణాలు, విదేశీయానము, తీర్థయాత్రలు మొదలయైనవి ఫలించును చిన్న పిల్లల మనస్తత్వం పోయి జ్ఞానము కల్గును, వివాహముకాని స్త్రీ పురుషులకు ప్రధమార్ధమందు వివాహయోగము కలదు, ఈరాశి స్త్రీలకు స్త్రీ సంతానము, ఈరాశి పురుషులకు పురుష సంతానప్రాప్తి కల్గును, విద్యార్థులు అధికశాతముతో ఉత్తీర్ణత సాధించును, ఉద్యోగులకు ప్రమోషన్లు కల్గును, వ్యవసాయ దారులకు రెడుపంటలయందు లాభము కల్గును, కర్షక కార్మికులకు దేనికిలోటులేదు అన్నట్లుండును, రైస్ మిల్లు వగైరా యంత్రపరిశ్రల వార్కి అధికలాభాలు కల్గును, నిల్వ వ్యాపారులకు ఆశించిన లాభాలు కల్గును, డాక్టర్లు లాయర్లు యాక్టర్లుకు అనుకూల పవనములు వీచును,లెవరూకూడా ఏలినాటి జన్మ శని అని భయపడకండి శని ఎంత కఠినుడొ, ఆయనను ఆరాధించిన అలాగే శనివార నియమాలు పాటించి నల్ల నువ్వులదానములు తైలాభిషేకములు చేయుట ఇత్యాది శని ఆరాధనలు చేయుట వలన ఆయనకంటే కోరికలు తీర్చువారు మరొకరులేరు అన్నట్లు శని ప్రవర్తించును, అందువలన ఈ సంవత్సరమంతయూ శని ఆరాధనలు మరువవద్దు, ఆర్థికముగా ఖర్చులు ఎక్కువగును మంచిఖర్చులు అగుట వలన కంగారు పడకండి, భూగృహయోగము కల్గును, అన్ని రకముల వ్యాపారాలు లాభిస్తాయి, విశేషముగా ఇనుము వ్యాపారాలు చేయువారు అధిక లాభాలను పొందుతారు, ధనము విషయములో చాలా జాగ్రత్తగా ఉండాలి, నమ్మించి మోసము చేయువారు మీకు దగ్గరగును, ఒకరకముగా మీమంచి కోరేవారిని పైతం పక్కనపెట్టి వారి మాటలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చును, అలా జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుట మంచిది, డబ్బు ఎవరికీ అప్పుగా ఇవ్వవద్దు ఇచ్చినా తిరిగి రాదుకదా పేచీలు గొడవలు మిగులును, ఈసం॥రము మీకు కొత్తపనుల ప్రారంభమునకు 3,5,7,9 తేదీలు ఆది, సోమ, మంగళ, బుధవారములు మంచివి, పై వారములు తేదీలు కలసినా మరింత మేలుచేయును, ఈరాశి స్త్రీలకు మనోవాంఛ నెరవేరును, భూషణ ప్రాప్తి కల్గును, సంతానము సౌభాగ్యము కల్గును, **పూర్వాభాద్ర వారు కనక పుష్యరాగము, ఉత్తరాభాద్ర వారు కాకి నీలము, రేవతి వారు జాతి పచ్చ** ధరించుట మంచిది **అదృష్ట సంఖ్య-3** శని, రాహు గ్రహములకు జప పర్వణ హోమాదు జరిపించుట మంచిది.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

ఏప్రియల్- ద్వితీయ స్థానమందు రవి సామాన్యము ఇతరులమాటలను నమ్మవద్దు మీఆత్మ సాక్షి భోధన ప్రకారము ముందుకు సాగుట వలన అవదు అనుకున్న పనులు కూడా పూర్తగును, జన్మస్థానమందు కుజుడు వలన ఆవేశము పనికిరాదు ఆవేశము ఉన్నచోట జ్ఞానము నశించును, ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడుట మంచిదికాదు, మీరుఅన్న దానికి ఒకటికి పది కల్పించి ప్రచారము చేయువారు మీచుట్టూ ఉన్నరని గ్రహించండి, 19వ తేదీన శుక్రుడు తృతీయ స్థానమందు సంచరించుట వలన స్త్రీవిరోధాలు కల్గును, వారితో ఎక్కుగా వాదనలు వద్దు చిన్న చిన్న మాటలుకూడా తారాస్థాయికి చేరు ప్రమాదమున్నది.

మే- తృతీయ స్థానమందు రవి యోగకారకుడు అనుకున్న పనులు పూర్తి చేయుటలో మీకుమీరేసాటి అన్నట్లుండును, అన్నింటా మీదే పైచేయ్యి అగును, శని వల్ల బద్దకము కల్గును చేద్దాములే చూద్దాములే అంటే సమయము మీకోసం ఆగదు, ధైర్యముగా ముందుకు సాగుట మంచిది, ఇటువంటి సమయములో మీధైర్యము సాహసోపేత నిర్ణయాలను చూసి శత్రువులు సైతం మీజోలికి వచ్చుటకు భయపడను, ద్వితీయ స్థానమందు కుజుడు వలన శత్రువులు మిమ్మల్ని రెచ్చకొట్టి తద్వారా వాళ్ళు లాభపడుటకు చేయు ప్రయత్నములు జరుగుతున్నవి కావునా శాంతముగా ఉండుట మంచిది.

జూన్- చతుర్థస్థానమందు రవి సామాన్యము ఈ సమయములో ఇంట్లో పెద్దల లహాలను తూచ తప్పక పాటించినా విజయము సిద్ధించును, తృతీయ కుజుడు వలన భూమి కొనుగోలు విషయములో చేయు ప్రణాళికలు విజయవంతమగును, తగాదాలు, కోర్టు తీర్పులు రాజీ మార్గమున మీకు అనుకూలముగా మారును, సంతాన ప్రాప్తి కల్గును, ఇంట్లో శుభకార్య సూచనలు కలవు బంధువుల రాక వలన ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందును, పంచమస్థానమందు శుక్రుడు కూడా ప్రవేశించును, శుభగ్రహ కలయిన మరింత శోభాయమానముగా ఉండును, ఆర్థికముగా దేనికీ లోటులేదు అన్నట్లుండును.

జూలై- పంచమ స్థానమందు రవి సంచారము వలన ఆరోగ్య విషయములో ముందు జాగ్రత్తలు అవసరము జ్వరము వగైరా ఉష్ణతాపము కల్గును ఔషదసేవనం వలన నిమ్మదించును, తృతీయ స్థానమందు కుజుడు యోగకారకుడు భూమికొనుగోలు విషయములో చేయు ప్రయత్నములు సఫలీకృతమగును, పంచమ స్థానమందు గురుడు, మారుట వలన సంతాన యోగము కల్గును,శుక్రుడు షష్ఠమస్థానమందు ఉండుట వలన స్త్రీలతో విరోధాలు వచ్చు సూచనలు కలవు, ఏలినాటి శని ప్రభావము వలన బద్ధకము అతినిద్ర కల్గును, శని, శుక్రవార నియమాలు చేసినచో ఆదోషము హరించును,

ఆగష్టు- షష్ఠమ స్థానమందు రవి యోగకారకుడు అనుకున్న పనులే కాక అనుకోని పనులు కూడా పూర్తగును, అందరు మిమ్ములను పొగడ్తలతో ముంచెత్తుతారు, చతుర్థస్థానమందు కుజుడు సామాన్యముగా ఉండును, అందరితోనూ అన్ని విషయాలు చర్చించుట మంచిదికాదు,సప్తమస్థానమందు శుక్రుడు వలన ఇంట్లో వారి సహకారము మెండుగా కలదు శత్రువులు చాపకింద నీరువలె వ్యవహరిస్తున్నారు జాగ్రత్త అన్ని విధాలా ముందు జాగ్రత్త చర్యలు అవసరము ఎవరినీ నమ్మి డబ్బు చేతికివ్వవద్దు, శనివార నియమాలు నువ్వుల దానము మేలు చేయును.

సెప్టెంబరు- సప్తమ స్థానమందు రవి ఆవేశము కల్గును ఈసమయములో ఆవేశపడి ఇప్పటి వరకూ పడిన కష్టము వృధాచేసుకోవద్దు, మీగుట్టు తెలుసుకుని మీమీద బురద జల్లుటకు శత్రువులు చేయు పన్నాగములు ముందుకు సాగవు, వాటిని ముందుగానే తెలుకుని తిప్పికొట్టినా మళ్ళీవాళ్ళు మీజోలు తీయ్యుటకు భయపడతారు, పంచస్థానమందు కుజుడు సామాన్యము అష్టమ స్థానమందు శుక్ర సంచారము వలన స్త్రీల విషయములో కడు జాగ్రత్తగా వ్యవహరించాలి వివాదాలకు తావుతీయ్యవద్దు వాదనలకు అవకాశమివ్వద్దు, శని, శుక్రవారములు బొబ్బర్లు నువ్వులు దానము మేలు చేయును.

అక్టోబరు– అష్టమ స్థానమందు రవి వలన కొద్దిపాటి చిక్కులు ఎదురైననూ వెంటనే సమసిపోవును, ఆలోచనలు ఎక్కువగును, నమ్ముకున్న వారు పైకి ఒకలాగా లోపల మరోలా ప్రవర్తించుట వలన మనసు కలత చెందును, వక్రించిన శుక్రుని వలన ఇల్లో ఆడువారి నిమిత్తము అధిక మొత్తములో ధనము ఖర్చు చేయవలసి వచ్చును, మంచి ఖర్చులే కాబట్టి కంగారు పడక్కర్లేదు, ఎవరితోనూ ఇంట్లో విషయములు చర్చించక పోవుట మంచిది వాళ్ళు ఒకటికి పది జోడించి తప్పుగా ప్రచారము చేయును, చేతులు కాలాకా ఆకులు పట్టుకున్న లాభంలేదు అప్పుడు భాధపడి ప్రయోజనము లేదు అందువల్ల అవసరమునకు మించి ఎవరితోనూ చనుగా ప్రవర్తించుట మంచిదికాదు.

నవంబరు– భాగ్య స్థానమందు రవి సంచారము మళ్ళీ పూర్వ వైభవము సంతరించును, మిమ్ములను అపార్థము చేసుకుని మీకు దూరమైన వాళ్ళు మళ్ళీమీకు దగ్గరగును తద్వారా మీకు ఆనందము మనశ్శాంతి కల్గును, గురుడు షష్ఠమ స్థానమునకు మారుట వలన ఆర్థికముగా పలు జాగ్రత్తలు తీసుకోవాలి డబ్బు విషయములో ఎవ్వరినీ నమ్మవద్దు అప్పు అస్సలు ఇవ్వవద్దు నూతన వ్యాపారాలకు పెట్టుబడులకు సంచి సమయముకాదు, సప్తమ శుక్రుని వలన అనులయందు జాఫ్యములేదు, దైవారాధన మాత్రము మరువవద్దు కొన్ని సందర్భాలలో గ్రహబలము బాగోపోయినా దైవబలముతో ముందుకుసాగును

డిశంబరు– దశమ స్థానమందు రవి వలన మీరువేయు ప్రణాళికలు మీరుచేయు కార్యక్రమాలు శత్రువులకు ఊహకు కుడా అందకుండును, అధికారము దక్కును, అందరూ మీసహాయము కోరును, మిమ్ములను అనుసరించుటకు ముందుకు వచ్చును, అష్టమ స్థానమందు శుక్రుడు వలన స్త్రీలో విరోధాలు వచ్చును, రాహుదోషము తోలగినది, ద్వాదశ స్థానము నుండీ ఏకాదశస్థానమందు రాహువు మారుట వలన మీ జీవితం గ్రహణము విడిన పున్నమి చంద్రుడిలా ప్రకాశించును, కేతువు పంచమ స్థానమందు మాఆరుట వలన సంతానముకు దూర ప్రయాణాలు సూచనలు కల్గును, శుక్రవార నియమాలు మంచిది.

జనవరి– ఏకాదశమందు రవి బలము ప్రత్యేకించి చెప్పక్కర్లేదు, అందరూ మిమ్ములను పొగడ్తలతో ముంచెత్తుతారు, మీమాటకు కానీ మీరుచేయు పనులకు ఎదురులేదు అన్నట్లుండును, ఇంటాబయట ప్రశాంత వాతావరణం ఉండును, వక్రించిన కుజుని వలన ఎవరి వద్దా పాత విషయములు ఎత్తవద్దు అవి చిలికి చిలికి గాలివానగా మారు సూచనలు కలవు, బాగ్యస్థానమందు శుక్రుడు వలన అలంకార ప్రాప్తి మృష్టాన్న భోజనము కల్గును, శని తప్ప మిగిలిన గ్రహముల అనుకూలత కలదు, మీనరాశి అధిపతి గురుడేకావునా గురుడు ఎక్కడున్ననూ ఈరాశి వార్కి అపకారము చేయ్యడు ఆర్థికముగా లోటురాదు

ఫిబ్రవరి– ద్వాదశ స్థానమందు రవి వలన ధైర్యముగా సాహసోపేతమైన కొన్ని నిర్ణయాలను తీసుకోవలసి వచ్చును, ఏకాదశమందు శుక్రుడు పూర్ణ శుభుడు ఇంట్లో శుభకార్య సూచనలు కలవు బంధువుల రాక వలన ఇంట్లో పండుగ వాతావరణము నెలకొందును, మంత్రానుష్ఠానం పూజా, ధైర సంభందిత కార్యక్రమాలలో తరచూ పాల్గోంటారు తద్వారా మనస్సు ప్రశాంతత కల్గును, అలి–సర్వత్ర–జయేత్ అన్నట్లుగా అవసరమునకు మించి ఎవరితోనూ మాట్లాడవద్దు వేళాకోళాలు అస్సలోదు అవి శృతిమించును జాత్ర,

మార్చి– జన్మరవి శని కలయిక మంచిదికాదు, ఆసమయములో నూతన పనులు ప్రారంభముఉ చేయుట మంచిదికాదు, పంచమ స్థానమందు గురుడు వలన సంతాన యోగము కల్గును, పిల్లలు సాధించిన ఘనతకు ఆనందము కల్గును, ఏకాదశమందు రాహువు వలన జ్ఞానము పెరుగును, ద్వాదశ స్థానమందు శుక్రుడు సంచారము వలన ఆస్థానము వ్యయ స్థానము కావునా గృహోపకణ వస్తువుల బంగారము కొనుటకు కొంత ధనము ఖర్చుచేయవలసి వచ్చును, పంచమ స్థానమందు కుజుడు సామాన్యము అనుకున్న పనులు సకాలమందు పూర్తగును, మిమ్ములను ఆకాశానికి ఎత్తువారు ఎక్కువగును, అన్నింట భగవతారాధన, శని గ్రహ ఆరాధన మీము మేలు చేయును.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

శరీరముపై బల్లి, తొండ పడినచో కలుగు శుభాశుభములు

పురుషులకు	స్త్రీలకు
తలమీద-తగవులు, నడినెత్తిన-మృత్యువు ముఖము-బంధుదర్శనము ఎడమకన్ను-అవమానము, కుడికన్ను-ఓడిపోవుట, నుదురు-వైరాగ్యము, ఎడమచెవి-వర్తకలోభము, కుడిచెవి- చెడువార్తలు వినుట, పైపెదవి-తగవులు, క్రిందిపెదవి-వస్త్రలాభము, నోటిమీద-రోగప్రాప్తి కుడిభుజము-ఆరోగ్యము ఎడమభుజం-స్త్రీసౌఖ్యం మణికట్టు-ఆభరణప్రాప్తి మోచెయ్యి-ధనహాని వ్రేళ్ళమీద-మిత్రులరాక మోకాళ్ళు-వామనలాభం తొడలపై-వస్త్రనాశనము పాదాలవెనుక-ప్రయాణము పిక్కలు-సుఖము వృషణములు-చోరభయము లింగము-దరిద్రము	తలమీద-మరణము కొప్పుమీద-రోగభయము ఎడమకన్ను-దాంపత్యసుఖము కుడికన్ను-మనోవ్యధ,నష్టము, స్థనములు-పుత్రులకుఅరిష్టము కుడిచెవి-ఆర్థికపుష్టి, ఎడమచెవి-ధననష్టము పైపెదవి-ధనవ్యయము క్రిందిపెదవి-ధనలాభము రెండుపెదవులు-కష్టములు వీపు-దుర్వార్త గోళ్ళు-తగవులు కుడిచెయ్యి-ధనలాభము ఎడమచెయ్యి-మనోవ్యధ వ్రేళ్ళు-ఆభరణప్రాప్తి కుడిభుజము-సుఖసంసారం ఎడమభుజం-పురుషసౌఖ్యము తొడలు-వ్యభిచారము చీలమండలు-కష్టము కాళ్ళు-శత్రునాశనము కాలివేళ్ళు-పుత్రలాభము

గమనిక:- శరీరము పై బల్లి ఎక్కడ పడినను వెంటనే శిరస్సు స్నానముచేసి మూనె. ఆముదం నెయ్యి కలిపి దీపం పెట్టి ఉప్పు నైవేద్యము పెట్టి మీ ఇష్టదైవాన్ని ప్రార్థించవలెను. బల్లి తలమీద నుండి క్రిందకు దిగిన హాని క్రిందనుండి పైకి ప్రాకి వెంటనే దిగినను మంచిది.

ప్రయాణమునకు ఆనందాది యోగములు



ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	యోగం	రోజు	ఫలితము
అశ్వ	మృగ	ఆశ్రేష	హస్త	అనూ	ఉషా	శత	ఆనంద	15	కార్యసిద్ధి
భర	ఆర్ద్ర	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూభా	కాలదండ	27	కార్యసిద్ధి
కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	ధూమ్ర	8	ధననష్టం
రోహి	పుష్య	ఉత్త	విశా	పూషా	ధని	రేవ	ధాత్రి	4	కార్యసిద్ధి
మృగ	ఆశ్రేష	హస్త	అనూ	ఉషా	శత	అశ్వ	సౌమ్య	30	సర్వసౌఖ్యం
ఆర్ద్ర	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూభా	భర	ద్వాంక్ష	5	కార్యహాని
పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	ధ్వజ	10	కార్యసిద్ధి
పుష్య	ఉత్తర	విశాఖ	పూషా	ధని	రేవ	రోహి	శ్రీవత్స	3	లాభం
ఆశ్రే	హస్త	అనూ	ఉషా	శత	అశ్వ	మృగ	వజ్ర	2	కార్యహాని
మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూభా	భర	ఆర్ద్ర	ముద్గర	1	కలహం
పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	పున	ఛత్ర	3	స్త్రీలాభం
ఉత్త	విశాఖ	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	మిత్ర	5	మిత్రలాభం
హస్త	అనూ	ఉషా	శత	అశ్వ	మృగ	ఆశ్రే	మానస	2	కార్యలాభం
చిత్త	జ్యేష్ఠ	అభి	పూభా	భర	ఆర్ద్ర	మఖ	పద్మ	1	ఐశ్వర్యప్రదం
స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	లంబ	3	కష్టనష్టం
విశా	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్త	ఉత్పాత	4	ద్రవ్యనాశనం
అనూ	ఉషా	శత	అశ్వ	మృగ	ఆశ్రే	హస్త	మృత్యు	10	మృత్యుప్రదం
జ్యేష్ఠ	అభి	పూభా	భర	ఆర్ద్ర	మఖ	చిత్త	కాల	5	అవమానం
మూల	శ్రవణ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	సిద్ధి	7	కార్యసిద్ధి
పూషా	ధనిష్ట	రేవ	రోహి	పుష్య	ఉత్త	విశా	శుభయోగం	6	శ్రీఘ్రకార్యసిద్ధి
ఉషా	శత	అశ్వ	మృగ	ఆశ్రే	హస్త	అనూ	అమృత	2	కార్యసిద్ధి
అభి	పూభా	భర	ఆర్ద్ర	మఖ	చిత్త	జ్యేష్ఠ	ముసల	8	దు:ఖం
శ్రవ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	గదా	40	కార్యహాని
ధనిష్ట	రేవతి	రోహి	పుష్య	ఉత్త	విశా	పూషా	మాతంగ	2	అశ్వలాభం
శత	అశ్వని	మృగ	ఆశ్రే	హస్త	అనూ	ఉషా	రాక్షస	9	మిత్రకలహం
పూభా	భరణి	ఆర్ద్ర	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	చర	8	దుర్వార్తలు
ఉభా	కృత్తిక	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	సిద్ధి	3	మిత్రఫలము
రేవతి	రోహి	పుష్య	ఉత్త	విశా	పూషా	ధని	వర్ధమాన	10	ఉత్తమము

గమనిక- గదాయోగము ప్రారంభమైన 24 ని॥లు, కాల, ముసల ములకు ప్రారంభమైన 48 ని॥లు, పద్మా, లంబన యోగములకు మొదటి 1 గం॥ 36 ని॥లు, ధ్వాంక్ష, వజ్ర, ముద్గర యోగములకు మొదటి 2 గం॥ విడువ వలెను.
రాక్షస, మృత్యు, ఉత్పాద యోగములు ఎప్పుడూ వాడరాదు.

దారముక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

అమృతాది యోగములు

నక్షత్రం	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
అశ్వని	సిద్ధ	సిద్ధ	అసి	మర	అమృ	అమృ	సిద్ధ
భరణి	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
కృత్తిక	సిద్ధ	మర	సిద్ధ	అమృ	మర	సిద్ధ	అమృ
రోహిణి	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	ఉత్పా	సిద్ధ	అమృ
మృగశిర	సిద్ధ	అసి	సిద్ధ	సిద్ధ	మర	సిద్ధ	సిద్ధ
ఆరుద్ర	సిద్ధ	సిద్ధ	మర	సిద్ధ	మర	మర	సిద్ధ
పునర్వసు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ
పుష్యమి	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అసి	సిద్ధ	సిద్ధ
ఆశ్లేష	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మర	మర
మఖ	మర	మర	సిద్ధ	సిద్ధ	అమృ	మర	అమృ
పుబ్బ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
ఉత్తర	అమృ	సిద్ధ	అమృ	అమృ	మర	సిద్ధ	ఉత్పా
హస్త	అమృ	సిద్ధ	సిద్ధ	మర	సిద్ధ	అమృ	మర
చిత్త	సిద్ధ	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మర
స్వాతి	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	అమృ
విశాఖ	మర	మర	మర	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
అనూ	మర	సిద్ధ	అసి	అసి	సిద్ధ	సిద్ధ	సిద్ధ
జ్యేష్ఠ	మర	సిద్ధ	ఉత్పా	సిద్ధ	ప్రబ	మర	సిద్ధ
మూల	అమృ	సిద్ధ	అమృ	మర	సిద్ధ	అమృ	సిద్ధ
పూ.షా	సిద్ధ	ఉత్పా	సిద్ధ	అమృ	సిద్ధ	ప్రబ	సిద్ధ
ఉ.షా	అమృ	మర	ప్రబ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శ్రవణం	అమృ	అమృ	అమృ	సిద్ధ	సిద్ధ	మర	సిద్ధ
ధనిష్ట	మర	సిద్ధ	సిద్ధ	ప్రజ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శతభషం	సిద్ధ	సిద్ధ	మర	అసి	మర	సిద్ధ	అమృ
పూ.భా	సిద్ధ	మర	మర	అమృ	సిద్ధ	సిద్ధ	మర
ఉ.భా	అమృ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మర
రేవతి	అమృ	సిద్ధ	సిద్ధ	ఉత్పా	సిద్ధ	ఉత్పా	ప్రబ

అమృ = అమృతయోగము	ఉత్పా=ఉత్పాతయోగము
సిద్ధ =సిద్ధయోగము	మరణ =మరణయోగము
అసి=అమృతసిద్ధయోగము	ప్రబ=ప్రబలారిష్టము

గ్రహ గతుల వివరములు

రవి, చంద్రులకు వక్రగతి ఎప్పుడు ఉండదు. రాహు, కేతువులకు ఎల్లప్పుడు వక్రగతి మాత్రమే ఉండును. మిగిలిన కుజాది పంచగ్రహములు అనగా కుజుడు,బుధుడు,గురుడు,శుక్రుడు,శని,ఈ గ్రహాలకు8రకాలస్థితులు కల్గుచుండును,అవి1వక్రము,2అతిచారము,3స్తంభన4అస్తం గత్వము, 5సమాగమం, 6యుద్ధం, 7రాశ్యాంతత్వము, 8గ్రహసంబంధత్రయము.పాపగ్రహ వక్రము అశుభమనియు శుభగ్రహవక్రము మంచిదనియు గర్గపరాశరమునులు చెప్పిరి. మరియు వక్ర, అతివక్రము కుటిల గతులలో ఒకటి గల గ్రహము చెరుపుకు సమర్థులు. పంచాగంలో గ్రహ సంచారము చూసినపుడు ఇట్టి విషయాలను పరిశీలించుకొనవలెను.

1.వక్రము: గ్రహములు తాము సంచరించు రాశినుండి లేదా నక్షత్రమునుండి వెనుక రాశికి లేదా వెనుక నక్షత్రానికిపోవుటను వక్రము అందురు.రవికి 6వ రాశియందున్న గ్రహమునకు వక్రగతి కల్గును.రవికి 7-8 రాశులందున్న గ్రహాలకుఅతివక్రము కల్గును.

2.అతిచారము: గ్రహములు ఒకరాశియందు ఆగ్రహనియమితకాలమందుండక త్వరగా (వేగంగా) మరొక రాశిలోనికి ప్రవేశించుటబీనినే శ్రీఘ్రమని,అతిచారమని, ఋజుత్వమని అందురు. రవి ఉన్నరాశికి 2వరాశిలో ఉన్న గ్రహములకు శ్రీఘ్రగమనము కల్గును.

3.స్తభన: గ్రహములురాశిలో తాము ఉండవలసిన నిమమకాలముకన్నా ఎక్కువకాలము ఉండుటను స్తంభన,మందగతి అందురు.రవి ఉన్న రశికి 4వరాశిలో ఉన్నగ్రహమునకు ఈస్థితి కల్గును.

4.అస్తంగత్వము: రవితో కలసిన గ్రహములకు అస్తంగత్వము కలుగును.అనగా ఆ గ్రహాలు కాంతిని కోల్పోవును.అందుకే దీనిని ఆగ్రహము యొక్కమౌఢ్యమి అందురు.

5.సమాగమం:చంద్రునితో గ్రహములు కలసిన ఎడల సమాగమమని చెప్పబడును.దీనినే సంగ్రహ చంద్ర దోషమని అందురు.

6.యుద్ధము: కుజునితో బుధ,గురు,శుక్ర,శనులు కలసిన ఎడల గ్రహయుద్ధమునందు పరాజితులు అగుదురు అందుకే కుజుడున్న నక్షత్రమునకు వెనుక నక్షత్రమందున్న పరాజిత గ్రహమునియు, ముందు రాశులయందుగాని ముందుపాదములందుగానియున్న గ్రహమును జయగ్రహమందురు.

7.రాశ్యంత గ్రహము: ఆరోజుగాని మరునాడుగాని ముందురాశిని ప్రవేశించు గ్రహమున్ను అంశలన్నీ భుక్తమగు గ్రహమున్ను,తొమ్మిదవ నవాంశమందున్న గ్రహమున్ను రాశ్యంత గ్రహమందురు.

8.గ్రహసంబంధ త్రయము:రెండు గ్రహాలు ఒకరాశియందుండుటగాని,పరివర్తన అనగా 1.మేషరాశ్యధిపతి కుజుడు,వృషభరాశియందును,2.వృషభరాశ్యధిపతి శుక్రుడు మేషమందుఉండుట,3.ఒకరినొకరుచూచుటను ఈమూడు సంబంధములను త్రయమందురు.

పతి గ్రహమునకు సప్తమ స్థానములను చూచును.అట్లే కుజునకు 4-8 గురున కు5-9,శనికి 3-10, స్థానాలను చూడగల ప్రత్యేక దుష్టులు కలవు,మరియు రవి ఉన్న రాశికి 9-10స్థానాలయందున్న గ్రహములకు కుటిలగతి కల్గును.

గ్రహ వక్ర లక్షణములు: గ్రహములకు 1వక్రము,2అతివక్రము,3కుటిల4అతికుటిలము, 5మందము, 6మందతరము, 7శ్రీఘ్రము,8శ్రీఘ్రతరము,అను ఎనిమిది విధములైన గతులుండును.ఈ గతులచే మానవులు శుభాశుభములు పొందుచున్నారు.

గ్రహములు రాశియందుండు కాలము

గ్రహము	కాలము	గ్రహము	కాలము
రవి	30 రోజులు	శుక్రుడు	1 నెల రోజులు
చంద్రుడు (నిత్యనక్షత్రాన్నిబట్టి)	2 1/2 రోజులు	శని	2 సం॥ 6 మా॥
కుజుడు	1 నె॥ 15 రోజులు	రాహు	1 సం॥ 6 మా॥
బుధుడు	1 నె॥ రో॥	కేతు	1సం॥ 6 మా॥
గురుడు	1 సం॥		

పైనచెప్పబడినసమయములుసాధారణ సమయములుగా గ్రహించగలరు. రాహువుకు కేతువుకు ఎల్లప్పుడు సప్తమ స్థానమందుండును.రవి,శుక్రులకి2స్థానాలకంటే ఎక్కువతేడా కల్గియుండదు.రవికి,బుధులకు1రాశికంటే ఎక్కువ తేడా కల్గియుండదు.

తారాబలమునిర్ణయించుట

శ్లో॥ జన్మనక్షత్రమారభ్య నిత్య నక్షత్రగుణ్యతే॥
నవసంఖ్యాహృతంభాగం,నవతారాప్రకీర్తితా:

తా॥జన్మనక్షత్రములగాయితునిత్యనక్షత్రమువరకు లెక్కించగా వచ్చిన సంఖ్యను 9చేభాగించగా 1.జన్మతార, 2సంపత్తు, 3విపత్తు, 4క్షేమతార, 5ప్రత్యక్తార, 6సాధనతార,7నైధన,8మిత్ర,9పరమమైత్ర తార అనుతారలు ఏర్పడును.శేషంనున్న వచ్చినచో9గా గ్రహించవలెను.

శ్లో॥ జన్మభంధేహనాశాయ సంపత్సంపదయేవచ,
విపత్సంకార్యనాశాయ, క్షేమంక్షమతోభవేత్, ప్రత్యక్తం
సర్వనాశాయ సాధనంకార్యసాధనే, నైధనం నిధనాయస్య,
మిత్రంమైత్రంచ పరమమిత్రం సుఖినోభవేత్.

2-4-6-8-9 తారలుమంచివి.1-3-5-7తారలుచెడ్డవి.1వతారవలన రోగము వచ్చును.2వ తారవలనసంపదకల్గును.3వతారవలన కార్యములు చెడిపోవును.4వతారవలనక్షేమంకల్గును. 5వతారవలన నాశనము కల్గును.6వతారవలన కార్యసాధన కల్గును.7వతార వలన మరణము కల్గును.8వతారవలన మిత్రత్వము కల్గును.9వతారవలన సర్వ సుఖాలు కల్గును.

శ్లో॥ ప్రధమేం ప్రధమంత్యాజ్యం ద్వితీయేచ తృతీయకం ॥
తృతీయే పంచమంత్యాజ్యం నైధనం త్రిషువర్జయేత్ ॥

తా॥మొదటినవకమున జన్మతారను,ద్వితీయనవకమున తృతీయ తారను తృతీయనవకమున పంచమతారను విడువ వలెను.మూడు నవకములలో 7వతార విడడువవలెను. 1వ తార(జన్మతార)కు గుమ్మడిపండు, తోటకూర దానమును,3వ తార(ప్రత్యక్తార)కు బెల్లము దానమును,5వ తార(విపత్తార)కు లవణము(ఉప్పు)దానమును,7వ తార(నైధనతార)కు బంగారము,తిలదానము ఇచ్చితప్పని సరిలో వాడవచ్చును.

చంద్రబలము

శ్లో॥ జన్మానలబుతౌ సప్త దశమేకాదశే శుభ:
అబ్యష్ట ద్వాదశే కృష్ణే,శుక్లే ద్వినవపంచమే।

తా॥ జన్మరాశిలగాయితు ఆసమయమునకు గలరాశికి చంద్రుడు 1,3,6,7,10,11 స్థానాల యందు ఉండుట మరియు శుక్ల పక్షమందు 2,5,9 స్థానాలయందు,కృష్ణపక్షమందు 4,8,12,స్థానాలయందు ఉండుట చంద్రబలము అందురు.సంపద,సంతానం,ఆరోగ్యం, ఐశ్వర్యమును చంద్రుడు ఈస్థానములయందు ఉండుట వలన కలుగజేయగలడు.

జన్మరాశి లగాయితు గోచార ఫలములు

1 **రవి:**3-6-10-11 స్థానాల యందుఉండిన వ్యవహార జయము.ఉద్యోగ లాభము అధికార అనుగ్రహము. అధికార పీఠమునెక్కుట,జీవన వృద్ధి, ఆరోగ్యము, ధైర్యము, సాహసము, ఆనందముకలుగును.

2. **చంద్ర:**1-3-6-7-10-11స్థానాల యందుండిన శుభవార్తలు వినుట, వస్తు, వస్త్రలాభము, గౌరవము సంతోషమును, మనోఆనందము, అలంకరణ చేసుకొనుట, మంచివారి స్నేహము వలన అన్నిరకాల లబ్ధి పొందుట కలుగును.

3. **కుజ:** 3,6,10,11 స్థానాలయందుండిన శరీర ఆరోగ్యములు, భూమి, వ్యవ సాయమున అధిక లాభములు, గృహలాభములు, శత్రుజయము, సంతోషము, ధైర్యము శత్రువులు మిత్రులుగా మారుట,కోర్టు వ్యవహారాల యందు జయము కల్గును.

4. **బుధ:** 2,6,7,8,10,11 స్థానాల యందుండుట వలన మంచిఆలోచన,విద్యావాహన, వ్యాపార లాభములు మెండుగా ఉండును. క్రయ విక్రయలాభాలు,అందరి మన్ననలుపొందుట ఆనందము కల్గును.

5. **గురుడు:** 2,5,7,9,11స్థానాల యందుండుట వలన సంతానము, కుటుంబవృద్ధి,అప్రయత్న ధనలాభము,యుక్తిగా వ్యవహరించుట ,పెద్దరికము వ్యవహరించుట,గృహమందు వివాహ శుభ కార్యములు జరుగుట,నూతనవ్యక్తుల పరిచయములద్వారాఉన్నత శిఖరములు అధిరోహించుట,బాకీలు వసూలగుట జరుగును.

6. **శుక్రుడు:** 1,2,3,4,5,8,9,10,12 స్థానాలయందుండుట వలన స్త్రీసౌఖ్యము,శయ్యా సౌఖ్యము,భోగములు,నూతన వస్త్ర,వస్తు,సేకరణ,ఆనందము,ఆరోగ్యము,నూతన స్త్రీలతో పరిచయము వలన ధన లబ్ధి,ఉల్లాసము కలుగును.

7. **శని:**3,6,11 స్థానాలయందు(త్రిషాడాయస్థితి)సంచరించుటవలన కార్యజయము, రాజకీయ వ్యవహారముల యందు జయము ఆరోగ్యము, బంధు, స్నేహవృద్ధి, బలము, ఎంతటిపనైనా సునాయసంగా పూర్తిచేయుట, జీవనమనోల్లాసము, అధికరాబడికలుగును.

8. **రాహు:** 3,6,11 స్థానాయందుండిన శత్రుజయము,కోర్టు వ్యవహారాలయందు జయము ఆశ, వినోదములు,పుణ్యక్షేత్ర దర్శనములు,ప్రతీపనియందు శ్రద్ధ వహించుట,ప్రతీ పనిని స్వయంగా పరిశీలించుచుముందుకుపోగలరు.

9. **కేతు:** 3,5,6,11 స్థానాలయందు ఉండిన ప్రయాణములు చేయుట,దూరపు బంధువుల రాకవలన ఆనందము ,ఆరోగ్యము, ఐశ్వర్యముకల్గును. జ్ఞానవృద్ధి, మోక్షము, తీర్థయాత్రా సాఫల్యతలు ఆనందము కల్గును గౌరవము పొందగలరు.

వధూవరుల జాతకంలో పరిశీలించవలసిన కుజదోష విచారణ:

పాతళోపి ధనౌరంధ్రే జామిత్రే చాష్టమేకు జే
స్థిత : కుజ : పతింహంతి నచేచ్ఛు భయుతేక్షిత :
ఇందోర్వ్యుక్ష గేహేషు స్థిత : భౌమోధవాశని :
పరితహంతాస్త్రియాశ్చేవం వరస్య యది స్త్రీ మృతి
(బృహత్పరాశరీరాశాస్త్రం)

జన్మలగ్నము – చంద్రలగ్నముల లగాయితు 2,4,7,8,12 రాశుల యందు కుజుడు ఉన్న ఎడల దానిని కుజదోషంగా పరిగణించాలి. ఈ కుజదోషం యిరువురికీ ఉన్ననూ లేదా ఇరువురికి దోషం లేకున్ననూ వివాహం చేయవచ్చును. ఈ దోషం ఒకరికి వుండి మరొకరకి లేని ఎడల వైవాహిక జీవితం కలహప్రదంగా ఉంటుంది. కుజుడు కలహ ప్రదుడు. శని ఆయుర్దాయ కారుకుడు కావున పైన చెప్పన విధానంలోనే శనిదోషం కూడా చూడవలెను. అని పరాశర మతం. "నచేచ్ఛుభయుతేక్షిత:" అని ఉన్న కారణంగా కుజునికి శుభగ్రహముల కలయిక (లేదా) శుభగ్రహ వీక్షణ ఉన్నచో దోషం ఉండదు. కేవలం అడవారి జాతకంలో దోషం ఉంటే మగవారికి ఇబ్బంది. కేవలం మగవారి జాతకంలో ఉంటే ఆడవారికి ఇబ్బంది.

ద్వితీయే భౌమదోషస్తు యుగ్మ కన్యక యోర్వినా! ద్వాదశే భౌమ దోషస్తు వృషతాళిక యోర్వినా ! చతుర్దే భౌమదోషస్తు మేష వృశ్చికయోర్వినా ! సప్తమే భౌమదోషస్తు నక్రకర్కట యోర్వినా ! అష్టమే భౌమదోషస్తు ధనుర్మీనద్వయం వినా ! కుంభెసిం హేన దోషస్స్యాత్ ప్రత్యక్షం దేవ కేరళే ॥

ద్వితీయ స్థితి కుజదోషం మిధున కన్యకలకు లేదు. ద్వాదశ స్థితి కుజదోషం వృషభ తులలకు లేదు. చతుర్థస్థితి కుజదోషం మేషవృశ్చికములకు లేదు. సప్తమస్థితి కుజదోషం మకర కర్కాటకములకు లేదు. అష్టమ స్థితి కుజదోషం ధనస్సు, మీనములకు లేదు. కుంభము, సింహముల యందు జననమయినచో కుజదోషం ఉండదు. మేష, వృశ్చిక, మకర లగ్నముల విషయంలోను మృగశిర ధనిష్ఠ, చిత్త నక్షత్రముల విషయంలోను కుజదోషం ఉండదు.

చంద్ర మంగళ (కుజ) సంయెగం/ గురు మంగళ సంయెగం కుజదోషం యివ్వదు. లగ్నం శరీరం, చంద్రుడు మనస్సు, శుక్రుడు భోగకారకుడు కావున ఈ మూడింటి నుండి కుజునిగా చూడాలి. ఒకవేళ వివాహ సమయానికి కుజదశ వెళ్ళిపోతే కుజదోషం ప్రభావం ఉండదు. కుజుడు నీచలో ఉంటే ప్రభావం తక్కువ కుజుడు దోషంగా ఉంటే పెళ్ళికాకుండా ఆగదు. పెళ్ళి అయిన తర్వాత ఇబ్బంది పెడతాడు. కలహకారుడు కుడుజు కళత్రకారుడు శుక్రుడు ఒకే నక్షత్రపాదం (అయిదు డిగ్రీల) లోపు కలిస్తే మహాదోషం.కేవలం పాయింట్ల పట్టిక ఆధారం కూడదు. పై విషయాలను బాగా పరిశిలించండి.

పుష్కర వివరములు

రవిఒకరాశిని విడిచి మరొకరాశిని ప్రవేశించుటను సంక్రమణము అందురు.అట్లే గురుడు ఒక రాశిని విడిచి మరొక రాశినిప్రవేశించుటను పుష్కరము అందురు.గురుడు మేషాది12రాశులలోను 1సం॥ చొప్పున సంచరించుచుండును.అట్టు ప్రవేశము జరిగినపుడు రాశికొకనదికి పుష్కరము వచ్చును.గురుడు రాశి ప్రవేశము లగాయితూ 12రోజులు పుష్కర స్నానాదులనుజరిపిన మోక్షము ఆయువు,ఆరోగ్యము పంశాభివృద్ధి,కల్గును.ఆదినములలో పితృ దేవతలకుపుష్కర శ్రాద్ధవిధులను చేయుట అక్షయప్రదమని ఋషులు చెప్పియున్నారు.ఏనదికి పుష్కరమోఆనదికి 12రోజులు పుష్కరములు జరుపుదురు.ఆసంవత్సరము అనగా గురుడు మరొకనదీప్రవేశముచేయువరకు ఆనదియందు పుష్కరుడు మధ్యాహ్నము 2ముహూర్తములు ఉండును.అనగా గం॥లు 1-36ని॥లు పుష్కర కాలము 12 రోజులు వీలు కానిచో మధ్యాహ్న సమయములో ఆ సంవత్సర మంతా స్నాన,దాన,తర్పణాదులను చేయుట వలన పూర్తిఫలితాలను పొందగలరు.గురుడు మరొక రాశిలోకి మారుటకు ముందు12రోజులు అంత్యపుష్కరములు ఏర్పడును. ఈ అంత్య పుష్కరములు గోదావరి నదికి మాత్రమే చేయుట విశేషము. పుష్కరకాలమందు ముక్కోటి దేవతలు నదీజలమందు స్నానమాచరించుచున్నారు.ఈమధ్య సైంటిస్టులు కూడా ఆ సమయములో నదీజలమునకు అధిక శక్తి ఉన్నదని గుర్తించినారు.కావున ఎప్పుడో కనుగొన్న మన ఋషుల తపోశక్తిని మనము మెచ్చుకొనక తప్పదు.

1. **మేషము:-** గురుడు మేషరాశిలో ప్రవేశించిన **గంగానదికి** పుష్కరములు వచ్చును.ఉత్తరప్రదేశ్‌లో కాశీ(వారణాసి)హరిద్వార్ లలో విశేషంగా జరుగును.
2. **వృషభము:-** గురుడు వృషభరాశిలో ప్రవేశించిన **నర్మదానదికి** పుష్కరములు వచ్చును. గుజరాత్ లోను, నారేశ్వర్‌లోను ప్రధానంగా జరుగును .(అంబరే శ్వర్ నుండి బస్సులో నారేశ్వర్ వెళ్ళవలెను.
3. **మిథునము:-**మిథునరాశిలో గురుడు ప్రవేశించిన **సరస్వతీ నదికి** పుష్కరములు వచ్చును. ఉత్తరప్రదేశ్‌లోఉన్న భీంపూర్‌లో ప్రధానంగా జరుగును. హరిద్వార్ నుండి బస్సులో వెళ్ళ వలెను.
4. **కర్కాటకము:-**గురుడు కర్కాటకములో ప్రవేశించిన**యమునానదికి** పుష్కరములువచ్చును. ఉత్తరప్రదేశ్‌లోని శ్రీకృష్ణ జన్మస్థానమైన మధురలో విశేషముగా జరుగును.
5. **సింహము:-**గురుడు సింహరాశిలోప్రవేశించిన **గోదావరినదికి** పుష్కరములు వచ్చును. ఆంధ్రాలో నున్న రాజమహేంద్రి, కొవ్వూరు, నర్సాపురం మరియు తెలంగాణాలోని భద్రాచలం లోను విశేషంగా జరుగును.
6. **కన్య:-**గురుడు కన్యా రాశిలో ప్రవేశించిన **కృష్ణానదికి** పుష్కరములు వచ్చును.ఆంధ్రాలో ఉన్న విజయవాడ,అమరావతి, వేదాద్రిలోను,తెలంగాణాలోఉన్న మక్తల్‌లోను విశేషంగా జరుగును.
7. **తుల:-** గురుడు తులారాశిలో ప్రవేశించిన **కావేరినదికి** పుష్కరములు వచ్చును. శ్రీరంగపట్టం నందు విశేషంగా జరుగును.
8. **వృశ్చిక:-**గురుడువృశ్చికరాశిలోప్రవేశించిన **భీమనదికి**పుష్కరములు వచ్చును. బాణతీర్థము నందు విశేషంగా జరుగును.
9. **ధనస్సు:-**గురుడు ధనూరాశిలో ప్రవేశించిన **పుష్కరిణీ నదికి**పుష్కరములు వచ్చును.రాజస్థాన్ నందు,అజ్మీర్ నందు విశేషంగా జరుగును.
10. **మకర:-**గురుడు మకరరాశిలో ప్రవేశించిన **తుంగభద్రా నదికి** పుష్కరములు వచ్చును.శృంగేరి,మంత్రాలయం,హంపిలో పుష్కరములు విశేషంగా జరుగును.

దారమ్మక్కల మురళీ గోపాలకృష్ణ శాస్త్రి సిద్ధాంతి. ఫోన్ : 08829-222663

11. **కుంభం**:-గురుడు కుంభరాశిలో ప్రవేశించిన **సింధూనదికి** పుష్కరములు వచ్చును. కాశ్మీర్ నందు విశేషంగా జరుగును.

12. **మీనం**:- గురుడు మీనరాశిలో ప్రవేశించిన **ప్రణీతా నదికి**పుష్కరములు వచ్చును. బెల్లంపల్లి, మహాకాళేశ్వరము నందు విశేషముగా జరుగును.

అధికమాస క్షయమాస నిర్ణయము

సిద్ధాంత గణితంలో ఏమాసంలో రవి ప్రవేశము లేకుండునో (ఒకేరాశి లో 2మాసములు)ఉండుట అట్టి మాసమును అధికమాసము అందురు, మాసమునకు 30రోజులు, ఇంగ్లీషు నెలల్లో 30-31 రోజులతో ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరము ఎట్లు సరిపడుతున్నదో అట్లే తెలుగు మాసములలో సంవత్సరమునకు10 రోజుల చొప్పున 30రోజులు 3సంవత్సరములకు ఒకసారి అధిక మాసముతో సరిచెయుదురు. అందువలన 30 మాసములలోపు అధిక మాసముండదు. తిరిగి 38 లేక 39వమాసములో అధికమాసము వచ్చును.ఈ అధికమాసము చైత్రము నుండి ఆశ్వీయుజము వరకుగల 7మాసములలోనే వచ్చును ఇతర మాసములలో రాదు.

క్షయమాసము:-సిద్ధాంత గణితములో రవి ఒకే మాసమున రెండు రాశులలో ప్రవేశించుటను క్షయమాసము అంటారు.ఈ క్షయమాస ము అరుదుగా వచ్చును, అనగా ఒకే మాసములో శుద్ధ పాడ్యమి నుండి, అమావాస్య వరకు రెండు మాసములు వచ్చును.ఇట్లు క్షయ మాసము వచ్చు సంవత్సరము అధిక మాసములు రెండు ఏర్పడగలవు.ఈ క్షయమాసము కార్తీక, మార్గశిర, పుష్య మాసాలలో మాత్రమే వచ్చును.ఈ మాసమునకు ముందు మాసము లేక వెనుక మాసములో అధికము వచ్చును.

అధిక మానములు-

శ్రీ పరాభవ నామ సంవత్సరము 2026 జ్యేష్ఠ మాసము
శ్రీ సాధారణ నామ సంవత్సరము 2029 చైత్ర మాసము
శ్రీ విరోధికృతు నామ సంవత్సరము 2031 భాద్రపదం
శ్రీ ఆనంద నామ సంవత్సరము 2034 ఆషాఢ మాసము
శ్రీ పింగళ నామ సంవత్సరము 2037 జ్యేష్ఠ మాసము
శ్రీ సిద్ధార్థి నామ సంవత్సరము 2039 ఆశ్వీయుజ మాసము
శ్రీ దుందుభి నామ సంవత్సరము 2042 శ్రావణ మాసము

ఈ అధిక,క్షయ మాసములలో వివాహాది శుభకార్యములు చేయరాదు.

మహిళలకు శుభాశుభ సమయాలు

ప్రథమ రజస్వలా విషయములు

స్త్రీ విషయంలో ప్రథమ రజస్వల చాలా పట్టయినది.ఆమె శుభమయ భావి జీవితమంతయు ప్రథమరజస్వలను బట్టి ఊహించు చుందురు. ఇందులకు నక్షత్రము ప్రముఖ స్థానమును వహించినది.పూర్వము రజస్వలా పూర్వమందే వివాహమగుట వలన దుష్ట నక్షత్రాదులలో ప్రథమ రజస్వల అయినచో భార్యా, భర్తలు కలసి శాంతి చేసేవారు.ప్రస్తుత కాలములో 99.9శాతం రజస్వలా నంతర వివాహములే.దుష్ట నక్షత్రములో కుమారుడు జన్మించినచో ఏవిధంగా శాంతిని చేయుచున్నారో అదే విధంగా తన కుమార్తె దుష్ట నక్షత్రాదులలో ప్రథమ రజస్వల అగుటవలన తద్దోష పరిహారార్థమని తండ్రి శాంతి చేయించ వలెను. నూనెలో చంద్ర బింబము గానీ అగ్నిని గానీ చూపించవలెను.

రజస్వలకుమంచినక్షత్రములు: అశ్వ,రోహి,మృగ,పుష్యమి,ఉత్తర,హస్త,చిత్త,స్వాతి,విశాఖ,అనూరాధ,మూల,॥షాఢ,శ్రవణం,ధనిష్ట,శతతా,ఉ ॥భాద్ర,రేవతి.

రజస్వలకుశుభవారములు: సోమ,బుధ,గురు,శుక్రవారములుమంచివి.

రజస్వలకు శుభలగ్నములు : వృషభ, మిధున, కర్కాటక, కన్య, తుల, ధనస్సు ,మీనములు

రజస్వలకు శుభ తిధులు : రెండు పక్షాలలోను 2,3,5,6,7,10,11, 13, మంచివి.

రజస్వలకు కాల ఫలములు : ప్రాతఃకాలమున సౌభాగ్యవతి, పూర్వా హ్నమందు యాత్రులు చేయునది, మధ్యాహ్నమున పుత్రవతియును, ధనవతియును, సాయంకాలం - సౌభాగ్యవతి అగును.

రజస్వలకు దుష్ట నక్షత్రాదులు: భరణి,కృత్తిక,ఆర్ద్ర, ఆశ్రే, మఖ, పుబ్బ, పున,జ్యేష్ట, పూ॥షాఢ, పూర్వాభాద్ర,ఉభయపక్షాల యందు 1,4,8, 9,12,14,15, తిధులు వ్యతిపాత,వైధృతి-పరిఘ పూర్వార్ధము, సంక్రాంతి, చంద్ర,సూర్యగ్రహణ కాల ములు,ఆదివారం, మంగళవారం, శని వారం, నిద్రా సమయము, శుభమైనవి కావు. రవి.కుజ,శని,రాహు,కేతు క్రాంత నక్షత్రములు మహా పాతలు మహా పాతలు అశుభం.

రజస్వల అయినపుడు కట్టుకొను వస్త్రఫలము : నల్లని వస్త్రము-మృత్యుకరము. చిరుగు లేని గట్టివస్త్రము-శుభప్రదము.అనేక రంగులు గల చీర అయిన దారిద్ర్యము కలుగును.ఎర్రని చీర-రోగప్రదము, తెల్లని వస్త్రము కుమారులు కలుగుదురు.

రజస్వలఅయిన అయిన లగ్నఫలము : మేషమున-జారిణి, వృషభ మున- పరులకు సుఖము నిచ్చునది, మిధునమున- ధనభోగములు కలది,. కర్కాటకమున జారణి. సింహమున పుత్రవతి,కన్య సంపద గలది. తుల-నేర్పరి, వృశ్చికం- పతివ్రత, ధనస్సు-దుష్టురాలు, ధనురం తమున సుశీల, మకరాన -మాన హీనురాలు, కుంభమున- బంధు దారిద్ర్యం, మీనమున - నేర్పరి.

రజస్వలకు దినఫలపరిగణన: రాత్రివేళ రజస్వల అయినచో రాత్రి భాగమును మూడు భాగములు చేయగా 1,2 భాగములలో రజస్వల అయిన పూర్వదినమనియు,3వ భాగమున రజస్వల అయిన పరవారమనియు లెక్కించవలెను.

వివాహమునకు తగిన మాసాదులు: మేషము-చైత్రము, వైశాఖము, జ్యేష్ఠ ము,తుల- ఆశ్వీయుజం, మార్గశిరం,మాఘము,కుంభ,ఫాల్గుణ మాసములు శుభ ప్రదములు.జన్మ నక్షత్రము, జన్మమాసమున,జన్మతారలలో జన్మలగ్నమున వివాహమయిన ఇల్లాలు ముసలి దైనంతవరకు సంతాన సౌఖ్యాలతో రంజిల్లునని చండీశ్వరుడు చెప్పినాడు.జ్యేష్ఠులైన స్త్రీ,పురుషులకు వివాహము మధ్యమము,ఏవిధముగానైనను త్రిజ్యేష్ఠపనికిరాదు.ఏకోదరులైన స్త్రీ,పురుష సంతానమునకు వివాహముజరగవలసి యున్నయెడలపుత్రికా వివాహా నంత రము పుత్ర వివాహంచేయవచ్చును.పుత్ర వివాహానంతరంపుత్రికా వివాహానికి 6నెలలుసమయం ఉండవలెను. ఉపనయనం పిదప వివాహము చేయ వచ్చు ను. వివాహానంతరం ఉపనయ నమునకు 6మాసములు అంతరము ఉండ వలయును. పుత్రీ ద్వయ వివాహానికి, పుత్ర ద్వయ వివాహానికి 6మాసములు సమయము ఉండవలెను. కవలపుత్ర, పుత్రీ వివాహమునకు మరియు ఉపనయనమునకు ఇది వర్తించదు.
కవల కుమార్తెలకుఏకదినమున వివాహము చేయవచ్చును.కవలపుత్రులకు ఏకకాలాన ఉపనయనము చేయవలెను.సోమ,బుధ,గురు,శుక్రవారములు ప్రసస్తములు.ఆది,శనివారములు మధ్యమములు.రోహిణి, మృగశిర,మఖ,ఉ త్తరాత్రయం,హస్త,స్వాతి,అనూ,మూల,రేవతి నక్షత్రములు ప్రసస్తములు అశ్విని,శ్రవణం,చిత్త,ధనిష్ఠలు,మధ్యమములు .

శుభలగ్నములు : సప్తమ,అష్టమములలో చంద్రుడు ఉండరాదు.మీన, చైత్రములు నింద్యములు. రెండుపక్షాలలో 2,3,5,7,10, 11,12,13, 15,తిథులలోను,కేంద్రకోణములోల్లో1,4,7,10,5,9,11,లలో శుభగ్రహములుండగా 3,6,11రాశులలో పాపులుండగా,పూర్వాహ్న పూర్వరాత్రి, అపరాత్రు లలోను వివాహమునకుశభ ప్రదము.కుజాష్టమము,భృగుషట్కము.ఏకవింశతి మహాదోషములు నిషిద్ధమయములు.(తగవు) .

నవవధువు ప్రవేశము: వివాహమైన లగాయితు 16దినములోను ,సమదినములయందు,5,7,9,దినములలోను రాత్రివేళ స్థిరలగ్నమందు నవవధూప్రవేశము శుభము,కొందరు 6వదినముతగదనిది. వ్యతీపాత, క్షయ తిథి, గ్రహణసమయ శూలలు,వైధృతి,అమావాస్యసంక్రాంతి, విష్టికాలములో ప్రవేశించరాదు.ప్రధమ నవవధూప్రవేశ విషయమున ఎదురుచుక్కదోషము లేదు.16 రోజులు దాటిన పిదప మాసాంతరములోగా అయినచో బేసి నెలలో ప్రవేశించవలెను.నెలలుదాటినచో బేసి సంవత్సరములలో ప్రవేశించవలెను.5 సంవత్సరములు దాటిన పిదప బేసి, సరి సంవత్సర విషాయాలతో అవసరములేదు.16రోజుల అనంతరమున అశ్వని,రోహిణి, మృగశిర,పుష్యమి,మఖ,ఉత్తరాత్రయం, హస్త,చిత్త,స్వాతి, అనూరాధ,మూల ,శ్ర వణం,ధనిష్ట,రేవతి నక్షత్రముల శ్రేష్ఠము. మాసాంతాన మార్గశీర్ష, మాఘ, ఫా

లగ్నం ,వైశాఖ,జేష్ఠ మాసములు శ భము. 4,9,14,15 తిథులున్నూ, మంగళ, ఆది వారములు పనికిరావు

ఉపనయనము: గురు,శుక్రమౌఢ్యములు,దక్షిణాయనము పనికిరావు ,వైధృతి-వ్యతీపాత-అనుపాతల కాలము పాపాక్రాంత వేద నక్షత్రములు, వర్జ్య, దుర్ముహూర్తములు, అనధ్యాయన దినములు పనికిరావు, 2,3,5,6,10,11,12, తిథులు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు-అశ్వ, రోహి, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయ, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని, శత, రేవతి అను నక్షత్రములు అష్టమ శుద్ధిగల లగ్నములు మంచివి.

ఇంటిలో తేనెపట్టు, పుట్టలుపెట్టుట,ఇంటిపైగ్రద్దవాలుట, మొండిచెయ్యి మొలచుట వలన కలుగు శుభాశుభములు తెలుసుకొనుట

తూర్పున సంపదవృద్ధి, ఆగ్నేయమునకు అగ్ని భయము, దక్షిణాన మరణము, నైఋతి సంతాన హాని.పడమర మనక్లేశము, వాయువ్యాన పశుహాని,ఉత్తరాన పుత్రనష్టము,ఈశాన్యమున సహ్యదాగమనము గృహ మధ్యమున యజమానికి హాని ఇది పుట్టినపుడు తేనెపట్టు 2 మాసలు, పుట్టుకు 5 మాసాలు, గ్రద్ధ వాలుటకు, 4 మాసాలు మొండె చెయ్యుకు. 6 మాసాలు ఇల్లు విడుచుట మంచిది. 6 మాసాలు ఇంటిని విడుచుట కాని, లేదా గణపతిపూజ, వాస్తు పూజ, హోమములు, అన్నశాంతి చేసినచో కీడు పోవును.

గ్రామార్వణము

గామము యొక్కనామనక్షత్రము నుండి నామ నక్షత్రము వరకు లెక్కించవలెను.మొదటి 5 నక్షత్రాలు లాభము,పిమ్మట 3ధనక్షయము,తరువాత 5 ధనలాభము,తర్వాత రిస్తీదరిద్రము తరువాత 1 పాదపీడ,తరువాత 4 సంపద,తరువాత 1భయపీడ,తర్వాత 1కలహము,తరువాత 1ఖేదము.

పెండ్లికుమారుని,పెండ్లికుమార్తెనుచేయుటకు:పునర్వసు,పుష్యమి,అశ్వని, అనూరాధ, హస్త, చిత్త, స్వాతి,శ్రవణ,ధనిష్ట,శతతా అను నక్షత్రముల యందును ఆది, బుధ, గురు, శనివారము లయందును,లగ్నము నుండి 5-9స్థానములుశుద్ధమైఉండగాను, శుభలగ్నము లయందు, మంగళవాయాద్యాలు మ్రోగు చుండగాను, ముత్తయిదువులు పెండ్లికూతురిని,పెండ్లి కుమారుని చేయుటకు శుభప్రదము.

శుభలేఖలు వ్రాయుటకు : పూర్ణచంద్రుడుగా ఉన్నపుడు,బుధ,గురు,శుక్రవారాల యందు, 2,3,5,7,8,10,12,13,15, తిథులయందు, అశ్వని,హస్త,పుష్యమి, పున ర్వసు,స్వాతి,శ్రవణ, ధనిష్ట, శతతార, నక్షత్రములయందు శుభలేఖలు వ్రాయుటకు పంపుటకు శుభప్రదం.

పునస్సంధానం: రజస్వలానంతరం జరుగు గర్భాదానమును పునస్సంధాన మందురు. రోహి, మృగ, పున, పుష్య, ఉత్తరాత్ర యం, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని,శత,ఆర్ద్ర,పూర్వాభాద్రత్రయం,విశాఖ అను నక్షత్రములు శుభము.2,3,5,7,10,13 తిథులు మంచివి. ఆది,సోమ,బుధ,గురు,శుక్రవారములు మంచివి. శుభయుతలగ్నములు,శుభదృష్టి లగ్నములు మొదలైనవి ప్రసస్థము లైనవి. సంధ్యాకాలము, పర్వదినము, శ్రాద్ధ దినములు,వ్రతదినము మొదలైనవి పనికిరావు. చంద్రబలం తారాబలము ప్రశస్తముగా ఉండవలయును.మానవ జన్మకుప్రథమ సంస్కారము ఇదియే కావున ప్రశస్తమయిన ముహూర్తములో పునస్సంధానము నకు శుభప్రదము.

నిషేకము : రజస్వలా సమయము దాటినప్పటికి,రజస్వల కాకున్న యెడల చేయు క్రియను పునస్సంధానము నిషేకమంటారు. 2,3,5,10, తిథులు,సోమ, బుధ,గురు ,శుక్రవారాలు, ప్రశస్తము.శనివారముమధ్యమము.అశ్వని,రోహిణి,మృగ,పుష్యమి,ఉ త్తరాత్రయం, హస్త, చిత్త,స్వాతి,అనూరాధ, మూల,శ్రవణం,ధనిష్ట,శత,రేవతి అను నక్షత్రములుశుభయుతలగ్నములుశుభదృష్టి లగ్నములు, సంధ్యాకాలములు, పర్వదినములు, ప్రదోష దినములు,వ్రతదినములు.శ్రాద్ధ దినములు తగవు.

క్రొత్త కోడలు రెండవసారి అత్తవారింటికి వచ్చుటకు: మాఘ, ఫాల్గుణ, వైశాఖములు, శుక్లపక్షమలు శుభము.అశ్వని,రోహి,పునర్వ,పుష్య,ఉ త్తరాత్రయం,అనూరాధ,జ్యేష్ట,హస్త,స్వాతి,చిత్త,శ్రవణ,శతతార,నక్షత్రములు శు భము.సోమ,బుధ,గురు,శుక్ర వారములు శుభము.గురు,శుక్ర మౌఢ్యములేని కాలమున మరియు ఎదురుచుక్క కాని రోజులలోను స్థిర లగ్నములలో శు భసమయంలో రెండవసారి వధూప్రవేశం శుభం.

గాజులు పెట్టించుటకు: గర్భిణీస్త్రీకి 5వమాసములో గాని 7వమాసంలో కాని గాజులు పెట్టించవలెను. బేసినెలలో గాజులు పెట్టించవలెను.

పుంసవనం: గర్భస్థ శిశువు పురుషుడుగా జన్మించుటకు చేయు శుభకార్యము. ఇది గర్భిణి స్త్రీకి 3వ మాసములో చేయవలెను. మృగ,పున,పుష్య,హస్త, అనూరాధ. శ్రవణ ం, ధనిష్ఠ, శతతార,రేవతి,అనునక్షత్రములుశుభము, అశ్వ,రోహి, చిత్త, స్వాతి, ఉ త్తరాత్రయం, మధ్యమములు.2,3,5, 7,10,11,13,15తిథులును, ఆది,బుధ,గురు,శు క్రవారములున్ను, మేష, వృష ,మిథునం,తుల,ధను,కుంభ,మీన లగ్నములు శుభప్రదము.

ఉయ్యాలలో బిడ్డను పరుండబెట్టుటకు: పూర్వఫల్గుని,పూర్వాషాఢ,పూర్వాభాద్ర, భరణి, మఘ, ఆశ్లేష, ఆర్ద్ర,కృత్తిక,మూల,జ్యేష్ఠ,అను నక్షత్రములను విడువవలెను.విష్టి లేక భద్ర అను కరణములను మంగళ,శనివారములు విడువవలెను.శుభచంద్రయుక్త తిథి లగ్న యోగము లలో శిశువును ఊయలలో పరుండబెట్టవలెను.

మాతాశిశువులనునిద్రచేయించుటకు: శిశువుజన్మించినపిదపకూతురుబిడ్డతో కూడా 3,5,7మున్నగు బేసి మాసములో అత్తవారింటికి వెళ్ళవలెను.ఆ బేసి మాసములలో అందులకు తగిన మంచి ముహూర్తము కుదరని పక్షమున సామాన్యమగు మహూర్తమున పాలిమేర దాటించి ఒకరాత్రి నిద్ర చేయించి సరిమాసములలో అత్తవారి ఇంటికి వెళ్ళవచ్చును.

శిశువునకు మొలత్రాడు కట్టుటకు: శిశువునకు పురిటి శుద్ధినడే మొలత్రాడు కట్టవలెను. అందులకు కుదరని యెడల బేసిరోజులలో బేసిమాసములో శుభతిథివార నక్షత్ర లగ్నములలో కట్టవలయును. వారివారి శక్త్యానుసారము బంగారు,వెండితాడులుగాని పలు రంగులతో పేనిన త్రాడుగాని పచ్చత్రాడుగాని ఉ పయోగించవచ్చును.దృష్టి దోషములు తగులకుండా పురుడు వచ్చినపుడు కోసిన బొడ్డును కాని నల్లపూసలు గాని,రాగికాని కట్టవలెను.

నామకరణమునకు: పురిటినీళ్ళనాడుగాని నెలలో అయిన 21రో॥బేసి రోజులలో గాని 3,5,మున్నగు బేసిమాసములలో గాని బారసాల చేయవలెను .2,3,5,7,10,11,13 తిథులు, ఆది,సోమ,బుధ,గురు,శుక్రవారములు, అశ్వ,రోహి,మృగ, పున,పుష్య ,హస్త, చిత్త, స్వాతి, అనూ,ఉత్తరాత్రయం,శ్రవ,ధని,శత,రేవతి అను నక్షత్రములు అష్టమశు ద్ధిగల శుభలగ్నాలు చంద్రతారాబలయుక్తమై యుండవలెను.

బిడ్డను భూమిపై కూర్చుండబెట్టుటకు: గ్రహములు బలముగా ఉండవలయును. ముఖ్యంగా అంగారకుడు బలిష్టుడై ఉండగా 2,3,5,6,7,8,9,10,13,15 తిథులలోను, రోహి,ఉత్తర,ఉత్తరాషాడ,ఉత్తరాభాద్ర, మృగశిర,జ్యేష్ట,అనూరాధ,అశ్వని,పుష్యమి,హస్త, అనునక్షత్రములో శుభముహూర్తమున నడుముకుపట్టుదారముకట్టి వస్తము చుట్టి వరాహస్వామిని,భూదేవతలను,నవగ్రహములను పూజించి బిడ్డను భూమిపై కూర్చుండ బెట్టవలయును.

అన్నప్రాశనమునకు: మగబిడ్డలకు 6,8,10,12 అను సరిమాసములోను,స్త్రీశిశువునకు 7,9,11అను శుభతిథులలోను,ఆది,సోమ,బుధ,గురు,శుక్రవారములో అశ్వని ,రోహి మృగ, పునర్వసు,పుష్యమి,ఉత్తరాత్రయం,హస్త,చిత్త,స్వాతి,అనూ,శ్రవ,ధని,శత,రేవతి అను నక్షత్రములలో లగ్నదశమశుద్ధిగల వృష,మిథు, కర్కాకన్యతుల, ధను, మీన లగ్న ములలో పూర్వాహ్ణములో అన్నప్రాశనమునకు శుభము.

కేశఖండనకు: మగబిడ్డకు 3వసంవత్సరములో చేయదగినది.ఉత్తరాయణంలో పూర్వాహ్ణములో అష్టమ,శుద్ధిగల శుభలగ్నములలో కేశఖండనము చేయవలయును. ఉభయపక్షాలలోను 2,3,5,7,1, 13 తిథులలోను-సోమ,బుధ,గురు,శు క్రవారములలోను, అశ్వమృగ, పున,పుష్య హస్తచిత్త, స్వాతి,శ్రవ, ధని,శత,రేవతి అను నక్షత్రములు శుభము. స్త్రీ శిశువునకు కేశఖండనము చేసినచో కన్యాదాన ఫలముండదని సాంప్రదాయము. కావున అమ్మాయిలకు కేశఖండనము చేయరాదు.

జాతాశౌచాది విషయములు

స్త్రీలు బహిష్టు అయినపుడు-పురుడు వచ్చినపుడు-మరణము కల్గిననూ రాత్రి ప్రమాణ కాలమును3చేభాగించగా మొదటి1-2 భాగాలుఅయినచో పూర్వదినమని,3వభాగము లోఅయిన పరదినమనియు లెక్కించ వలెను. గ ర్భము 6మాసములు దాటి, 7వమాసమువచ్చినది లగాయితు,జ్ఞాతులకు అందరకును ప్రసవాశౌచము10రోజులు పట్టవలెను.

మృతాశౌచము

శిశువు గర్భమునందే మరణించినచో తల్లిదండ్రులకు జ్ఞాతులకు 10రోజులు పురుడు.శిశువు జన్మించి నాభిచ్ఛేదము కాకుండానే మరణించినచో తల్లికి 10రోజులు పురుడు.జ్ఞాతులకు 10రోజులు జాతాశౌచము.మృతాశౌచము, స్నానమాత్రముచే శుద్ధి.తల్లి తండ్రులకు మాత్రము 3రోజులు మృతాశౌచము కలదు.శిశువు నాభిచ్ఛేదనానంతరము 10రోజులలోపుగా మరణించినచో జ్ఞా తులందరకు జాతాశౌచము కలదు.మృతాశౌముస్నానమాత్రముచే శుద్ధి. పురు డు శుద్ధి అయినప్పటి నుండిదంతోత్పత్తికాలమగు 6మాసముల లోపుగా శిశ వు మరణించినచో తల్లిదండ్రులకు3రోజులు శౌచము.జ్ఞాతులకు స్నానమా త్రము.6మాసములు దాటినది లగాయితు 3సం॥నిండులోగా మరణించినచో తల్లిదండ్రులకు3దినములు స్నానమాత్రమే జ్ఞాతులు చేయతగినది. ఉపనయ నము అయిన తరువాత జ్ఞాతులకు- తల్లిదండ్రులకు 10రోజులు పూర్ణశౌచ ము పట్టవలెను. రజస్వల అయిన స్త్రీ వివాహము కాక పోయినను మరణించిన చో 10రోజులు పూర్ణశౌచము. తల్లిదండ్రులు - జ్ఞాతులు పట్టవలెనని కొన్ని గ్రంధములందు ఉ

న్నను పట్టనవసరము లేదు.తల్లి తండ్రులకు 3రోజులు జ్ఞాతులకు స్నానమాత్రమే శుద్ధి ఎట్లనగా పురుషునకు యజ్ఞోపవీతము ఎట్లు ప్రాధాన్యమో స్త్రీలకు పంచ మాంగళ్యములలో ప్రధానమైన 1.సూత్రములు 2. మట్టెలు 3. నల్లపూసలు (ప్రాధాన్యము కనుక) 4.కుంకుమ 5.పసుపు పంచ మాంగళ్య సిద్ధిలేని స్త్రీలవిషయములో, 10రోజులు మృతాశౌచము పట్టరాదని ధర్మశాస్త్ర గ్రంధకర్తలైన మాపూర్వీకులు నిరూపించినారు. సపిండీకరణాధికారు లు మాత్రమే10రోజులుమృతాశౌచమును పట్టవలెను. వివాహము కానిస్త్రీలకు ఉపనయనము కాని పురుషులకు ఎంత వయస్సు ఉన్నా సపిండీకరణ అధి కారము లేదు.

మృతివిషయమై చెడునక్షత్రములు

1,2,6,7,10,12,13,14అనుతిధులు,ఆది,మంగళ,శుక్ర,అను వారములు దోషము. చిత్త,మృగశిర లకు 3 మాసములు. కృత్తిక,పునర్వసు,ఉత్తర,విశాఖ,ఉ త్తరాషాఢ లకు 4 మాసములు.రోహిణి, మఘు,ధనిష్ఠ,శతభిషం,పూ.భాద్ర,ఉ .భాద్ర,రేవతి లకు 6 మాసములు. గృహమును విడువవలెను.,నక్షత్రము చెడుదైనచో అధికదోషము-నక్షత్రము మంచిదై మిగిలినవి ఎంత చెడువైననూ, స్వల్పదోషము-పరామర్శకు కూడా ఇవియే వర్తించును.

ముఖ్య గమనిక- గృహ విసర్జన విషయములో ఏగృహ మందు మృతిచెం దునో దుష్ట నక్షత్రమైనచో, ఆగృహమును విసర్జన చోయ్యవలెను, ఉదకశా ంతి చేసి ఆగృహమును వాడుట రెండవ పద్ధతి, ఎక్కడో మృతమైన దేహ మును, ఉంచినా, చెడ్డ నక్షత్రమైననూ, గృహము విసర్జించ పనిలేదు, 10 రో జులు ఆగృహమునకు అశౌచము ఉండును, 11వ రోజు తశుద్ధి అగును.

పక్షిణీ అశౌచములకాలము

సన్నిహితమైన త్రిరాత్రమనియు, అసన్నిహితమైన 90ఘటికలు ఒకటిన్నర రోజు అనియు కొందరి మతము. మరికొందరు సన్నిహితమైనున్నను మృతా హము నుండి 3 రోజులు అశౌచము పట్టి నాల్గవ దినమున ఉదయానశు ద్ధియగును. వివాహితులయిన కుమార్తెలకు దౌహిత్ర, దౌహిత్రులకు వివాహిత యైన పౌత్రికకు దశాహములోగాఎప్పుడు తెలిసినా త్రిరాత్రమృతాశౌచము పట్ట వలెను.9 లేక 10రోజులలో మృతవిషయమును విన్నను 11వరోజునే శుద్ధి యగును. మృతాహమునుండి 3 వదినము దాటినది లగాయితు, దశాహము లోగా విన్నచో కొందరు 90 ఘటికలనియు,మరికొందరు 3దినములు పక్షిణి అనియు, మరికొందరు స్నానమాత్రమే శుద్ధియని,మరికొందరు ఒక పగలు, ఒకరాత్రి పట్టదగినదనియు అభిప్రా యములు కలవు.ఇందు త్రిరాత్రాసంత రము దశాహములోపుగాతెలిసిన ఒక పగలు, ఒక రాత్రి అను అభిప్రాయము యుక్తమని తోచుచున్నది.దీనికి వారివారి సాంప్రదాయము ప్రధానము. దశాహా నంతరము తెలిసినది- స్నాన మాత్రము చేతనే శుద్ధి అగును.

అశౌచము పట్టుటలో ముందు వెనుకలు

ఏక జాతీయములగు అనేకా శౌచములు కలియుటలో ఏది మొదట ఉత్పన్నమైనదో దానితోనే అంతమగును.తరువాత ఉత్పన్నమయినది మొదట విన్ననూ, మొదట ఉత్పన్నమైనది తరువాతవిన్ననూ మొదటుత్పన్నమైన దానితోనే శుద్ధి అగును.మొదట ఉత్పన్నమైన దశరాత్ర మృతాశౌచములో పిమ్మట ఉత్పన్నమైన త్రిరాత్రమృతాశౌచము శుద్ధిఅగును.కాని త్రిరాత్ర మృతాశౌచములో దశరాత్ర మృతాశౌచము శుద్ధికాదు.మొదట ఉత్పన్నమైన దశరాత్ర మృతాశౌచము పట్టచుండ పిమ్మట ఉత్పన్నమైన దశాశౌచము విన్నను దశరాత్ర మృతాశౌచముతోనే శుద్ధి అగును.ప్రధముగా ఉత్పన్నమైన జాతాశౌచము పిమ్మట ఉత్పన్నమైన త్రిరాత్ర మృతాశౌచమును శుద్ధి చేసుకుని శేషజాతాశౌచమును పట్టవలెను.తరువాత ఉత్పన్నమైన జాతాశౌచము సంభవించిన త్రిరాత్ర మృతాశౌచమును శుద్ధి చేసుకుని శేష జాతాశౌచమును పట్టవలయును.

